ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
గురువారం 17 ఆగస్టు 2017 | 16



గోస్పాడు మండలం చింతకుంట్ల వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, పక్కన మంత్రి ఆదినారాయణరెడ్డి, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తదితరులు

సమయం లేదు మిత్రమా!



మిత్రమా..! ఓటు అనే బుల్లెట్‌ను ఎక్కుపెట్టు. ప్రత్యర్థులను చిత్తు చెయ్యి. నీతి.. అవినీతికి, న్యాయం.. అన్యాయానికి, ధర్మం.. అధర్మానికి మధ్య ఎన్నిక జరగుతోంది. యువతరం ఉప్పెనలా కదిలి రావాలి. అభివృద్ధికి పట్టం కట్టాలి. రాబోయే సంగ్రామానికి నంద్యాల ఎన్నిక నాంది కావాలి. ఆదరించిన పార్టీకి వెన్నుపోటు పొడిచిన శిల్పా సోదరులకు బుద్ధి చెప్పాలి.

- హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ హీరో బాలకృష్ణ

7

నందమూరి బాలకృష్ణ బుధవారం నంద్యాల నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేశారు. టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

- ఓటు అనే బుల్లెట్‌ను ఎక్కుపెట్టు.. ప్రగతికి పట్టం కట్టి ప్రత్యర్థులను చిత్తు చెయ్యండి
- టీడీపీ విజయం అడ్డుకోవడం ఎవరితరమూ కాదు.. ఆటోనగర్‌లో 30 ఏళ్ల సమస్య 15 రోజుల్లో పరిష్కారం
- నంద్యాల ప్రగతిని చూసి ఓర్వలేకపోతున్నారు.. యువతరం ఉప్పెనలా కదలి రావాలి
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.. బాలయ్యకు అభిమానులు, కార్యకర్తల నీరాజనం

↑ అయ్యలూరి మెట్టలో బాలకృష్ణ రోడ్‌షోకు హాజరైన జనం

మరిన్ని ఫొటోలు సెంటర్ స్ప్రెడ్‌లో..

పింఛన్లు తొలగించారు

వేలిముద్రలు లేవని బియ్యం ఇవ్వడం లేదు

నంద్యాలలో జగన్


6



19, 20 తేదీల్లో నంద్యాలకు చంద్రబాబు

పట్టణం, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయనున్న సీఎం

16



వైసీపీకి షాక్



టీడీపీ గూటికి గంగుల ప్రతాపరెడ్డి

అధికార పార్టీకి పెరిగిన బలం

గోస్పాడు మండలంలో గంగుల కుటుంబానికి పట్టు

నంద్యాల వ్యాపారులతో ఆయనకు సత్సంబంధాలు


అధికార పక్షానికి కలిసొచ్చే అవకాశం

2

తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు

మాజీ ఎంపీ గంగుల ప్రభాకరరెడ్డి బుధవారం టీడీపీలో చేరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన సైకిల్ ఎక్కారు. ఉప ఎన్నిక నేపథ్యంలో గంగుల నిర్ణయం వైసీపీకి ఊహించని షాక్ అని, అధికార పార్టీ బలం పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 37 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గంగులకు నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో మంచి పట్టు ఉంది. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా.. లోక్‌సభ సభ్యుడిగా.. రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

హలో.. ఎక్కడున్నావ్..!



సెంటర్ స్ప్రెడ్‌లో..

- ద్వితీయ శ్రేణి నాయకులపై అభ్యర్థుల నిఘా.. ఓ గంట సెల్ పని చేయకపోతే టెన్షన్
- అనుచరులను ఇంటికి పంపి నిర్ధారించుకుంటున్న వైనం.. ఎర వేస్తున్న ప్రత్యర్థులు
- పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ కిందిస్థాయి నాయకులకు పెరుగుతున్న డిమాండ్

ద్వితీయ శ్రేణి నాయకులంటే అనుచరులని అర్థం. అన్నా.. అన్నా.. అంటూ నాయకుడి వెంట తిరుగుతుంటారు. ఎప్పటికైనా ఏదో ఒక 'పని' చేసి పెట్టరా? అని ఆశిస్తుంటారు. నాయకులు కూడా వీళ్లను 'టచ్‌లో ఉండు..' అని చెబుతుంటారు. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. నంద్యాల ఉప ఎన్నిక రెండో శ్రేణి నాయకుల 'లెవెల్' పెంచేసింది. నాయకులే నేరుగా ఫోన్ చేసి 'హలో బ్రదర్.. ఎక్కడున్నావ్?' అని పలకరిస్తున్నారు. ఫోన్ కనెక్ట్ కాకపోతే విలవిల్లాడిపోతున్నారు. అవతలి అభ్యర్థి ఎక్కడ ఎర వేశాడోనని ఆందోళన చెందుతున్నారు. యాభయ్యో, వందో ఓట్లు చేతిలో ఉన్న కింది స్థాయి నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు టచ్‌లో లేకపోతే ఏకంగా వాళ్ల ఇళ్ల వద్దకు కారు పంపించి పిలిపించుకుంటున్నారు. ఓట్లంటే మాటలా? పోలింగ్ కేంద్రం దగ్గరికి ఓటర్లను కదిలించే రెండో స్థాయి నాయకుల ప్రభ నంద్యాలలో వెలిగిపోతోంది.

వైసీపీకి ఊహించని షాక్

● టీడీపీ గూటికి గంగుల ప్రతాప్‌రెడ్డి
● అధికార పార్టీకి పెరిగిన బలం
● ఉప ఎన్నికల్లో అధికార పక్షానికి కలిసొచ్చే అవకాశం


మాజీ ఎంపీ ప్రతాప్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి - కర్నూలు:
వైసీపీకి ఊహించని షాక్ ఇది.. నంద్యాల ఉప ఎన్నికల కీలక సమయంలో వైసీపీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి సోదరుడు మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో బుధవారం చేరారు. దీంతో వైసీపీ నాయకుల్లో కలవరం మొదలైంది. ఉప ఎన్నిక సందర్భంగా గంగుల నిర్ణయం వైసీపీకి, ఆ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి రాజకీయంగా నష్టదాయకమని, గంగుల చేరికతో అధికార పార్టీకి బలం పెరిగి ఉప ఎన్నికలో కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి గంగుల అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. పార్టీ కండువా కప్పి గంగులను చంద్రబాబు తెలుగుదేశంలోకి ఆహ్వానించారు. నంద్యాల పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో గంగుల అన్ని వర్గాలకు సుపరిచిత నాయకుడు. 37 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో మంచి పట్టు ఉంది. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా.. ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా గంగుల కొనసాగారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్‌లోనే ఉన్నా.. మూడు నెలల క్రితం హైదరాబాదులో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిశారు. గంటకుపైగా గంగులతో జగన్ చర్చించారు. దీంతో ఆయన వైసీపీలో చేరడం ఖాయమని అప్పట్లో చర్చ జరిగింది. కీలకమైన ఉప ఎన్నికల సమయంలో గంగుల నిర్ణయం వల్ల వైసీపీ నాయకుల్లో ఆందోళన మొదలైంది.

నంద్యాలలో మంచి సంబంధాలున్న నాయకుడు

నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలో మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయి. 1980లో ఆనాటి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల తిమ్మారెడ్డి మరణించడంతో ఉప ఎన్నిక వచ్చింది. తండ్రి మరణంతో రాజకీయ వారసత్వం తీసుకున్న గంగుల ప్రతాప్‌రెడ్డి ఆ ఉప ఎన్నికల్లో బరిలో దిగి విజయం సాధించారు. 1984, 2004లో ఆయన ఆళ్లగడ్డ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు.

1991లో నంద్యాల పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత ప్రధాని పీవీ నరసింహారావు కోసం రాజీనామా చేశారు. దీనికి ప్రతి ఫలంగా ఆయనకు రాజ్యసభ సభ్యత్వం ఇచ్చారు. నంద్యాల నుంచి డిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పిన సీనియర్ నాయకుడిగా గంగుల ప్రతాప్‌రెడ్డికి గుర్తింపు ఉంది.

వైసీపీ అధినేత జగన్‌కూ షాకే


శాసనమండలి స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు మార్చి నెల 15న ఆళ్లగడ్డ టీడీపీ ఇన్‌చార్జి గంగుల ప్రభాకర్‌రెడ్డి వైసీపీ లో చేరారు. ఆ తరువాత ఆయన సోదరుడు మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి వైసీపీ అధినేత జగన్‌ను హైదరాబాదులోని లోటస్‌పాండులో కలిశారు. ఉప ఎన్నికలో నంద్యాల టికెట్ ఇస్తానని ప్రతాప్‌రెడ్డితో జగన్ చర్చించారని, ఈ మేరకు గంగుల ప్రతాప్‌రెడ్డి వైసీపీలో చేరుతారని అప్పట్లో చర్చ జరిగింది. గంగుల సోదరుల రాకతో వైసీపీకి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో తిరుగు ఉండదని ఆ పార్టీ నాయకులు అంచనా వేశారు. ఈలోగా నంద్యాల టీడీపీ ఇన్‌చార్జి శిల్పా మోహన్‌రెడ్డిని పార్టీలో చేర్చుకొని నంద్యాల అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించారు. దీంతో ప్రతాప్‌రెడ్డి కాస్త అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఇది పసిగట్టిన టీడీపీ ఊహించని షాక్ ఇచ్చింది.

గోస్పాడు మండలంలో మంచి పట్టు

గోస్పాడు మండలంలో గంగుల ప్రతాప్‌రెడ్డికి మంచి పట్టు ఉంది. 2009 అసెంబ్లీ ఎన్నికల వరకు గోస్పాడు మండలం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఉంది. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరగడంతో గోస్పాడు నంద్యాల నియోజకవర్గంలో కలిసింది. అయినా.. ఆ మండలంలో గంగుల వర్గానికి పట్టు సడలలేదు. అత్యధిక ఓటు బ్యాంక్ కలిగిన గోస్పాడు, దీబగుంట్ల, యాళ్లూరు, జిల్లెల, సాంబవరం, పసురపాడు, చింతకుంట, నంద్యాల మండలం కానాల, రైతునగర్ తదితర గ్రామాల్లో గంగుల కుటుంబానికి ప్రత్యేక వర్గంతో పాటు బంధుగణం కూడా ఉంది. దీంతో ఆ మండలంలో తమకు మంచి మెజార్టీ వస్తుందని ఆశించిన వైసీపీకి ఈ తాజా పరిణామంతో దిగ్భ్రాంతి కలిగింది. ఒకప్పుడు భూమాతో, ఆ తరువాత గంగులతో సన్నిహితంగా ఉంటూ వచ్చిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పీపీ నాగిరెడ్డి డైలామాలో పడ్డారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అదే జరిగితే గోస్పాడు, నంద్యాల మండలంలోనూ టీడీపీకి మెజార్టీ మెజార్టీ ఖాయమని పలువురు అంటున్నారు. ఇప్పటికే 1.35 లక్షల ఓటర్లు ఉన్న నంద్యాల పట్టణంలో ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు సీఎం చంద్రబాబు ఇచ్చిన అభివృద్ధి హామీలతో సానుకూల వాతావరణం ఉంది. తాజా పరిణామంతో గ్రామాల్లో కూడా పట్టు బిగించడంతో భారీ మెజార్టీ ఖాయమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మధ్యాహ్న భోజనం గుడ్లలో పురుగులు

రుద్రవరం: మధ్యాహ్న భోజనంలో భాగంగా విద్యార్థులకు ఇచ్చే కోడి గుడ్లలో పురుగులు బైటపడ్డాయి. బుధవారం రుద్రవరం మెయిన్ పాఠశాలలో ఈ సంఘటన జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరంధామరెడ్డి ఎంఈవో సాహేబ్‌హుసేన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంఈవో స్పందించి పాఠశాలకు చేరుకొని కోడి గుడ్లను పరిశీలించారు. కోడి గుడ్ల ట్రేలలో కుళ్లిన గుడ్ల నుంచి పురుగులు బయటకు రావటం ఆయన చూశారు.


చెడిపోయిన కోడి గుడ్లలో పురుగులు

గుడ్లు చెడి పోయిన వాసన వస్తున్నట్లు గమనించారు. కాంట్రాక్టర్ ఇలాంటి కోడి గుడ్లు సరఫరా చేశారని ఆయన అన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

గులాబి పురుగు నివారణకు చర్యలు

శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశాలు



పత్తిపంటకు ఆశించే గులాబి రంగు పురుగు

కర్నూలు(అగ్రికల్చర్): పత్తిపంట సాగులో రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉన్న జిల్లా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ హరిజవహర్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పత్తి పంటను రైతులు 1.60 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. ఈ పంటను ఆశించిన గులాబి రంగు పురుగును నివారించకుంటే రైతులు పెద్దఎత్తున నష్టపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం గుర్తించింది. దీంతో జిల్లా వ్యవసాయశాఖ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఈ పురుగు నివారణకు తీసుకోవాల్సిన సూచనలు, గుంటూరులోని లామ్‌ఫామ్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు పేర్కొన్న సూచనలను కరపత్రాల్లో ముద్రించి వాటిని కర్నూలుకు పంపారని వ్యవసాయశాఖ జేడీఏ కార్యాలయ ఆగ్రానమి ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి కర్నూలు డివిజన్ ఏడీఏ రమణారెడ్డికి తెలిపారు. వారం పాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు అందరూ కలిసి గురువారం నుంచి గ్రామాల్లో పర్యటిస్తారు. పత్తిని వ్యాపించిన గులాబి రంగు పురుగు నివారణకు దగ్గరుండి రైతులకు అవగాహన కల్పిస్తారు.

పురుగు నివారణకు రైతులు తీసుకోవాల్సిన చర్యలు

● పత్తి పొలంలో పురుగును గుర్తించడానికి మూడు రోజుల పాటు ఒక లింగాకర్షక ఎర ఏర్పాటు చేసి అందులో 8 రెక్కల పురుగులు ఉన్నట్లయితే పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి.
● అక్కడక్కడ 50 పువ్వులను గమనించి వాటిలో 5 దాకా గుడ్డిపూలు ఉన్నా, 20 కాయలకు రెండు గొంగళి పురుగులు ఉన్నా పురుగు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించాలి.

పురుగు ఉనికిని నిర్ధారించే లక్షణాలు

● గుడ్డిపూలు
● కాయపై భాగంలో పురుగు బయటకు వచ్చే గుండ్రటి చిన్న రంధ్రం
● కాయ తొనల మధ్య గోడలపై గుండ్రటి రంధ్రం
● గుడ్డి పత్తి
● రంగు మారిన పత్తి
ఇవన్నీ ఉంటే గులాబి రంగు పురుగు ఎక్కువగా ఉన్నట్లు రైతులు గుర్తించాలి.

నివారణ చర్యలు

● ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోవడం ద్వారా పురుగులను మొదట్లోనే సమర్థవంతంగా నాశనం చేయవచ్చు.
● ఒక ప్రాంతంలో పత్తి వరుసగా వేయకుండా ఉంటే పురుగు వృద్ధిని తగ్గించవచ్చు.
● స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తనం ద్వారా గులాబీ రంగు పురుగు వృద్ధిని చాలా వరకు తగ్గించవచ్చు
● పత్తి పొలంలో చుట్టూ తుత్తర బెండ, ఉమ్మెత్తలాంటి కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి. పత్తి పంట దగ్గరలో బెండ పంట ఉండకుండా రైతులు జాగ్రత్త పడాలి.
● పత్తి పంటలో సేంద్రియ ఎరువులు, నత్రజని ఎరువుల సమతౌల్యత పాటించి ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చు
● ఒక ప్రాంతంలో బీటీ పత్తిని పండించే రైతులు సామూహికంగా లింగాకర్షక బుట్టలను అమర్చి మగ పురుగులను ఆకర్షించడం ద్వారా ఈ పురుగు ఉధృతి తగ్గించవచ్చు.
● ఈ పురుగు ఆశించే పత్తిలోని గుడ్డిపూలు, రాలిన పూత పిందెలను ముందస్తుగా పూర్తిగా నాశనం చేయాలి.
● ట్రైకో గ్రామ పరాన్న జీవులను ఎకరానికి 60వేల చొప్పున పూత స్థాయిలో ఉన్నప్పుడు విడుదల చేయడం వలన మొదట్లోనే ఈ పురుగు గుడ్లను నాశనం చేయవచ్చు.
● క్వినాల్‌ఫాస్ 2.0మి.లీ.లు లేదా క్లోర్పైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ప్రొఫినోఫాస్ 2.మి.లీ, లేదా థయోడీకార్బ్ 1.4 గ్రా.లో ఒక లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలి.
● పంట ఆఖరు దశలో 1 లేదా 2 సార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్ మందులైన సైపర్‌మెత్రిన్ 25 శాతం ఈసీ 1.0 మి.లీ లేదా లామ్డాసైహలోత్రిన్ 5.0 శాతం ఇ.సి. 1.0 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
● ప్రధాన పత్తిపంట ముగిసిన తర్వాత ఆ పొలంలో కొంత సమయం గడిచే దాకా మరో పంట వేయరాదు.
● పంట తీసిన తర్వాత పొలంలో గొర్రెలు, మేకలు, పశువులను మేపాలి.
● పత్తి తీసిన తర్వాత ఎండిన పైరును చిన్నముక్కలుగా కాయలను పొలంలో కలియ దున్నడం ద్వారా పురుగు కోశస్థ దశలోనే నాశనం చేయవచ్చు.
● గులాబి రంగు పురుగు ఆశించిన పత్తిని జిన్నింగ్ చేసిన తర్వాత చేసిన విత్తనాలను నిల్వ చేయరాదు. మళ్లీ ఆ విత్తనాలను వాడరాదు. వాటిని నాశనం చేయాలి.
● గులాబీ రంగు పురుగు ఆశించిన పత్తిని రైతులు ఇళ్ల వద్ద లేదా జిన్నింగ్ మిల్లుల వద్ద నిల్వ చేయరాదు.
● గులాబి రంగు పురుగు అధికంగా ఆశించిన ప్రాంతాల్లోని విత్తనాలను ఇతర ప్రాంతాలకు తరలించరాదు.

రైతులు ఈ సూచనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలను కమిషనర్ హరిజవహర్ ఆదేశించారని ఆగ్రానమి ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి, ఏడీఏ రమణారెడ్డి తెలిపారు.

గ్రామీణ తపాలా ఉద్యోగులపై

వేధింపులు మానుకోవాలి

కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులు అమలు చేయాలి
యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి
పోస్టాఫీసు వద్ద జీడీఎస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం


పెద్ద పోస్టాఫీసు వద్ద ధర్నా చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

కర్నూలు(న్యూసిటీ): పోస్టాఫీసుల్లో టార్గెట్ల పేరుతో గ్రామీణ తపాలా ఉద్యోగులను అధికారులు వేధిస్తున్నారని, ఈ విధానాలు వెంటనే మానుకోవాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా 2.75 లక్షల మంది బుధవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరవధిక సమ్మెను పోస్టల్ యూనియన్ నాయకుడు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కర్నూలు పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గ్రామీణ తపాలా ఉద్యోగుల మౌలిక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇప్పటికే ఎన్నో పోరాటాలు చేసిన కార్మికవర్గం ఈసారి మరింత నిబద్ధతతో తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మెకు దిగిందని తెలిపారు. ఉద్యోగుల జీత భత్యాల కోసం కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి వి. లక్ష్మీకాంత్ మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులతో ప్రభుత్వం బానిస చాకిరీ చేయించుకుంటోందని, వారి సంక్షేమానికి కనీస చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పైగా ఉద్యోగులకు అధికారులు టార్గెట్లు విధించి వేధిస్తున్నారని, నిత్యం వారిని మనోవేదనకు గురి చేస్తున్నారని విమర్శించారు. చాలీచాలనీ జీతాలతో దశాబ్దాల తరబడి గ్రామీణ తపాలా ఉద్యోగులు పని చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. దుర్మార్గమైన ప్రభుత్వ విధానాలకు తోడు ఉన్నతాధికారుల అప్రజాస్వామిక, ఆధిపత్య ధోరణులు భరించలేకున్నారని అన్నారు. అధికారుల వేధింపులు భరించలేని, బయటికి చెప్పుకోలేని స్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ నిరవధిక సమ్మెను సమరశీలంగా కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు. ఈ సమ్మెలో యూనియన్ కోశాధికారి సి.నరేష్, ఈశ్వరయ్య, జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతి చెందిన ప్రకాశ్ రెడ్డి, టూరిస్టు వ్యాన్ కిందపడిన మోటారు సైకిల్

ఎమ్మిగనూరు: పట్టణ పరిధిలోని ఎంజీ పెట్రోల్ బంకు కూడలిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం మండలం చౌలహాళ్లి గ్రామానికి చెందిన ప్రకాశ్ రెడ్డి(46) అనే వ్యక్తి మృతి చెందాడు. పట్టణంలోని పార్కు రోడ్డు నుంచి మోటార్ సైకిల్‌పై ప్రకాశ్ రెడ్డి పెట్రోల్ బంకు వైపునకు రోడ్డు దాటుతుండగా మంత్రాలయం వైపు నుంచి వస్తున్న టూరిస్టు వ్యాన్ ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ప్రకాశ్ రెడ్డి కిందపడి తలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. స్థానికులు ఆతడ్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి అందోళనకరంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో కర్నూలు సమీపంలో మృతి చెందినట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఏసీబీ వలలో లైన్ ఇన్‌స్పెక్టర్

- రూ.6వేలు తీసుకుంటూ పట్టుబడిన ప్రభాకర్
- విద్యుత్ శాఖలో సంచలనం


పత్రాలు తనిఖీ చేస్తున్న ఏసీబీ అధికారులు, లైన్‌ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ (ఇన్‌సెట్‌లో)

కర్నూలు (రాజ్‌విహార్): రోజురోజుకూ లంచావతారాలు విద్యుత్ శాఖలో పెరిగిపోతున్నారు. భారీ జీతాలున్నా అదనపు ఆదాయం కోసం విద్యుత్ వినియోగదారులను పీల్చుకుతింటున్నారు. కరెంటు ఆఫీసులో పని అంటేనే వినియోగదారులు భయపడిపోతున్నారు. ఏడాదిలో ఇద్దరు, ముగ్గురు ఏసీబీ చేతికి చిక్కినా విద్యుత్ శాఖ (ఏపీఎస్పీడీసీఎల్) ఉద్యోగుల తీరు మారడం లేదు. ఈ క్రమంలో బుధవారం లైన్ ఇన్‌స్పెక్టర్ పుండుకూర ప్రభాకర్ ఏసీబీ చేతికి చిక్కాడు. ఆళ్లగడ్డ ఏడీఈ నాగరాజుకు ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని ఏసీబీ దాడులు చేసిన సంఘటన మరువకముందే లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ ఏసీబీకి చిక్కడం విద్యుత్ శాఖలో సంచలనం సృష్టించింది. సదరు లైన్ ఇన్‌స్పెక్టర్ టౌన్ సెక్షన్ నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా బీ రోడ్డు సెక్షన్‌కు బదిలీ అయ్యారు. ఆదిత్యనగర్‌లో వెల్డింగ్ షాపుకు త్రీఫేస్ మీటరు కనెక్షన్ విషయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయారు.

రూ. 6వేలు తీసుకుంటూ దొరికారు

దూదేకుల ఇలియాస్ బాషా అనే వ్యక్తి ఆదిత్యనగర్‌లో వెల్డింగ్ షాపు త్రీ ఫేస్ మీటరు కోసం ఈ నెల 8న (రిజిస్టర్ నెం. 83113 ఎన్173252017/08.2017) దరఖాస్తు చేసుకున్నాడు. దీనిపై లైన్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేసి రిపోర్టు ఏఈకి ఇవ్వాలి. రిపోర్టు ఇస్తేనే అంచనా వేయవచ్చు. రిపోర్టు తయారు చేసి పంపడానికి ప్రభాకర్ వినియోగదారుడు ఇలియాస్‌ను రూ. 7 వేలు డిమాండ్ చేశాడు. దీంతో ఆయన రూ. 6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఏపీఎస్పీడీసీఎల్ బీ రోడ్డు సెక్షన్ ఆఫీసు ముందు వల పన్ని ప్రభాకర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కార్యక్రమంలో సీఐలు తేజశ్వర్‌రావు, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

- ఏసీబీ డీఎస్పీ జయరామరాజు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బేతంచెర్ల: బేతంచెర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలోని సుబ్బారెడ్డి కాలనీకి చెందిన కురువ రాముడు (56) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో తన ఇంట్లో వారం రోజుల క్రితం మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలోకి వెళితే సుబ్బారెడ్డి కాలనీకి చెందిన కురువ రాముడు డోన్ రూట్‌లోని ఒక పాలిష్ బండల ఫ్యాక్టరీలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత గురువారం ఫ్యాక్టరీ గుమాస్తా రాముడు ఇంటికి వచ్చి ఫ్యాక్టరీలో పనిచేసేందుకు ఎందుకు రాలేదని అడిగి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అప్పట్నుంచి రాముడు ఇంట్లో తలుపులు వేసుకొని బయటికి రాలేదని వారు తెలిపారు. తనకు ఎవరూలేరని, మనస్తాపానికి గురై ఇంట్లోనే ఆత్మహత్య చేసుకొని ఉంటాడని స్థానికులు తెలిపారు. రాముడు భార్య రంగమ్మ ఏడాది క్రితం మృతి చెందింది. ఈయనకు ముగ్గురు సంతానం ఉన్నారు. కుమారుడు రమణ, కుమార్తెలు పెద్ద కిట్టి, చిన్న కిట్టి వివాహం చేసుకొని వేర్వేరుగా ఉండడంతో రాముడు ఒంటరిగా ఉండిపోయాడు. నిత్యం మద్యం తాగి వచ్చేవాడని స్థానికులు తెలిపారు. మంగళవారం సాయంత్రం నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు బుధవారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి బేతంచెర్ల సీఐ కంబగిరి రాముడు, ఎస్ఐ తిరుపాలు చేరుకొని పరిశీలించారు. ఇంటి తలుపులు మూసి ఉండడంతో బేతంచెర్ల వీఆర్వో శ్రీనివాసరెడ్డి సమక్షంలో తలుపులు తీయడంతో రాముడు మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వచ్చింది. మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని అన్న పెద్ద హనుమంతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పురుగుల మందు పిచికారి చేస్తూ..

అస్వస్థతకు గురైన రైతు మృతి

కౌతాళం: పత్తి పొలంలో పురుగుల మందు పిచికారి చేస్తూ తీవ్ర అస్వస్థతకు గురైన రైతు మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఈరన్న కుటుంబం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తోంది. ఆయనకు నలుగురు సంతానం. పెద్ద కుమారుడు బ్రహ్మయ్య (30) రోజు మాదిరిగానే తమ పత్తి పొలంలో మంగళవారం సొదరుడు ఉలిగయ్య, బావమరిది ఈరన్నతో కలిసి పురుగుల మందు పిచికారి చేశాడు. అయితే పురుగుల మందు ప్రభావంతో ముగ్గురూ అస్వస్తతకు గురయ్యారు. కాగా బ్రహ్మయ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో కుటుంబ సభ్యులు బుధవారం ఆదోని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు కర్నూలుకు తీసుకోని వెళ్లమని సూచించారు. బ్రహ్మయ్యను కర్నూలుకు తీసుకోనిపోతుండగానే మృతి చెందాడు. దీంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బ్రహ్మయ్యకు భార్య అయ్యమ్మ, నలుగురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లగాడు ఉన్నారు. కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బ్రహ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్థులు కోరారు.

శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ

నంద్యాల(ఎడ్యుకేషన్): కళారాధన సంస్థ నిర్వహించిన మాతృభూమికి కళార్చన పోటీల్లో శాంతినికేతన్, శ్రీసంకల్ప్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచి పతకాలు సాధించారని కరస్పాండెంట్ రమ్యారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల గౌరవ సలహాదారుడు సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం రమ్యారెడ్డి, సుధాకర్ అభినందించారు.

'జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలి'



సమ్మెలో పాల్గొన్న జీడీఎస్ ఉద్యోగులు

నంద్యాల రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జీడీఎస్‌లను రెగ్యులర్ చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో జీడీఎస్‌లు బుధవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. నంద్యాల డివిజన్ సెక్రటరీ మర్రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో డివిజన్ పరిధిలో బ్యాంకర్స్, బ్యాంక్ పోస్టుమాస్టర్స్, జీడీఎస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ మర్రెడ్డి మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8గంటల పని కల్పించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. అలాగే క్యాట్ తీర్పులు, న్యూఢిల్లీ, మద్రాస్ బెంచీ తీర్పు అమలు చేసి పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో నంద్యాల డివిజన్ అధ్యక్షుడు సుబ్బరాయుడు, ట్రెజరర్ జమాల్‌బాషా, హసీనా, అసిస్టెంట్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, దస్తగిరి, జయన్న, భాస్కర్, మద్దిలేటి, లక్ష్మీనర్సమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులకు బుద్ధి చెప్పండి: సుజల



ప్రచారం నిర్వహిస్తున్న సుజల

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో అభివృద్ధి నిరోధకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఎంపీ ఎస్పీవై రెడ్డి కుమార్తె, నంది గ్రూపు సంస్థల డైరెక్టర్ సుజల అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆమె టీడీపీకి మద్దతుగా పట్టణంలోని ఎస్పీవై రెడ్డి మోడల్ కాలనీ, క్రాంతినగర్‌లో బుధవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం చంద్రబాబు నంద్యాలలో రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులు చేయిస్తున్నారన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రైతునగర్ సర్పంచ్ కొండారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు కాశీ విశాలాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు

నంద్యాల(కల్చరల్): పట్టణంలోని సంజీ వనగర్ కోదండ రామాలయంలో కాశీ విశాలాక్షి అమ్మవారికి శుక్రవారం సాయంత్రం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తామని కమిటీ అధ్యక్షులు సముద్రాల సూరయ్య, దేవరశెట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

వాల్మీకుల తిరుగుబాటు దీక్ష కరపత్రాల ఆవిష్కరణ

నంద్యాల టౌన్: వాల్మీకుల తిరుగుబాటు దీక్ష కరపత్రాలను వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. స్థానిక వాల్మీకి సంఘం కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాస్ చంద్రబోస్ మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామన్నారు. నంద్యాలలో వాల్మీకుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో దీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19న పట్టణంలోని వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకుల తిరుగుబాటు దీక్షా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ దీక్షలో వాల్మీకులందరూ పాల్గొన్నాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకుల రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు గిడ్డయ్య, శేఖర్, మహేష్, పెద్దక్క, సుబ్బన్న, సురేష్ పాల్గొన్నారు.

'ఓటుపై ఆందోళన వద్దు'

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో ఓటు ఎవరికి వేసింది తెలుసుకోవటం సాధ్యం కాదని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు అన్నారు. నంద్యాల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్నికల నిఘా వేదిక ఆధ్వర్యంలో కళాజాత బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ ఏ గుర్తుకు వేసింది తెలిసిపోతుందని కొందరు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఓటు ఎవరికి వేసింది తెలుసుకోవడం మాత్రం సాధ్యంకాదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ వి.లక్ష్మణ్‌రెడ్డి, ఎం.నాగరాజు, సాయి పాల్గొన్నారు.

కాపులపై చంద్రబాబు కపట ప్రేమ :వంగవీటి రాధ



మాట్లాడుతున్న వంగవీటి రాధ

నంద్యాల టౌన్: టీడీపీ ప్రభుత్వం కాపులపై కపట ప్రేమ చూపిస్తోందని వైసీపీ నాయకుడు వంగవీటి రాధ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాపులు రాజకీయ రిజర్వేషన్లు కోరుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి రాకముందు కాపులను బీసీల్లోకి చేరుస్తామని ఇచ్చిన హామీ ఏమైందన్నారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకుంటోందని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీకి ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో కిలారి రోశయ్య పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి: బైరెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమ అభ్యున్నతి కోసమే ఎన్నికల్లో ఆర్‌పీఎస్ పోటీ చేస్తుందని రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా పట్టణంలోని నూనెపల్లెలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాట్లాడుతూ రాయలసీమకు ద్రోహం చేస్తున్న టీడీపీ, వైసీపీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికలలో భాగంగా వైసీపీ, టీడీపీ నాయకులు డబ్బుల సంచులతో లాడ్జీలలో మాకాం వేశారని డబ్బుతో ఓటర్ల దగ్గరకు వస్తారని అన్నారు. రాయలసీమ అభివృద్ధి కోసం కృషి చేసే రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీ అభ్యర్థి పుల్లయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజ ప్రతిష్ఠ

పాణ్యం: మండలంలోని అనుపూరులో బుధవారం నాగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు నాగపుల్లయ్య, వీరయ్య ఆధ్వర్యంలో ఉదయం శ్రీతన్యాసం, రత్నాన్యాసం, యంత్ర స్థాపన, మహా కుంబాభిషేకం, శాంతి కల్యాణం నిర్వహించారు. గణేశ్, నందీశ్వర, పార్వతి, రాధాకృష్ణ, కోదండరామ, ఆంజనేయ, వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గెలుపు కాదు.. మెజార్టీయే లక్ష్యం

హాస్యనటుడు వేణుమాదవ్

గోస్పాడు/ గడివేముల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖరారైందని, ఇక భారీ మెజార్టీయే లక్ష్యమని సినీ హాస్య నటుడు వేణు మాదవ్ అన్నారు. బుధవారం సినిమా హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నంద్యాల నియోజకవర్గంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుమాదవ్ మాట్లాడుతూ బాలయ్య నిర్వహించిన రోడ్‌షోకు వచ్చిన జనంతోనే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు ఖాయమైందన్నారు. అభిమానులు, కార్యకర్తలు భారీ మెజార్టీ కోసం ప్రయత్నించాలన్నారు.

సాంబవరంలో శిల్పా కుమార్తె ప్రచారం

గోస్పాడు: మండలంలోని సాంబవరం గ్రామంలో బుధవారం వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కుమార్తె శిల్పా, కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీకి ఓటు వేయాలని కోరారు. వైసీపీ గెలిస్తే రాజన్న పాలన వస్తుందన్నారు.

మండలంలో ఓ మోస్తరు వర్షం: గోస్పాడు మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం రైతులకు ఎంతో ఊరటనిచ్చింది. చాలా రోజులుగా సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం రాత్రి మండలంలో 48.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. గ్రామాలలో పలు కాలనీలో జలమయమయ్యాయి.

'భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం కృషి'

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు, బ్రాహ్మణ సంఘం నాయకుడు చిట్టిబొట్ల భరద్వాజ శర్మ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నంద్యాల, పరిసర గ్రామాల్లో బ్రాహ్మణులను కలిసి టీడీపీకి ఓటు వేయాలని విన్నవించామన్నారు. నంద్యాలలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని, భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించటం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

సాంకేతిక ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ

బండిఆత్మకూరు: నంద్యాలలో సాంకేతిక ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ముందుకు దూసుకుపోతోంది. ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసిన వీడియో చిత్రాన్ని నంద్యాలలోని పలు కూడళ్లల్లో పెద్ద స్క్రీన్‌ల ద్వారా ప్రదర్శించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు అప్పటి ప్రసంగ మాళిక, భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి నంద్యాల ప్రజలతో మమేకం, నంద్యాల అబివృద్ధి పనులకు శ్రీకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల నంద్యాలలో చేసిన ప్రసంగాలు ఇందులో క్రోడీకరించి ప్రదర్శించారు. నంద్యాల అభివృద్ధి కోసం పరితపిస్తూ చివరి క్షణంలో ప్రాణాలు కోల్పోయిన భూమా నాగిరెడ్డి చిత్రమాలిక, ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి చెల్లెలకు, తమ్ముడికి అండగా ఉంటాననటం, మంత్రి అఖిలప్రియ ఉద్వేగ్గానికి లోనవటం నంద్యాల ప్రజలను సాంకేతిక ప్రచారం ఆకర్షిస్తోంది.

'రూ.200 కోట్లతో దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం'

నంద్యాల (ఎడ్యుకేషన్): వైసీపీ అధికారంలోకి వచ్చాక దూదేకుల కులస్థుల కోసం రూ.200 కోట్లతో దూదేకుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని వైసీపీ కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాలలోని శిల్పా సేవా సమితి ప్రాంగణంలో రాష్ట్ర దూదుకుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గంలో వెనుకబడిన నూర్‌బాష, దూదేకుల కులస్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, పీపీ నాగిరెడ్డి, రుద్రగౌడ్, కర్నూలు ఇన్‌చార్జి హఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

టీడీపీకి మద్దతుగా మాలమహానాడు మహిళా విభాగం ప్రచారం

నంద్యాల(ఎడ్యుకేషన్): ఉప ఎన్నికలో టీడీపీకి మద్దతుగా మాలమహానాడు మహిళా విభాగం ప్రతినిధులు బుధవారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని నూనెపల్లె, హరిజనవాడ, చాబోలు రస్తాలోని జర్నలిస్టు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీతోనే అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని వారు అన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

ముగిసిన మాతృభూమికి కళార్చన ఉత్సవాలు

నంద్యాల టౌన్: నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృభూమికి కళార్చన ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి. ఈ ఉత్సవాలను ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించారు. రాయలసీమ స్థాయి విద్యార్థి సాంస్కృతిక ఉత్సవాల ముగింపు వేడుకలు మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహించారు. కళార్చన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు మధుసూదన్‌రావు, రవికృష్ణ, పలువురు పాల్గొన్నారు.



ముగింపు కార్యక్రమంలో కళార్చన ప్రతినిధులు

టీడీపీకి ఆర్యవైశ్యుల మద్దతు

నంద్యాల(ఎడ్యుకేషన్): పట్టణంలోని 34వ వార్డుకు చెందిన ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారు. బుధవారం ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బింగుమళ్ల శ్యాంసుందర్‌గుప్తా, 34వ వార్డు ఇన్‌చార్జి మహబూబ్‌వలి ఆధ్వర్యంలో 70 ఆర్యవైశ్య కుటుంబాలు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు, అభివృద్ధికి ఆకర్షితులమై టీడీపీ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని భూమా బ్రహ్మానందరెడ్డి ఆర్యవైశ్యులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నాగరాజు, శివశంకర్, రవిప్రకాష్, సుబ్బారావు, మహేంద్ర, సుధాకర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి

టీడీపీతోనే సాధ్యం: సినీ హీరో బాలకృష్ణ

గోస్పాడు/గడివేముల: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. బుధవారం ఆయన నంద్యాల నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే ఎస్సీ కాలనీలు అభివృద్ధి చెందాయన్నారు. ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు, వీధుల్లో ఎల్‌ఈడీ బల్బులు చంద్రబాబు హయంలో వేశారన్నారు. జిల్లెల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

బాలయ్యకు ఘన స్వాగతం

నంద్యాల రూరల్: ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నంద్యాలకు వచ్చిన సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు వెంకటేశ్వరపురం వద్ద పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఉదయం 9.00 గంటలకు నంద్యాల మండలంలోని వెంకటేశ్వరపురం వద్ద మంత్రి అఖిలప్రియ, భూమా నాగమౌనిక, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఎస్వీఎస్ వర్మలు పూల గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదరించేందుకు తన తండ్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించాడన్నారు. తానకు భూమా కుటుంబానికి మంచి అనుబంధం ఉందన్నారు. తాను ఎప్పుడు ఆళ్ళగడ్డకు వచ్చినా భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి తమ ఇంటిని ఖాళీ చేసి తనకు ఇచ్చేవారని తెలిపారు. ఉప ఎన్నిక న్యాయానికి, అన్యాయానికి మధ్య జరుగుతున్నదన్నారు. శిల్పా చక్రపాణిరెడ్డికి రెండోసారి ఎమ్మెల్సీ ఇచ్చి ఎంత గౌరవమించినా వారు ఆ గౌరవాన్ని నిలుపుకోలేదన్నారు. నంద్యాల అభివృద్ధి జరగాలంటే టీడీపీ గుర్తు సైకిల్‌కు వేసి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, అవతల పార్టీకి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని కోరారు. నంద్యాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఉప ఎన్నికలో టీడీపీని గెలిపించి భూమా కుటుంబాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం ఆటోనగర్, బొమ్మల సత్రం, గాంధీనగర్, కోవెలకుంట్ల జంక్షన్, రైతునగర్, కానాల మీదుగా రోడ్‌షో నిర్వహిస్తూ గోస్పాడు మండలానికి వెళ్ళారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, వరద సూరి, భూమా జగత్ విఖ్యాతరెడ్డి, సర్పంచ్ కొండారెడ్డి, నాయకులు తిరుమలేశ్వర్లు, నరేంద్రకుమార్‌రెడ్డి, పుసులూరు సతీష్, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బాలకృష్ణ

అహోబిలం పూజారి దీవెనలు

నంద్యాలకు వచ్చిన సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు అహోబిలం మఠం నరసింహస్వామి పూజారి శర్మ దీవెనలు అందించారు. అలాగే లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని, నరసింహస్వామి ప్రసాదం అందించారు.

బాలయ్యకు బ్రహ్మరథం

గోస్పాడు/గడివేముల: నంద్యాల నియోజకవర్గంలో హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బాలయ్యను చూసేందుకు ప్రజలు మిద్దెలు, చెట్లపైకి ఎక్కారు. గ్రామ గ్రామానా మహిళలు బాలయ్యకు హారతులు పట్టారు. ప్రసంగాల మధ్యలో బాలయ్య విసిరిన పంచ్‌లు, డైలాగ్‌లతో ప్రజలు ఉర్రుతలూగారు. అన్ని కులాలను కలిపి చెప్పిన డైలాగ్‌కు, బొబ్బిలి సింహం, శాతకర్ణి సినిమాల్లోని డైలాగ్‌లు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. గోస్పాడు మండలంలోని జిల్లెల్ల గ్రామంలో బాలయ్య అభిమానులతో కిటకిటలాడింది. ప్రజలు బాలయ్యపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణమని, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమ ప్రాణాలు లెక్క చేయకుండా తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, అమంచి కృష్ణమోహన్, బీసీ జనార్దన్‌రెడ్డి, అల్లపాటి రాజేంద్రప్రసాద్, సినీ హాస్యనటుడు వేణుమాధవ్, భూమా నాగమౌనిక, శీలం భాస్కర్‌రెడ్డి, వీరేంద్రసింహారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సదాశివారెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జయసింహారెడ్డి, భూమా ఉసేని పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి

నంద్యాల రూరల్: నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలో దళితులందరూ ఒకటై తెలుగుదేశం పార్టీని గెలిపించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కానాల, చాపిరేవులు, గుంతనాల గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో మాలమహానాడు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వెంకటస్వామి

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి

నంద్యాల(ఎడ్యుకేషన్): పేదల సంక్షేమం కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి అ న్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కిల్లి కృపారాణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కిల్లి కృపారాణి మాట్లాడుతూ రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీ నాయకులు పదవుల వ్యామోహంతో పార్టీలు మారుతూ నీచ రాజకీయాలకు తెర లేపారని విమర్శించారు. నంద్యాలలో మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు హయాంలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగిందని, ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి కనబడటం లేదని అన్నారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మచ్చలేని నాయకుడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి

నంద్యాల(ఎడ్యుకేషన్): రాష్ట్ర రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఖ్యాతి గడించారని మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. బుధవారం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 98వ జయంతిని నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కోట్ల చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్, స్థానిక నాయకులు మగ్బుల్ ఉశేన్, సుబ్బ గురుమూర్తి, మోహన్‌రావు, వాసు, పర్వేజ్, చింతలయ్య, ఓబులేసు, సిద్ధయ్య పాల్గొన్నారు.


కోట్లకు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దెబ్బ కొడితే.. మైండ్ బ్లాక్ కావాలి

నంద్యాల రోడ్ షోలో జగన్‌పై మంత్రి ఆదినారాయణరెడ్డి ధ్వజం

గడివేముల: నంద్యాల నియోజకవర్గ ఓటర్లు దెబ్బకొడితే జగన్‌మోహన్‌రెడ్డి మైండ్ బ్లాక్ కావాలని రాష్ట్ర మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నంద్యాలలో నిర్వహించిన రోడ్‌షో మంత్రి ఆదినారాయణ రెడ్డి జగన్‌పై ధ్వజమెత్తారు. జగన్‌కు కళ్లు మూసుకుపోయి అబివృద్ధి కనబడటం లేదన్నారు. గ్రామాలలో ఎల్‌ఈడీ బల్బులు, సిమెంట్ రోడ్లు నిర్మాణాలు చంద్రబాబు నాయుడు పాలనలోనే జరిగాయన్నారు. వికలాంగులకు, వృద్ధులకు పింఛన్‌లను పెంచి వారికి అసరగా చంద్రబాబు ఉన్నాడన్నారు. నంద్యాలలో రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే సీఎం చంద్రబాబు నాయుడుతో మరో రూ.1300 కోట్ల నిధులు మం జూరు చేయించే బాధ్యత తనదేనని తెలిపారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

'దళితుల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం'

గోస్పాడు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితుల అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తున్నారని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి గోస్పాడు ఎస్సీ కాలనీలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రి మారెప్పలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జమ్ములమడుగు నియోజకవర్గంలో ఎస్సీలను తన సొంత బంధువులతో సమానంగా గౌరవిస్తానని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం చాలా నిధులు ఖర్చు పెట్టానన్నారు. తాను దళితులను దూషించినట్లు ప్రతిపక్షపార్టీ పత్రిక, చానల్ దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. ఎవరి స్వభావం ఎలాంటిదో ప్రజలందరికీ తెలుసునన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

జగన్ మాటలు నమ్మితే భవిష్యత్తు ఉండదు: జూపూడి

నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అధ్యక్షుడు జగన్ చెబుతున్న మాయమాటలు నమ్మితే దళితులమైన మనకు భవిష్యత్తు ఉండదని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ అన్నారు. నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా కార్లు, మోటార్ వాహనాలు అందిస్తున్నది సీఎం చంద్రబాబేనని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టీడీపీకి పాస్టర్ల సంఘం సంపూర్ణ మద్దతు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి నంద్యాల ఫాస్టర్ల సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటించినట్లు ప్రకాశం జిల్లా ఎమ్మెల్యే డేవిడ్ రాజ్ తెలిపారు. బుధవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో ఫాస్టర్ల సంఘం టీడీపీకి మద్దతు ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డేవిడ్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలతో పాటు క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అనంతరం ఫాస్టర్ల సంఘం అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫాస్టర్ల సంఘం ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మాతృభూమికి కళార్చన పోటీల్లో గురురాజ విద్యార్థుల ప్రతిభ

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృభూమికి కళార్చన పోటీల్లో నంద్యాల గురురాజ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారని గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి తెలిపారు. వివిధ సాంస్కృతిక పోటీల్లో పాఠశాల విద్యార్థులు పా ల్గొని అత్యధికంగా 145 బహుమతులను సాధించారన్నారు. ఈసందర్భంగా పతకాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కో-డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి అభినందించారు.

పకడ్బందీగా ఏర్పాట్లు



- కేంద్ర బలగాల పహారాలో పోలింగ్
- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 141 గుర్తించాం
- 48 గంటల ముందే మద్యం దుకాణాల మూసివేత
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. 24 గంటల పాటు రెవిన్యూ, పోలీసు అధికారులు విధుల్లో ఉంటారని, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర పారా మిలిటరీ బలగాలను బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులకు శిక్షణ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. సత్యనారాయణ విలేఖరులకు తెలిపారు. వివరాలు ఆయన మాటల్లో...

నంద్యాల ఉప ఎన్నికల్లో 2,18,958 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో స్త్రీలు 1,10,018, పురుషులు 1,07,778, ఇతరులు 62 మంది ఉన్నారు. వీరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి 255 పోలింగ్ కేంద్రాలని ఏర్పాటు చేశాం. నియోజకవర్గాన్ని 20 జోన్లు, 20 రూట్లు, 20 పోలీస్ మొబైల్స్‌గా విభజించాం. ఒక్కో జోన్ పరిధిలో 5 నుంచి 12 పోలింగ్ కేంద్రాలు ఉంటాయి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల పరిధిలో 101 లొకేషన్లను గుర్తించగా.. అత్యంత సమస్యాత్మక లొకేషన్లు 49గాను వాటిలో 141 పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక లొకేషన్లు 25 కాగా.. 74 పోలింగ్ కేంద్రాలు, సాధారణ లొకేషన్లు 27 కాగ..40 పోలింగ్ కేంద్రాలు గుర్తించాం. ఈ పోలింగ్ కేంద్రాల పరిధిలో పకడ్బందీ పోలీస్ నిఘా ఉంటుంది. పోలింగ్ కేంద్రాలు కేంద్ర పారా మిలిటరీ బలగాలు ఆధీనంలో ఉంటాయి. ఇందు కోసం 6 కేంద్ర కంపెనీలు, ఒక ఏపీఎస్పీ రాష్ట్ర కంపెనీతో కలిపి ఏడు కంపెనీలలో 70 సెక్షన్ల కేంద్ర బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొననున్నాయి. ప్రతి పోలింగ్ కేంద్రానికి పీఓ, ఏపీఓ, నలుగురు సిబ్బంది కలిపి 1600 మందికిపైగా సిబ్బందిని నియమించాం. ఇందులో డోన్, కర్నూలు, పత్తికొండ, గూడూరు, పాణ్యం, ఆత్మకూరు, నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని మండలాల సిబ్బందిని విధులకు కేటాయించాం. ప్రతి పోలింగ్ కేంద్రంలో మైక్రో అబ్జర్వర్‌ను నియమించాం. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని వెబ్ కాస్టింగ్ చేశాం. అప్రమత్తంగా ఉండేందుకు 7 స్ట్రైకింగ్ బృందాలు, స్పెషల్ స్ట్రైకింగ్ 4 బృందాలు, షాడో పార్టీలు 20 విధులు నిర్వహిస్తున్నాయి. ఓట్ల లెక్కింపు నంద్యాల పాలిటెక్నిక్ కళాశాల్లోని ఏర్పాటు చేశాం. 15 టేబుళ్లలో ఒక్కో టేబుల్‌కు నలుగురు సిబ్బంది ఉంటారు. వీరికి కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. పోలీస్, ఎక్సైజ్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటర్లను ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే పక్కా సమాచారంతో ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందిస్తాం. పోలింగ్‌కు 48 గంటల ముందు ఈనెల 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగుస్తుంది. పోలింగ్‌కు 48 గంటలు ముందు... 24 గంటలు పోలింగ్ అనంతరం వరకు మూసుకొని ఉంటాయి. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మద్యం, డబ్బు పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. నిరోధించేందుకు ప్రత్యేక నిఘా బృందాలను రంగంలోకి దింపాం. 24 గంటలు ఆ బృందాలు పని చేస్తున్నాయి. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశాం. అడుగడుగున పోలీస్ నిఘా ఉంటుంది. డబ్బు, మద్యం పంపిణీ, ఇతర ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు. ఇప్పటి వరకు రూ.27 లక్షలు నగదు సీజ్ చేశాం.



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

'టీడీపీ ఓట్లు అడగడం విడ్డూరం'

నంద్యాల (ఎడ్యుకేషన్) : నంద్యాలలో గత మూడు సంవత్సరాల నుంచి ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కేవలం ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓట్లు వేయమని టీడీపీ అడగడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి విమర్శించారు. బుధవారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెప్పించడంలో సీఎం చంద్రబాబునాయుడు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక హోదా సంజీవని లాంటిదని, అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. మూడేళ్ల టీడీపీ పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. నవరత్నాల పథకాల పేరుతో వైసీపీ అధ్యక్షుడు జగన్ వింత నాటకం ఆడుతున్నాడని ఆక్షేపించారు.



మాట్లాడుతున్న తులసిరెడ్డి

కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ పాల్గొన్నారు.

టీడీపీకి మాలల సంపూర్ణ మద్దతు

కర్నూలు(న్యూసిటీ): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు మాలల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కే.దేవన్న తెలిపారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దేవన్న మాట్లాడుతూ మాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న టీడీపీకే నంద్యాల ఉప ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున మాలలు ప్రచారం చేసిన టీడీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు ఇచ్చారు. సంస్థకు చెందిన వివిధ మండలాల అధ్యక్షులు రాజబాబు, తిరుపాలు, జయరాము, స్వామిదాసు పాల్గొన్నారు.

పింఛన్లు తొలగించారు

- వేలిముద్రలు లేవని బియ్యం ఇవ్వడం లేదు
- నంద్యాల కాలనీల అభివృద్ధికి ఒక్క రూపాయి విదిల్చలేదు
- నంద్యాల రోడ్‌షోలో జగన్

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాలలో గతంలో 21,800 పింఛన్లు ఉంటే చంద్రబాబు ప్రభుత్వం వాటిని 15 వేలకు తగ్గించి 6800 పింఛన్లు తొలగించిందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చింతఅరుగు, పీవీ నగర్, నడిగడ్డ, గుడి పాడుగడ్డ, ఆత్మకూరు బస్టాండ్, సంధ్యా టాకీస్ ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల కాలనీల అభివృద్ధికి చంద్రబాబు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పింఛన్లను కుదించడమే కాకుండా బియ్యం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. వేలిముద్రలు పడటం లేదని పేదల కడుపు కొడుతున్నారని విమర్శించారు. కర్నూలులో గతంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా సీఎం అమలు కా లేదని అన్నారు. అవుకు వద్ద ఇండస్ట్రియల్ పార్క్, ఆదోని, ఎమ్మిగనూరు వద్ద అప్పిరల్ పార్క్, కర్నూలు సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఇలా ఎన్నో హామీలు ఇచ్చి మర్చిపోవడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. జగన్ రోడ్‌షోలో అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు.


జగన్‌కు అధికారం పిచ్చి ముదిరింది



మాట్లాడుతున్న సోమిరెడ్డి, టీజీ వెంకటేష్

నంద్యాల (కల్చరర్): వైసీపీ అధినేత జగన్‌కు అధికారం పిచ్చి ముదిరిందని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ టౌన్ హాలులో శాలివాహనుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, ఏవీ సుబ్బారెడ్డి, నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ జగన్ తన పరిధి దాటి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని కించపరుస్తున్నారని, ప్రజాస్వామ్యంలో హద్దులు మీరి మాట్లాడటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. భూమా వారసులను ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి సోమిరెడ్డి కోరారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో శాలివాహనులకు హామీ ఇవ్వలేకపోతున్నామని, ఎన్నికల తర్వాత హామీలన్నీ నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ శాలివాహనులకు టీడీపీతోనే గుర్తింపు వచ్చిందని అన్నారు. నంద్యాలను అభివృద్ధి బాటలో నడపడం చంద్రబాబుకే సాధ్యమని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, చీరాల నియోజకవర్గ నేత పోతుల సురేష్, ఆకెపోగు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆక్టోపస్ అదరహో




ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్పైక్ నిఘా పరికరాలు.

•గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

•పట్టిందంటే ఫట్


ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.





•తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యిమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

•ఎటైనా ఢామ్ఢామ్!

ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.



ఆధునిక ఆయుధాలతో ఆక్టోపస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.

సమయం లేదు మిత్రమా!

● ఓటు అనే బుల్లెట్‌ను ఎక్కుపెట్టు ● ప్రగతికి పట్టం కట్టి.. ప్రత్యర్థులను చిత్తు చెయ్యి
● టీడీపీ విజయం అడ్డుకోవడం ఎవరితరం కాదు ● హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాలలో అభివృద్ధికి పట్టంకట్టాలని, ఓటు అనే బుల్లెట్ ద్వారా ప్రత్యర్థులకు బుద్ధి చెప్పాలని సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. అమ్మపాలు తాగి రొమ్మును గుద్దినట్లు.. ఆదరించిన పార్టీకి వెన్నుపోటు పొడిచిన శిల్పా సోదరులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. భూమా దంపతుల బిడ్డలను ఆదరించి నంద్యాల అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. బుధవారం ఆయన నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఆయనకు తెలుగుయువత కార్యకర్తలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు.

భూమా బిడ్డలను ఆదరించండి..

'ఆదరించి, పదవులు ఇచ్చి గౌరవించిన టీడీపీని వీడి.. నడిరోడ్డున వదిలేసిన వైసీపీ పంచన చేరి నంద్యాల ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న శిల్పా మోహన్‌రెడ్డికి ఓటుతో గుణపాఠం చెప్పాలి. భూమా బిడ్డలను ఆదరించి నంద్యాల ప్రగతికి పట్టం కట్టాలి' అని బాలకృష్ణ సూచించారు. ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన నంద్యాల మండలం వెంకటేశ్వరపురం నుంచి ఆటోనగర్, నూనెపల్లె, రైతు నగర్, కానాల, చింతకుంట్ల, జిల్లెల్ల, గోస్పాడు, దీబ గుంట్ల గ్రామాలు, నంద్యాల పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్, వై జంక్షన్, పద్మావతినగర్ సెంటర్, సంజీవ నగర్, గాంధీచౌక్, నడిగడ్డ, ఎన్టీఆర్ షాదీ ఖానా ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. 'ఎన్టీఆర్ రాకతోనే రాజకీయ విప్లవం వచ్చింది. బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలకు రాజకీయ పదవులు అందాయి. పేదవాడికి కనీస అవసరాలు కూడు, గూడు, గుడ్డ అందించిన ఘనత ఎన్టీఆర్‌దే. ఆర్థికలోటు ఉన్నా చంద్రబాబు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. అభివృద్ధిని చూసి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిపోయి ప్రతిపక్షాలు పదవీ వ్యామోహంతో విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. భూమా నాగిరెడ్డి కలల సాకారం కోసం బ్రహ్మానందరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలి. సీఎం చంద్రబాబు రూ.1400 కోట్లతో నంద్యాల అభివృద్ధికి నాంది పలికారు. 25 వేల మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు ఇస్తున్నాం. చామకాల్వ, కుందూనది ఆధునికీకరణ, వంతెన నిర్మాణం కోసం రూ.8.5 కోట్లతో పనులు చేపట్టారు. ఆటోనగర్‌లో 30 ఏళ్లుగా ఉన్న సమస్య 15 రోజుల్లో పరిష్కారమవుతోంది. రోడ్ల విస్తరణతో పట్టణ ప్రగతి రూపురేఖలు మారిపోతాయి. ఓ నాయకుడు తనకు పదవి లేదని, అధికారంలేదని అంటున్నారు. ప్రజాసేవ చేయాలంటే అధికారమే ఉండాలా..? నేను ఎమ్మెల్యే కాక ముందు బసవతారక క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎన్నో సేవలు చేశా.. చేస్తూనే ఉంటా' అని బాలకృష్ణ అన్నారు.



దీబగుంటలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

నడిరోడ్డులో వదిలేస్తే..

'శిల్పా చక్రపాణిరెడ్డిని నడిరోడ్డులో వదిలేస్తే టీడీపీ ఆదరించి అక్కున చేర్చుకుంది. ప్రజాసేవ చేస్తానంటే జిల్లా పార్టీ అధ్యక్ష పదవితో పాటు ఎమ్మెల్సీ పదవిని కూడా ఇచ్చాం. ఆదరించిన పార్టీని మోసం చేసి నడిరోడ్డున వదిలేసిన పార్టీలో చేరి ఉప ఎన్నికలో మీ ముందుకు వస్తున్నారు. ఓటుతో శిల్పా సోదరులకు గుణపాఠం చెప్పాలి. వారు చేసిన ఆకృత్యాలు అందరికీ తెలిసినవే' అన్నారు. ప్రచారంలో బాలకృష్ణతో పాటు మంత్రి అఖిలప్రియ, అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, నాగమౌనికారెడ్డి ఉన్నారు.

ఘనస్వాగతం

వెంకటేశ్వరపురం చేరుకున్న బాలకృష్ణకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రి భూమా అఖిలప్రియ, అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, నాగమౌనికారెడ్డి, శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర దంపతులు తదితరులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. నంద్యాల, గోస్పాడు మండలాల గ్రామాలకు బాలకృష్ణ వస్తున్నారని తెలిసి ముందుగానే గ్రామాలకు జనం చేరుకున్నారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ సెంటర్ లో జరిగి రోడ్‌షోకు పురజనం తరలివచ్చింది. గౌతమిపుత్ర శాతకర్ణి సినిమాలోని డైలాగ్‌ను బాలయ్య చెప్పగానే అభిమానుల ఈలలు, కేరింతలు వేశారు.

ఆకట్టుకున్న బంగి అనంతయ్య ప్రదర్శన

బాలకృష్ణకు కర్నూలు నగర మాజీ మేయర్ బంగి అనంతయ్య తనదైన శైలితో స్వాతగం పలికారు. వెంకటేశ్వరపురం వద్ద అనంతయ్య ఎన్టీఆర్ వేషధారణలో భారీ టీడీపీ జెండాలతో బాలయ్యను ఆకట్టుకున్నారు.

నిద్ర నటించే వారిని లేపలేం

● జిల్లాలో అభివృద్ధిపై జగన్ విమర్శలు హాస్యాస్పదం
● వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



విలేఖరులతో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి


నంద్యాల: 'నిద్రపోయే వారిని లేపొచ్చు.. నిద్ర నటించేవారిని లేపలేం... వైసీపీ అధ్యక్షుడు జగన్ పరిస్థితి కూడా ఇదే.. కర్నూలు జిల్లాలో అభివృద్ధి జరగలేదనడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం' అని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో అనామకులు రాసిచ్చినదాన్ని చదవడమే జగన్ పని అని ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లాకు 2014 ఆగస్టు 15న చంద్రబాబు ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేరాయో జగన్ నేరుగా వెళ్ళి పరిశీలించుకోవచ్చని సూచించారు. దేశంలోనే మొట్టమొదటి, 1000 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన అతిపెద్ద సోలార్ విద్యుత్ కేంద్రం పూర్తైందన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభమయ్యాయని, డీఆర్‌డీవో పరిశీలన కేంద్రానికి 3500 ఎకరాలు ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, తంగడంచెలో జైన్ సంస్థ ఏర్పాటు చేసే ఫుడ్ పార్క్ 800 ఎకరాలకు ఇచ్చిన సంగతి జగన్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. వాస్తవ దృష్టితో జగన్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని పరిశీలించాలని సోమిరెడ్డి హితవు పలికారు.

భూమా బిడ్డలకు ప్రజలు అండగా ఉన్నారు..

భూమా బిడ్డలకు ప్రజలు అండగా ఉన్నారనే విషయం బాలకృష్ణ ఎన్నికల ప్రచారంలో మరోసారి నిరూపితమైందని సోమిరెడ్డి అన్నారు. బాలకృష్ణ పర్యటన సూపర్ సక్సెస్ అయిందన్నారు. జగన్, రోజాలాంటి వాళ్లు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతుండటం ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



చింతకుంట్లలో అభిమానులు, ప్రజలకు అభివాదం చేస్తున్న బాలకృష్ణ




అభిమాన నాయకుడు బాలయ్యను చూసేందుకు తాపత్రయం..



బాలయ్యను కలిసినవేళ అభిమాని ఆనందం..



హాయ్ బాలయ్యా.. బస్సులో నుంచే పలకరిస్తున్న అభిమానులు



బాలకృష్ణను తన పిల్లలకు చూపిస్తున్న తల్లి




అభివాదం చేస్తూ.. చిత్రంలో బ్రహ్మానందరెడ్డి, మంత్రి అఖిల, మౌనిక


బాలయ్యతో వేణుమాధవ్ మిమిక్రీ..


దీబగుంట్లలో బాలయ్య ప్రచారం


కానాలపల్లిలో బాలయ్యపై చిన్నారుల పూల వర్షం


దీబగుంట్లలో మాట్లాడుతున్న బాలకృష్ణ


టీడీపీ జెండాతో కర్నూలు మాజీ మేయర్ బంగి అనంతయ్య

నంద్యాలలో ద్వితీయ శ్రేణి నాయకులపై అభ్యర్థుల ప్రత్యేక నిఘా

హాలో.. ఎక్కడున్నావ్..!



ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఓ మోస్తరు నాయకుడు ఉన్నాడు. ఆయనకు తన సామాజికవర్గంలో కాస్త పట్టు ఉంది. ఓ వంద ఓటర్లను పోలింగ్ కేంద్రం దాకా తీసకపోయి తాను చెప్పిన పార్టీకి ఓట్లు వేయించగలడు. తన పార్టీ కీలక నాయకుడు ఫోన్ చేశాడు. స్పందన లేదు. మీరు డయల్ చేస్తున్న నంబర్ స్విచ్ఆఫ్‌లో ఉందని సమాధానం.. మళ్లీ మళ్లీ అదే సమాధానం. దీంతో ఆ నాయకుడికి ఠారెత్తిపోయింది. బోలెడు టెన్షన్ పడిపోయాడు. 'ఏరా.. వాడెక్కడికెళ్లాడు..?' అని తన పక్క నున్న నాయకులతో మండిపడ్డాడు. ఇలా రెండు గంటలు గడిచింది. ఆ తర్వాత నింపాదిగా ఆ ద్వితీయశ్రేణి నాయకుడే ఫోన్ చేసి 'ఏందన్నా..! వందకు పైగా మిస్డ్ కాల్స్ పడ్డాయ్.. ఏదైనా అర్జంటు పనుందా..?' అని అడిగాడు. అప్పటికిగాని ఆ నాయ కుడు కుదుటపడలేదు. ఊపిరి పీల్చుకోలేదు. 'ఆ ఏం లేదులే.. ఎక్కడున్నావ్..! సాయంత్రం ఇంటి దగ్గరికి వచ్చిపో..' అంటూ ఫోన్ పెట్టేశాడు. దీన్ని ద్వితీయశ్రేణి నాయకులకు పెరిగిన ప్రాధా న్యత అందామా? లేక వారిపై ఆయా పార్టీల కీలక నాయకుల నిఘా అందామా? నంద్యాల ఉప ఎన్నికలో ఇలాంటి ఆశ్చర్యాలెన్నో.

ఇలా నంద్యాల ఉప ఎన్నికల్లో ద్వితీయశ్రేణి నాయకుల ప్రాధాన్యత పెరిగింది. ఓ వంద, పాతిక ఓట్లు ఉన్నాయంటే ఆ నాయకుడి క్రేజే వేరు. వారు తమ నుంచి చేజారిపోకుండా ఆయా పార్టీల అభ్యర్థులు, ముఖ్య నాయకులు పడే అవస్థలెన్నో. ఉదయం లేవగానే అభ్యర్థులు, వారి తరఫున ప్రధాన నాయకులు వార్డులు, గ్రామస్థాయి నాయకులకు ఫోన్ చేసి ఎక్కడున్నారో తెలుసుకుంటున్నారు. ఆ రోజు పనులు, ప్రచార వివరాలు తెలియజేస్తున్నారు. ఏ వార్డు స్థాయి నాయకుడి ఫోన్ పని చేయక పోయినా పది నిముషాల్లో ఇంటి ముందుకు అభ్యర్థి లేదా పార్టీ ముఖ్య నాయకుడి కారు వెళుతోంది. ప్రతి పార్టీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పోలింగ్ దగ్గర పడే కొద్ది ద్వితీయశ్రేణి నాయకులు, పోలింగ్ కేంద్రం స్థాయి నాయకులు, ఏజెంట్లుగా ఉండగల కీలక కార్యకర్తల కోర్కెలను అభ్యర్థులు తీరుస్తున్నారు. వారికి ఎదుటి పార్టీ అభ్యర్థి వల వేయకుండా కాపాడుకుంటున్నారు.

- ఓ గంట సెల్ ఫోన్ పని చేయకపోతే టెన్షన్
- అనుచరులను ఇంటికి పంపి నిర్ధారించుకుంటున్న వైనం
- ఎర వేస్తున్న ప్రత్యర్థులు
- పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ వీధి నాయకులకు పెరుగుతున్న డిమాండ్


వారి పాత్ర కీలకం

పోటీలో ఉన్న అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసే సత్తా వార్డు గ్రామస్థాయి నాయకులకు ఉంది. అనుక్షణం ప్రజలకు వారే అందుబాటులో ఉంటారు. వారు చెప్పిందే జనం వింటారు. పోలింగ్ రోజు దొంగ ఓట్లు పడకుండా నిరోధించేది కూడా ద్వితీయశ్రేణి నాయకులు, ఏజెంట్లే. వారు ఏమాత్రం చేజారినా ఫలితం తారుమారవుతుందని అభ్యర్థులకు తెలుసు. నంద్యాల ఉప ఎన్నికకు 235 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి అభ్యర్థి తరఫున ఇద్దరు ఏజెంట్లు అవసరం. ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకు వచ్చేందుకు ఎంత తక్కువ కాదన్నా ఐదారుగురు అవసరం. పోలింగ్ కేంద్రాలకు వస్తున్న ఓటర్లను అక్కడిక్కడే ఆకట్టుకునేందుకు పోలింగ్ కేంద్రానికి కొంత దూరంలో పార్టీ గుర్తు చూపించే కార్యకర్తలు కీలకం. ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున పది మంది కీలక కార్యకర్తలు కావాలి. ఒక్కో అభ్యర్థికి 3500 మంది ఏజెంట్లు, కార్యకర్తలు అవసరం ఉంటుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు వారిని సిద్ధం చేసుకుంటున్నారు. ఎవరెవరు ఏజెంట్లుగా పోలింగ్ కేంద్రాల్లో ఉంటున్నారో జాబితా తయారు చేసుకున్నా ప్రత్యర్థులు వారికి గాలం వేసే అవకాశం ఉండటంతో పేర్లు బయటపెట్టకుండా జాగ్రత్త పడుతున్నారు.

ఆ నాయకులకు ఎంతో డిమాండ్

ఉప ఎన్నికను ఇరు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గెలుపోటములకు ప్రతి ఓటు ఎంతో కీలకం. వార్డు, గ్రామాల్లో పట్టు ఉన్న ద్వితీయశ్రేణి నేతలకు డిమాండ్ పెరిగింది. పార్టీ కోసం పక్కాగా పని చేస్తున్న వారు సరేసరి.. కాస్త అటుఇటుగా నాయకులకు భారీ మొత్తంలో ఎర వేస్తున్నారు. ఇప్పటికే ఓ ప్రధాన పార్టీ నాయకుడు తన వద్ద ఉండే ద్వితీయశ్రేణి నాయకులు, ప్రజాప్రతినిధులు చేజారకుండా ఒక్కొక్కరికి పాతిక లక్షలు అందజేసినట్లు విశ్వసనీయ సమాచారం. గోస్పాడు మండలంలో ప్రధానంగా రెండు, మూడు కీలక గ్రామాల్లో పట్టున్న నాయకుడికి భారీ మొత్తంలోనే నగదు అందిందని తెలుస్తోంది. సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే ఓ నాయకుడు పోటీ చేసేందుకు తహతహలాడారు. పోటీ నుంచి విరమింపజేసి మద్దతు పలికేందుకు చర్చలు జరిపితే రాష్ట్రస్థాయి పదవినే ఆశించినట్లు తెలుస్తోంది. ఇలా ఓ పక్క వారి కోర్కెలను తీరుస్తూ తమ నుంచి పక్కకు వెళ్లకుండా పక్కా నిఘా ఉం చారు. ఈనెల 23వ తేదీ వరకు వీరికి డిమాం డ్. ఆ తర్వాత పట్టించుకునే వారే ఉండరని ఓ నాయకుడు సెలవివ్వడం గమనార్హం.

సామాజిక వర్గాల నేతలకు ఎర



గ్రామ, వార్డు ద్వితీయశ్రేణి నాయకులకే కాదు ఆయా సామాజిక వర్గాల నాయకులకు ఎర వేస్తున్నారు. వారు చెప్పిన పనులను చేస్తూ తమకు అనుకూలంగా ప్రచారం చేయించుకుంటున్నారు. గోస్పాడు మండలంలో మొన్నటి దాకా ఓ పార్టీకి అనుకూలంగా ఉన్న సామాజికవర్గ నాయకుడికి మరో పార్టీ రాత్రికి రాత్రి గాలం వేసింది. తమ సామాజిక వర్గానికి ఫలానా పని కావాలని అడిగితే తక్షణమే ఆ పని చేసి పెట్టారు. అంతే కాకుండా ఆ నాయకుడి ఖర్చులకు కూడా కాస్తో కూస్తో డబ్బు సర్దినట్లు సమాచారం. నంద్యాల మండల పరిధిలో ఇలాంటి సంఘటనలు ఉన్నాయి. పట్టణంలో పోటాపోటీగా ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ సామాజికవర్గాల నాయకులకు గాలం వేస్తూ రాజువయ్యా.. మహరాజువయ్యా .! అంటూ పార్టీలు చేరదీస్తున్నాయి.



అభిమానానికి వయసేమిటి?


భూమా అభిమాని బజారయ్య

నంద్యాల రూరల్: అభిమానించే వారి కోసం ఎంత దూరమైన వెళ్లి పలకరించి రావడంలో ఉన్న ఆనందం ఇంకెందులోనూ లేదంటారు బజారయ్య. ఇంతకూ ఈ బజారయ్య ఎవరనుకుంటున్నారా? దివంగత భూమా నాగిరెడ్డి కుటుంబానికి వీరాభిమాని. కర్నూలు జిల్లా గోనేగండ్ల ప్రాంతానికి చెందిన ఇతను ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే భూమా వీరశేఖరరెడ్డి కాలం నుంచి భూమా కుటుంబంపట్ల వీరాభిమానంతో ఉన్నారు. ప్రతి ఎన్నికకూ 190 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చి ఆ ఎన్నికల్లో భూమా వారి గెలుపు కోసం కృషి చేస్తారు. బజారయ్య ఈసారి కూడా మంగళవారం నంద్యాల టీడీపీ కార్యాలయానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి ఆయన పలకరించగా తాను భూమా కుటుంబం అభిమానినని, ఈ ఉప ఎన్నికలో బ్రహ్మానందరెడ్డి గెలవాలని కోరుకుంటున్నానని తెలిపారు.


జిల్లెల్లలో బాలయ్య వాహనం చుట్టూ జనం


మన సీమను మరువొద్దు.. బైరెడ్డి ప్రచారం


కాంగ్రెస్ తరఫున మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి..


బాలయ్యతో నటుడు వేణుమాధవ్ అభివాదం


బాలకృష్ణను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న అభిమానులు


టీడీపీకే మీ ఓటు.. మాట్లాడుతున్న బాలకృష్ణ


దీబగుంట్లలో మాట్లాడుతున్న బ్రహ్మానందరెడ్డి


జిల్లెల్లలో అంబేద్కర్‌కు నివాళి..


భారీ పూలమాలతో అభిమానులు


కేరింతలు కొడుతున్న అభిమానులు

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఉహురు కెన్యాట్టా బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమో కెన్యాట్టా డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపి)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా

10. 2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్తేకర్, మౌలావర్డి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ


15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్దనపుర కొట్టె(శ్రీలంక)
సి) నేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. 'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చౌబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?
ఎ) ఎన్.కె.జెమిసిన్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌ఫౌ' ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. 'దీనదయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సాం సి) హర్యానా డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింహ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్‌ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న 'హార్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బీకనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యానా)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్లో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

1) సి	7) బి	13) డి	21) బి	29) డి	37) డి		
2) బి	8) డి	14) డి	22) ఎ	30) సి	38) డి		
3) ఎ	9) సి	15) డి	23) ఎ	31) డి	39) ఎ		
4) డి	10) డి	16) బి	24) సి	32) సి	40) ఎ		
5) ఎ	11) ఎ	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ		
6) బి	12) బి	18) డి	26) బి	34) బి	42) సి		
		19) డి	27) బి	35) సి	43) డి		
		20) సి	28) ఎ	36) బి	44) డి		

Jobs ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు



18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గె
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

బోరు బావులు మూసి వేయించండి: ఎంపీడీవో

రుద్రవరం: పనికిరాని బోరుబావులను మూసి వేయించాలని ఎంపీడీవో నీరజ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సత్యనారాయణ నుంచి ఉత్తర్వులు అందాయని తెలిపారు. రహదారుల సమీపంలో, గ్రామాల్లో పనికి రాని బోరుబావులు ఉండి అవి ప్రమాదకరంగా ఉంటే వెంటనే పూడ్చి వేయాలని కార్యదర్శులను ఆదేశించారు. బోరుబావులు ప్రమాదకరమని రైతులకు వివరించి మూసివేయించాలని సూచించారు.

వైభవంగా అభయాంజనేయ శాంతిహోమం


శాంతి హోమం చేస్తున్న పండితులు

చాగలమర్రి: పెద్దబోదనం గ్రామ సమీపంలోని అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా బుధవారం వేద పండితులు శివకుమార్, శ్రీనివాసుశర్మ ఆధ్వర్యంలో శాంతిహోమం వైభవంగా నిర్వహించారు. దంపతులతో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. నవగ్రహ హోమం, దీక్షాహోమం, క్షీరాభిషేకం, ధ్యానాదివాసం, పుష్పాదివాసం చేశారు. విగ్రహాలు, ధ్వజస్తంభాన్ని ఊరేగించారు. ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జయరాముడు, విగ్రహ దాత ప్రసాద్‌రెడ్డి, విశ్రాంత ఎంఈవో నర్సిరెడ్డి, బీసీ సంఘ నాయకులు రామతీర్థం, పీరయ్య, కృష్ణయ్య, మహిళలు పాల్గొన్నారు.

'పరీక్షను పకడ్బందీగా నిర్వహించండి'

ఉయ్యాలవాడ: వయోజనులకు ఈనెల 20న నిర్వహించే ఎన్ఐవోఎస్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో మహేష్‌కుమార్ సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లకు సూచించారు. బుధవారం గ్రామ కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 350 మంది ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా నూతన అక్షరాస్యులకు 3, 4, 5 తరగతుల సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

మండలంలోని సాక్షరభారత్ కేంద్రాల్లో ఈనెల 20వ తేదిన ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సద్గుణబాయి తెలిపారు. ఎన్ఐవోఎస్ పరీక్షా పత్రాలు, హాల్‌టికెట్లను సాక్షరభారత్ సమన్వయకర్తలకు మండల పరిషత్ కార్యాలయంలో ఆమె బుధవారం పంపిణీ చేశారు. 260 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో మహబూబ్‌బాషా, ఎంపీపీ బాలజోజమ్మ, సాక్షరభారత్ మండల సమన్వయకర్త అబ్దుల్‌కరీమ్, పంచాయతీ కార్యదర్శులు మారుతీ ప్రసాదు, మహేశ్వరి పాల్గొన్నారు.

ఫారం పాండ్స్ తవ్వించండి: ఎంపీడీవో

రుద్రవరం: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద పంట పొలాల్లో ఫారం ఫండ్‌లను తవ్వించాలని ఎంపీడీవో నీరజ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి పథకం టీఏలు, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఫారం పాండ్స్ తవ్వించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి కూలీల వేతనం రూ.116 నుంచి రూ.197కు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఉపాధి కూలీల ఆధార్‌కార్డులను లింకప్ చేయాలని సూచించారు. ఉపాధి కూలీల నుంచి సెల్‌ఫోన్ నెంబర్లను సేకరించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో వెంకటేశ్వర్లు, టీఏ రవిశేఖర్‌రెడ్డి, కోర్నెలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

'లింగాకర్షణ బుట్టలతో కీటకాల నియంత్రణ'


లింగాకర్షణ బుట్టల పరిశీలన

ఉయ్యాలవాడ: లింగాకర్షణ బుట్టల ద్వారా పత్తి పంటను ఆశించే రెక్కల పురుగులు, గులాబిరంగు పురుగులను నియంత్రించవచ్చని వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం రూపనగుడిలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ గులాబి రంగు పురుగు ఉద్రిక్తిని తగ్గించేందుకు ఎకరాకు 20 చొప్పున లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. లింగాకర్షణ ద్వారా మగ రెక్కల పురుగులు బుట్టలో పడతాయని తెలిపారు. తద్వారా పురుగుల బెడద తగ్గుతుందన్నారు. తామర పురుగు, పచ్చ, తెల్ల పురుగుల నివారణకు అసిటోమిప్రిడ్‌ను ఒక లీటర్ నీటిలో 0.3 గ్రాములు లేదా పిట్రోమిల్ ఒక లీటర్ నీటిలో 2 ఎంఎల్ చొప్పున కలిపి పత్తి మొక్కలపై పిచికారి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవో శివ, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె


ఆళ్లగడ్డలో తపాలా యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె


ఉయ్యాలవాడలో..

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని తపాలశాఖలో పని చేస్తున్న తపాలా యూనియన్ ఆధ్వర్యంలో గ్రామీణ డక్ సేవాక్స్ నిరవధిక సమ్మెను బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన తపాల కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా చేశారు. గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, జయరాముడు మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ రిపోర్ట్ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీడీఎస్‌లకు 8 గంటల పనిగంటలు కల్పించి రెగ్యులరైజ్ చేయాలని, జీడీఎస్‌లకు క్యాట్ తీర్పులు, న్యూఢిల్లీ మద్రాసు బెంచి తీర్పు అమలు చేసి పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఉయ్యాలవాడలో..

గ్రామాల్లో తపాల కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న జీడీఎస్‌ల డిమాండ్‌లు అమలు చేయాలని బుధవారం స్థానిక తపాల కార్యాలయం వద్ద జీడీఎస్‌లు నిరవధిక సమ్మె చేశారు. జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి క్రమబద్ధీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెను ఈనెల 30 వరకు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, శంకరయ్య, రమణ, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణ పవిత్రోత్సవం

చాగలమర్రి: మండల కేంద్రంలోని శివరామానంద ఆశ్రమంలో బుధవారం శ్రీ కృష్ణ జయం తి ముగింపు వేడుకల సందర్భంగా పవిత్రోత్సవాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. గీతా పారాయణం చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శ్రీ కృష్ణుడి విశిష్టత గురించి తెలియజేశారు. అనంతరం ప్రత్యేక హారతులు ఇచ్చి మహిళలు మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కనకమ్మ, శివయ్య, విజయభాస్కర్‌రెడ్డి, శివరామప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

ఆళ్లగడ్డ: పట్టణంలోని ఐడీఎస్ పాఠశాలలో ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. నైపుణ్యం అభివృద్ధి, సమాచార వ్యవస్థలో గల మెళకువలపై కేరళకు చెందిన ఆస్కార్ రఫె ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే విధానం, ముఖ్యంగా విద్యార్థి సంఘాల ఎన్నికల విధి విధానాల గురించి వివరించారు. అవగాహన సదస్సులో భాగంగా ఎన్నికల్లో ఓటింగ్‌కు ఉపయోగించే ఈవీఎంల పనితీరును వివరించారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ సురేంద్ర నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్ సూచన మేరకు నిర్వహించామని చినట్లు ప్రిన్సిపాల్ వెంకటయ్య తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సులభ పద్ధతిలో బోధించాలి

● ఎంఈవో మహబూబ్‌బాషా

శిరివెళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సులభ పద్ధతుల్లో విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి మహబూబ్‌బాషా ఉపాధ్యాయులకు సూచించారు. వీరారెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసనం, సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్య ఖర్చులకు సాయం


డబ్బులు అందజేస్తున్న సీఐ దస్తగిరిబాబు

చాగలమర్రి: మండల కేంద్రంలోని నవోదయ పెట్రోలు బంకు సమీపంలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ పుల్లయ్య కుటుంబానికి గ్రామంలోని దాతలు ఇచ్చిన డబ్బులను ఆళ్లగడ్డ సీఐ దస్తగిరిబాబు బుధవారం స్థానిక వైద్యశాలలో అందజేశారు. లక్ష్మయ్య కుమార్తె శార ఇంటిలో ఆడుకుంటుండగా వేడి చేసిన పాల గిన్నెను తగలగా ఆ పాలు శరీరంపై పడి గాయాలయ్యాయి. పుల్లయ్య కుమార్తెకు చికిత్స చేయించేందుకు మీడియా మిత్ర బృందం దాతల సహకారంతో వసూలు చేసిన రూ.30 వేలు నగదును సీఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ మోహన్‌రెడ్డి, వైద్యుడు శాంతజార్జ్, పోలీసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'పాడి పరిశ్రమతో అధిక లాభాలు'


దాణా పంపిణీ చేస్తున్న పశు వైద్యాధికారి

దొర్నిపాడు: రైతులు పాడి పరిశ్రమలతో అధిక లాభాలు పొందవచ్చని పశువైద్యాధికారి కృష్ణకుమార్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల రైతులకు బుధవారం పశువుల దాణా పంపిణీ చేశారు. మండలానికి 50 టన్నులు పశువుల దాన రావాల్సి ఉండగా 41 టన్నుల దాణా వచ్చినట్లు ఆయన తెలిపారు. దొర్నిపాడు, చాకరాజువేముల, అమ్మిరెడ్డి నగర్, రామచంద్రాపురం, బుర్రారెడ్డిపల్లె గ్రామాల రైతులకు 20 టన్నుల పశువుల దాణా పంపిణీ చేశామని తెలిపారు. ఒక్కో రైతుకు 125 కేజీల దాకా అందిస్తామని తెలిపారు. కేజీ రూ.14 ఉండగా రూ.10 సబ్సీడీ పోను కేజీ రూ.4కు అందిస్తామని తెలిపారు. రైతులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, సెల్ నెంబర్ అందించాలని తెలిపారు. ఈ దాణా వల్ల పాల దిగుబడి బాగా ఉంటుందని అన్నారు.

ఆంధ్రజ్యోతి 13
ఆళ్లగడ్డ
కర్నూలు। గురువారం 17 ఆగస్టు 2017
ఆళ్లగడ్డ। రుద్రవరం। చాగలమర్రి। శిరివెళ్ల। ఉయ్యాలవాడ। దొర్నిపాడు

'క్రీడా కోర్టుల ఏర్పాటుకు నిధుల మంజూరు'

చాగలమర్రి: చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల, ముత్యాలపాడు ఎస్సీజీ ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానాలలో క్రీడా కోర్టులు ఏర్పాటు చేసేందుకు రూ.10 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎంఈవో అనూరాధ తెలిపారు. ఈ నిధులతో వాలీబాల్, కబడ్డీ తదితర ఆటలకు వీలుగా మైదానాలను అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరయ్యాయని ఎంఈవో తెలిపారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

కూలిన పురాతన రాతి కట్టడం

● సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పొంచి ఉన్న ప్రమాదం ● ఆందోళనలో భక్తులు

శిరివెళ్ల: సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పురాతన రాతి గోడ బుధవారం ఉదయం కుప్ప కూలింది. నల్లమల అటవీ ప్రాంతంలో మంగళ వారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం ధాటికి పురాతన రాతికట్టడంలోకి నీరు చేర టంతో బండరాళ్లు లోయలోకి పడిపోయాయి. గత నెలలో రాతి కట్టడంలో కొన్ని రాళ్లు జారి పడ టంతో అప్పటి నుంచి కట్టడం కుంగుతూ వచ్చింది. మంగళవారం కురిసిన వర్షం కారణంగా కట్టడం భక్తులు చూస్తుండగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కార్యనిర్వహణాధికారి జనా ర్దన ఈ విషయాన్ని దేవాదాయశాఖ ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లారు.


కూలిన రాతి కట్టడం

ఆలయానికి పొంచి ఉన్న ప్రమాదం

వందల ఏళ్ల చరిత్ర కలిగిన సర్వ లక్ష్మీనరసిం హస్వామి ఆలయాన్ని శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించినట్లు ప్రతీతి. ఆలయాన్ని నిర్మించే సమయంలో పెద్ద పెద్ద బండరాళ్లతో రాతి కట్టడాన్ని నిర్మించారు. పురాతన రాతి కట్టడం దరి దాపుల్లో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు మొదట ధ్వజ స్తంభానికి నమస్కరించి ఆలయంలోకి ప్రవేశించేలా ద్వారాన్ని ఏర్పాటు చేశారు. వర్షం ధాటికి పురాతన రాతి కట్టడం కూలి పోవటంతో ఆలయా నికి ప్రమాదం పొంచి ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం



రాతి కట్టడాన్ని పునరుద్ధరించేందుకు దేవాదాయశాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పరిశీలించి రూ.10 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కట్టుదిట్టంగా గోడను నిర్మించేందుకు జూన్ నెలలో రూ.10 లక్షలకు టెక్నికల్ అనుమతులు లభించాయి. అయితే అడ్మిని స్ట్రేషన్ అనుమతులు లభించక పోవటంతో ఫైలును తిరుపతిలోని రీజినల్ జాయింట్ కమిషనర్ కార్యాలయానికి గత నెలలో పంపించాం. అయితే ఇంతలోపే కూలిపోయింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం.
- జనార్దన, ఆలయ ఈవో

'నీటి సమస్య పరిష్కారానికి చర్యలు'



బోరును ప్రారంభిస్తున్న అధికారులు

చాగలమర్రి: మండలంలోని పెద్దబోదనం ఉన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు ఈఈపీఆర్డీ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్దారెడ్డి తెలిపారు. తాగునీటి కోసం విద్యా ర్థుల ఇక్కట్లు అన్న శీర్షికతో ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితం కావ టంతో వారు స్పందించారు. బోరు వేయడానికి చర్య లు తీసుకుంటున్నామన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో బోరు వేయిస్తున్నట్లు తెలిపారు. వీటి కోసం రూ.60 వేలు నిధులు కేటాయించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చిన్నబ్బి తదితరులు పాల్గొన్నారు.

'మీజిల్స్, రుబెల్లా నిర్మూలనే లక్ష్యం'

చాగలమర్రి: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని వైద్యుడు మల్లికార్జునరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఎమ్మార్ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులు సోకకుండా వాటి ప్రభావంగుర్తించి రెండింటికి కలిపి ఒకే మందును వేస్తున్నామని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సమస్యల పరిష్కారానికి కృషి

ఇంద్రాణి, తహసీల్దార్



శిరివెళ్ల: మండలంలోని రైతులు ఎదుర్కొం టున్న రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ ఇంద్రాణి తెలిపారు. రైతుల నుంచి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సంబం ధిత వీఆర్వోల ద్వారా వాటిని పరిష్కరిస్తు న్నట్లు ఆమె తెలిపారు. రైతుల భూముల వివరాలు, ఆన్‌లైన్ నమోదు, విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాల మంజూరు, పొలాల కొలతలు, ఆధార్ ఫీడింగ్ తదితర వాటిని వేగవంతంగా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన మరిన్ని వివరాలు..

ప్ర: మీ ఇంటికి మీ భూమి ద్వారా ఎన్ని అర్జీలు వచ్చాయి?
జ: 243 అర్జీలు వచ్చాయి.
ప్ర: మీరు బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ-పాసు పుస్తకాలుమంజూరు చేశారా?
జ: 30 ఈ-పాసు పుస్తకాలు మంజూరు చేశాం.
ప్ర: గ్రామాల్లో వీఆర్వోల పనితీరు ఎలా ఉంది?
జ: వీఆర్వోలు గ్రామాల్లోని రైతులకు అందుబాటులో ఉండేలా చూస్తున్నాం. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటున్నాం.
ప్ర: రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారా?
జ: ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ దుకాణాల్లో బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నాం. చక్కెర, కిరోసిన్ పంపిణీ చేయడం లేదు.
ప్ర: విద్యార్థులకు ధ్రువీకరణపత్రాల మంజూరులో జాప్యం కలుగుతోందా?
జ: మీ సేవలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల వివరాలను పరిశీలించి త్వరితగతిన జారీ చేస్తున్నాం.
ప్ర: సర్వేయర్ పనితీరుపై రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి కదా?
జ: భూముల కొలతల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రైతులకు సకాలంలో కొలతలు వేసేలా చర్యలు తీసుకుంటాం.

'ప్రశాంతంగా జరుపుకోవాలి'

చాగలమర్రి: ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ సీఐ దస్తగిరి బాబు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల పెద్దలు, సర్పంచులచే సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా సజావుగా జరుపుకోవాలని సూచించారు. కులమతాలకు అతీతంగా కలిసి మెలసి ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వినాయక మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ప్రకృతి, వాతావరణం కాలుష్యం కాకుండా మట్టితో విగ్రహాలను తయారు చేసుకోవాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసేవారు మీ సేవలో చలాన చెల్లించి అనుమతి పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మోహన్‌రెడ్డి, హమాలి యూనియన్ అధ్యక్షుడు గుత్తి నరసింహులు, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌బాషా, ఉప సర్పంచ్ అబ్దుల్లాబాషా, వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి'



విద్యార్థికి నగదు అందజేస్తున్న దాత నాగరాజు

చాగలమర్రి: విద్యార్థులకు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని టీడీపీ నాయకుడు రామగురివిరెడ్డి ఆకాంక్షించారు. పాఠశాలలో బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మహబూబ్‌బాషాకు రూ.3 వేలు, శివశంకర్‌నాయక్, దివ్యలకు రూ.2 వేలు నగదును పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నాగరాజు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయుడు వేణుగోపాల్ విద్యార్థిని దివ్యకు రూ.1000, గణిత ఉపాధ్యాయుడు రవీంద్రారెడ్డి అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.1000 నగదును అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నరసింహుడు, సీనియర్ ఉపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు: డా. తులసీరాణి

రుద్రవరం: ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని వైద్యురాలు తులసీరాణి సూచించారు. మహిళలకు బుధవారం వైద్య పరీక్షలు చేశారు. ఆమె మాట్లాడుతూ అనారోగ్యంగా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు చేయటంతో జనని సురక్ష పథకం కింద ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు.


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు తులసీరాణి

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	లై
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	60
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	30
బీన్స్	50
కాకరకాయలు	30
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	60
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	50
చిక్కుడు కాయలు	40
అల్లం	80

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉల్లి వ్యాపారుల ఆందోళన



యార్డులో నిలిచిపోయిన ఉల్లి విక్రయాలు

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు మార్కెట్‌యార్డులో ఉల్లిని తాము మాత్రమే కొనాలని ప్రభుత్వం కొనుగోలు చేస్తే తమకు ఇబ్బందులు వస్తాయని వ్యాపారులు బుధవారం మార్కెటింగ్ శాఖ ఏడీఎం సత్యనారాయణ చౌదరి, కార్యదర్శి శివరామకృష్ణశాస్త్రితో వాగ్వాదానికి దిగారు. దీంతో కొద్దిసేపు విక్రయాలు నిలిచిపోయాయి. తాము ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేందుకు ఆయా ప్రాంతాల వ్యాపారులతో ఒప్పందం కుదుర్చుకున్నామని, యార్డుకు వచ్చిన సరుకంతా మీరే కొంటే తాము ఎక్కడికి వెళ్లి కొనాలని వారు అధికారులను మొరపెట్టుకున్నారు. ఏడీఎం సత్యనారాయణ, కార్యదర్శి శివరామకృష్ణ శాస్త్రి, వ్యాపారులను శాంతింపజేశారు. ప్రభుత్వం వివిధ జిల్లాల్లో ఉల్లి ధర ఎక్కువై ప్రజలు పడుతున్న ఆందోళనను పరిగణలోకి తీసుకుందని స్పష్టం చేశారు. కర్నూలు యార్డులో రైతుల నుంచి తక్కువ ధరకు ఉల్లిని కొని ఇతర జిల్లాల్లో రైతుబజార్ల ద్వారా ప్రజలకు అందిస్తోందని వారు వివరించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకోవాలని ఏడీఎం సత్యనారాయణ చౌదరి వ్యాపారులకు సూచించడంతో వారు వెనుదిరిగారు.

రేపు పీవోలు, ఏపీవోలకు శిక్షణ

కర్నూలు (కల్చరల్): నంద్యాల శాసన సభ నియోజిక వర్గం ఉప ఎన్నిక సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు (పీవో)లకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవో)లకు రెండో విడత శిక్షణ తరగతులు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో బీఆర్ ఈశ్వర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నగరంలోని టౌన్ మోడల్ పాఠశాలలో ఈ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు.

19న మైక్రో అబ్జర్వర్లకు..

మైక్రో అబ్జర్వర్లకు రెండో విడత శిక్షణ తరగతులు ఈనెల 19న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసినట్లు జడ్పీ సీఈవో పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో ఎన్నికల అబ్జర్వర్లు, కలెక్టర్ పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల విధులకు సంబంధించి పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తారని సీఈవో పేర్కొన్నారు. పీవోలు, ఏపీవోలు, సెక్టోరల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు ఆయా తేదీల్లో శిక్షణకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు. శిక్షణకు గైర్హాజరైన వారిపై ఎన్నికల నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

నేడు కుర్షిద్ అహ్మద్ సయ్యద్ రాక

కర్నూలు(రాజ్‌విహార్): అధికార, విపక్ష పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జాతీయ చైర్మన్ (ఏఐసీసీ, ఢిల్లీ) కుర్షిద్ అహ్మద్ సయ్యద్ గురువారం రానున్నట్లు ఏపీ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ అహ్మద్ అలీఖాన్ బుధవారం తెలిపారు. గురువారం మధ్యాహ్నం కర్నూలుకు చేరుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం ముగించుకొని సాయంత్రం నంద్యాలకు చేరుకుంటారన్నారు. ఆయన రాకకు మైనారిటీలు, కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(క్వింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	106	3239	4710
పొద్దుతిరుగుడు	18	2688	2688
ఆముదం	14	4051	4074
ఉల్లి	3756	990	2170
కందులు	3	4100	4100
మొక్కజొన్న	6	1230	1230

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	444	3537	5608
వేరుశనగ	253	3070	4679
ఆముదం	9	4041	4081

ముస్లిం మైనార్టీలు ఉన్నత విద్య చదవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరా సుల్తానా



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరా సుల్తానా

కర్నూలు(ఎడ్యుకేషన్): ముస్లిం మైనార్టీలు ఉన్నత విద్య చదివి ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, కలెక్టర్లుగా స్థిరపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరా సుల్తానా సూచించారు. ఎస్‌ఎఫ్‌టీ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం బళ్ళారి చౌరస్తా సమీపంలోని సూరజ్ గ్రాండ్ హోటల్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఈవో తాహేరాసుల్తానా మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యకు పేదరికం అడ్డు కారాదన్నారు. ప్రతి ముస్లిం తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. కేడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జుబేదా బేగం, ఆర్‌ఐవో వై.పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్ఎస్‌టీ డైరెక్టర్ ఆజ నేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీ విద్యాసంస్థల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎస్ఎఫ్‌టీ ట్రైనింగ్ సెంటర్ అధ్యక్షుడు సయ్యద్ ఫైజున్నీసా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఎదురయ్యే ఆటంకాలను అధిగమించేందుకు అవసరమయ్యే పథకాలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎండీ నయామ్‌తుల్లా, సుల్తానా, డాక్టర్ బీ.పంపు ద్దీన్, ఏ.వీ రమణయ్య, డాక్టర్ బీ.పరిమళ, ఇక్బాల్, ఆర్.మాధురి, సర్దార్ బాషా, మదన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'కర్నూలు నుంచి 10 జిల్లాలకు ఉల్లి సరఫరా'

కర్నూలు(అగ్రికల్చర్): ఉల్లి సెగ ప్రభుత్వానికి సోకింది. కిలో ఉల్లిని వివిధ జిల్లాల్లో వ్యాపారులు రూ. 40లకు పైగా విక్రయిస్తుండటంతో ప్రజలు పెడుతున్న గగ్గోలును ప్రభుత్వం గుర్తించింది. మార్కెటింగ్ శాఖ అధికారులను రంగంలోకి దింపింది. బుధవారం 1000 క్వింటాళ్ల ఉల్లిని రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సరఫరా చేశారు. ఆ జిల్లాల్లోని మార్కెటింగ్ శాఖ అధికారులు రైతు బజార్ల ద్వారా కిలో ఉల్లిని రూ. 20లకు వినియోగదారులకు విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నారని కార్యదర్శి శివరామకృష్ణ శాస్త్రి తెలిపారు. రైతుకు మద్దతు ధర, వినియోగదారులకు భారం కాకుండా ఉల్లిని తామే కొని గుంటూరు, విజయవాడ, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర 10 జిల్లాలకు సరఫరా చేస్తున్నామని ఏడీఎం సత్యనారాయణచౌదరి తెలిపారు.

యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ అమలుకు కమిటీ

కర్నూలు(ఎడ్యుకేషన్): రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా సాధించుకున్న ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు కోసం జీవో ఇచ్చిన జీవోలను అమలు చేసేందుకు వీలుగా పాఠశాల విద్యాశాఖ కమిషనర్, డైరెక్టర్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వి.కరుణానిధి మూర్తి భార్గవ రామయ్య, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరాలోగా స్కూల్ అసిస్టెంట్లుగా, ప్రధానోపాధ్యాయులకు, ఎంఈవో, జూనియర్ లెక్చరర్లకు డైట్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించేందుకు వీలుకల్పించారన్నారు.

ఇది పీఆర్‌టీయూ ఎంఎల్‌సీ గాదె శ్రీనివాసులనాయుడు కృషి వల్లే సాధ్యమైందని వారు తెలిపారు.

20న సాహిత్య సమావేశం

కర్నూలు (కల్చరల్): జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, దివంగత పండిత హీరాలాల్‌పై తొలి స్మారకోపన్యాసం, తొలి స్మారక పురస్కార ప్రదానం ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు జిల్లా తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గన్నమరాజు సాయిబాబా తెలిపారు. స్థానిక మద్దూర్‌నగర్‌లోని పింగళి సూరన తెలుగు తోటలో ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, రచయిత వాడ్రేవు చినవీరభద్రుడు హాజరై పండిత హీరాలాల్ స్మారకోపన్యాసం చేస్తారని ఆయన పేర్కొన్నారు. భాషా పండితుడు, రచయిత పుల్లా రామాంజినేయులుకు హీరాలాల్ స్మారక పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో ప్రముఖ న్యాయవాది ఎండీపై రామ్మూర్తి, సాహితీవేత్తలు చంద్రశేఖర కల్కూర, జేఎస్‌ఆర్‌కే శర్మ, కేజీ గంగాధరరెడ్డి, పత్తి ఓబులయ్యతోపాటు సాహితీవేత్తలు హాజరవుతారని సాయిబాబా తెలిపారు.

కర్నూలు సినిమాగైడ్



ఆనంద్ సినీ కాంప్లెక్స్: నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, గౌతమ్‌నంద, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, లై, ఫిదా, **భరత్ కాంప్లెక్స్:** లై, వాసుకి, దర్శకుడు **విక్టరీ:** బాహుబలి 2.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.



ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.



జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

దారి కనుక్కోండి



కురిసింది వాన

జిల్లాలో మంగళవారం రాత్రి, బుధవారం 25 మండలాల్లో వర్షం కురిసింది. దీంతో పంటలకు ప్రాణం పోయినట్లయింది. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డోన్, రుద్రవరం, ఆదోని పట్టణాలల్లో భారీ వర్షం కురిసింది. కుంటలు, చెరువుల్లోకి వరదనీరు చేరింది. పంటలు కూడా కళకళలాడుతున్నాయి. పది రోజుల్లో ప్రారంభం కానున్న వినాయక నిమజ్జనానికి కూడా ఇబ్బంది తీరినట్లయిందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. - కర్నూలు(అగ్రికల్చర్)


పంట పొలాల్లో నిల్వ ఉన్న వర్షపు నీరు


కాలువలో నీటి ప్రవాహం


చిన్నయ్యస్వామి చెంచుగూడెం సమీపంలోని చెక్‌డ్యామ్‌లో పొంగి ప్రవహిస్తున్న వర్షపు


ఆదోని పట్టణంలో కురుస్తున్న వర్షం


అబ్బిరెడ్డిపల్లె చెరువులోకి వచ్చిన నీరు

బాలకృష్ణ రోడ్‌షోకు పోటెత్తిన జనం



నంద్యాల: సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎన్నికల ప్రచార రోడ్‌షోకు జనం పోటెత్తారు. బుధవారం ఉదయం నంద్యాల పట్టణ శివారుల్లోని వెంకటేశ్వరపురం నుంచి ప్రారంభమైన బాలకృష్ణ పర్యటన బొమ్మల సత్రం, నూనెపల్లె, కానాల మీదుగా గోస్పాడు మండలంలోని చింతకుంట్ల, జూలేపల్లె, పసురుపాడు, గోస్పాడు, జిల్లెల్ల, దీబగుంట్ల, తదితర గ్రామాల మీదుగా అయ్యలూరు మెట్టకు చేరుకున్నారు. పర్యటన ఆలస్యం కావడంతో రాత్రి 9 గంటల సమయంలో నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి సమీపానికి బాలకృష్ణ కాన్వాయ్ చేరుకుంది. అక్కడ బాలకృష్ణ స్థానిక ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అక్కడి నుంచి ఆర్ఎఫ్ రోడ్డు, ఆర్ఎస్ రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వద్దకు 9.55 గంటలకు చేరుకున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు 10 గంటల వరకు మాత్రమే బహిరంగ ప్రదేశాల్లో మాట్లాడాల్సి ఉంది. దీంతో బాలకృష్ణ ప్రసంగించలేదు. రోడ్‌షో మాత్రమే నిర్వహించారు. సంజీవనగర్, శ్రీనివాససెంటర్, గాంధీచౌక్, కోటా వీధి మీదుగా ఆత్మకూరు బస్టాండ్‌కు 10.20 గంటలకు చేరుకున్నారు. అక్కడి నుంచి లారీ నుంచి దిగి తన కారులో బాలకృష్ణ వెళ్ళిపోయారు. బాలకృష్ణ రోడ్‌షోకు నంద్యాల పట్టణంలో జనం పోటెత్తారు. టీడీపీ శ్రేణులు డ్రమ్ము వాయి ద్యాలు, గజమాలలు, బాణా సంచాలు కాల్చుతూ తరలి వచ్చారు.

19,20న సీఎం చంద్రబాబు రాక

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19, 20 వతేదీల్లో రానున్నట్లు టీడీపీ వర్గాలు వెల్లడించాయి. ఉప ఎన్నికల ప్రచారంలో బాలకృష్ణ రోడ్‌షో సక్సెస్ కావడంతో చంద్రబాబు రాకతో టీడీపీ మరింత పట్టు బిగించే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటన ఖరారు కావడంతో అందుకు తగినట్లుగా స్థానికంగా ఏర్పాట్లు టీడీపీ శ్రేణులు చేస్తున్నాయి. నంద్యాల పట్టణంలోని పలు వార్డుల మీదుగా చంద్రబాబు పర్యటించడంతో పాటు రూరల్ గ్రామాలు, గోస్పాడు మండలంలోని ప లు కీలకమైన గ్రామాల్లో చంద్రబాబు ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

కోట్లకు ఘనంగా నివాళి

కర్నూలు(రాజ్‌విహార్): దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి 98వ జయంతి సందర్భంగా కోట్ల ఘాట్‌లో మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి బుధవారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలందించారన్నారు. నిజాయితీగా పనిచేశారు కనుకనే ప్రజల హృదయాల్లో ఆయన సుస్థిరంగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామం నుంచి ఢిల్లీ స్థాయికి రాజకీయంగా ఎదగడం మామూలు విషయం కాదన్నారు. ఎన్నో పదవులు చేపట్టినా అవినీతి మచ్చ అంటించుకోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో మందికి రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన పెద్దాయన అమరుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, అశోక్‌రత్నం, సర్దార్ బుచ్చిబాబు, ఖలీల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


కోట్ల సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు

సాంబారులో ఎలుక..

- మధ్యాహ్న భోజనం నిర్వాహకుల ఏజెన్సీ తొలగింపు
- హెచ్‌ఎంకు చార్జ్‌మెమో

దేవనకొండ: మండలంలోని పల్లెదొడ్డి గ్రామ ఎంపీపీ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనంలో భాగంగా చేసిన సాంబారులో ఎలుక పడింది. ఈ సమాచారం గ్రామస్థులు ఎంఈవో యోగానందుకు తెలిపా రు. ఆయన పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు రవికు మా ర్‌కు చార్జ్‌మెమో ఇచ్చారు. మధ్యాహ్న భో జన నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహిం చారని వంట ఏజెన్సీని తొలగించారు. కొత్త ఏజెన్సీ ఏర్పాటు చేసేంతవరకు దేవనకొండ హైస్కూల్‌లో వండించి విద్యార్థులకు భోజ నం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయ న తెలిపారు.

కుల, మతాల పేర్లతో ఓట్లు అడగరాదు: కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

నంద్యాల (ఎడ్యుకేషన్): పార్టీల అభ్యర్థులు కుల, మతాల పేర్లతో ఓట్లు అభ్యర్థించరాదని ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారా యణ పేర్కొన్నారు. బుధవారం నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, మైనార్టీ కాలనీల్లో అభ్యర్థులు కులం, మతం ప్రస్తావన లేకుండా ప్రచారం నిర్వహించాలని అన్నారు. నిర్ణయించిన సమయంలోనే ప్రచారం ముగించాలని సూచించారు. పోలింగ్ 23వ తేదీ కాబట్టి ప్రచారాన్ని 21నే ముగించాలని పేర్కొన్నారు. ప్రచారం అనం తరం అభ్యర్థి వినియోగించే వాహనంలో ఐదుగురు మాత్రమే ఉండాలన్నారు.

ఎస్పీ గోపినా థ్‌జెట్టి మాట్లాడుతూ పోలింగ్ రోజున సెంట్ర ల్ పారా బలగాలు ఉంటాయని, స్థానిక సిబ్బందిని కాకుండా స్థానికేతర సిబ్బందిని విధులకు నియమించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో నిర్ణయించిన ఏజెంట్ మాత్రమే పోలింగ్ కేంద్రంలో ఉండాలన్నారు. ఈ కా ర్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రస న్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.55 లక్షల స్వాధీనం

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులు దాడుల పరంపర కొనసాగుతోంది. బుధవారం నంద్యాల మండలం చాబోలు గ్రామంలో డి.బాల ఉసేని అనే వైసీపీ కార్యకర్త ఇంట్లో అధికారులు సోదా చేశారు. ఈ సోదాల్లో రూ.1,55,670 నగదు, వైసీపీ జెండాలు, కండువాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల అదనపు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రాజశేఖర్, తాలుకా ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.


నగదు, జెండాలను స్వాధీనం చేసుకుంటున్న రాజశేఖర్

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు: ఏవో

హాలహర్వి: మండలంలోని రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి షేక్షావలి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చింతకుంట, గూళ్యం గ్రామాల్లో రసాయనిక ఎరువుల దుకాణాలు ఉన్నాయని, అక్కడ రైతులకు ఎమ్మార్పీకే ఎరువులను అందజేయాలన్నారు. బిల్లులు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతులు ఫిర్యాదు చేస్తే వెంటనే వారి లైసెన్స్‌ను రద్దు చేస్తామన్నారు. అదే విధంగా అనుమతులు లేని మందులను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

చె(చి)త్త శుద్ధి ఏదీ?

- తొలగిస్తున్న కొద్ది పేరుకపోతున్న చెత్త
- తొలగని పూడిక, పారని మురుగు
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- మైక్రో ప్యాకెట్ టెండర్‌కు స్పందన కరువు


కాల్వలో పేరుకుపోయిన చెత్త

ఆదోని టౌన్: పట్టణంలో పేరుకపోతున్న చెత్తను తొలగించడంలో చిత్తశుద్ధి లోపించ వడంతో పారిశుధ్య పనులు కుంటుపడ్డాయి. ఏ వీధిలో చూసినా చెత్తకుప్పలు పేరుకపోతున్నాయి. మురుగు కాల్వల్లో పూడికను తొలగించే సిబ్బంది లేకపోవడంతో కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లపైకి మురుగునీరు చేరుకుంటుంది. అనేక ప్రాంతాల్లో కాల్వలు ధ్వంసం కావడంతో మురుగు సక్రమంగా పారే వీలు లేక పారిశుధ్య సమస్యలు పెరుగుతున్నాయి. దీంతో పట్టణంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్షేత్ర స్థాయిలో కమిషనర్ పర్యటన..

మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ పారిశుధ్య సిబ్బందిని వెంట పెట్టుకొని ప్రతి రోజు పట్టణంలో పర్యటిస్తున్నారు. అధికారులు పర్యటించిన ప్రాంతాలలో ఆరోజుకు మాత్రమే పారిశుధ్య పనులు జరుగుతున్నా తిరిగి చెత్త పేరుకుపోవడం, కాల్వలలో మురుగు నిండుకొని పోవడం జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

సిబ్బంది కొరత..

పారిశుధ్య విభాగంలో వంద మంది కార్మికుల కొరత ఉండడంతో పారిశుధ్య పనులకు ఆటంకంగా మారింది. ఒక కార్మికుడితో నాలుగైదు వీధులలో పనులు చేపట్టాల్సి రావడంతో చెత్త తొలగింపు జరుగుతున్నా మళ్లీ పేరుకపోవడంతో ఆయా ప్రాంతాల వాసులు అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది.

మైక్రో ప్యాకెట్ టెండర్‌కు స్పందన కరువు

పారిశుధ్య పనులను చేపట్టడానికి ఉద్దేశించిన మైక్రో ప్యాకెట్స్ టెండర్‌ను గత నెలలో పిలవగా ఒక టెండర్ కూడా దాఖలు కాకపోవడంతో పారిశుధ్య పనులు అటకెక్కాయి. ఈ విధానంతో అన్ని ప్రాంతాల్లో ప్రతి రోజు పారిశుధ్య పనులను సక్రమంగా చేయించాలనుకున్న అధికారుల ప్రయత్నం నీరుగారిపోయింది.

అంటు వ్యాధుల భయం

పారిశుధ్యం లోపించడంతో తమ పిల్లలకు వైరల్ జ్వరాలు ప్రబలుతాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల నిర్మూలన కోసం ప్రతి రోజు ఫాగింగ్‌ను జర పాలని ప్రజలు కోరుతున్నారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలి



అపరిశుభ్రత కారణంగా దోమలు ప్రబలి చిన్నపిల్లలకు అంటు వ్యాధులు త్వరగా సోకే ప్రమాదం ఉంది. చెత్తకుప్పలు, కాల్వలు శుభ్రం చేయడమే కాకుండా ప్రజలు తమ ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరం. ఇంట్లో ముఖ్యంగా నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త లు వహించాలి.

- డా.గోపినాథ్, చిన్నపిల్లల వైద్యులు

డెంగ్యూ సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం



పట్టణంలో డెంగ్యూ వ్యాధి సోకిన దాఖలాలు లేవు. అనుమానితుల కేసులను కర్నూలుకు రెఫర్ చేసి పరీక్షలు చేయిస్తున్నాం. పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

- శ్రీదేవి, వైద్యాధికారి

మైక్రో ప్యాకెట్ టెండర్‌ను తిరిగి పిలుస్తాం



గత నెలలో పిలిచిన మైక్రో ప్యాకెట్స్ టెండర్‌కు ఎవరూ స్పందించలేదు. ఈ నెలలో మళ్లీ టెండర్లు పిలవడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ విధానం అమలులోకి వస్తే పారిశుధ్య పనులు వేగవంతంగా జరుగుతాయి. దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని ఇక నుంచి రెగ్యులర్‌గా చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం.

- రామలింగేశ్వర్, మున్సిపల్ కమిషనర్

'టీడీపీతో మిత్రధర్మాన్ని కొనసాగిస్తాం'

ఆదోని టౌన్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతో మిత్ర ధర్మాన్ని కొనసాగిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సందడి సుధాకర్ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయం లోటస్ పాండ్‌లో విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలలో బీజేపీ అధిష్ఠానం సూచన మేరకు తమ మిత్రపక్షమైన తెలుగుదేశం అభ్యర్థికి అక్కడి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ వర్గాలు ఆహ్వానిస్తే ఇతర ప్రాంతాల బీజేపీ నాయకులు కూడా టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ జాతీయ నాయకుడు అమిత్‌షా ఈ నెలాఖరిలో ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాలకు చెందిన బీజేపీ నాయకులు బూత్ కమిటీల ఏర్పాటులో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

అమిత్‌షా కర్నూలు జిల్లాలో కూడా పర్యటించే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాకరే రాఘవేంద్ర, నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు, కార్యదర్శి జిందేసాయికుమార్ పాల్గొన్నారు.

వైభవంగా అశ్వత్థనారాయణ కల్యాణోత్సవం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఆదోని టౌన్: ఆస్పరి రోడ్డులోని శమిపార్వతి దేవాలయంలో బుధవారం అశ్వత్థనారాయణ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం పుణ్యావాచనం, రక్షాబంధనం, కలశ స్థాపన, హోమం కార్యక్ర మాలను వేదపండితులు నిర్వ హించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం అశ్వత్థనారాయణస్వామి (వేప, రావి) వృక్షాలకు పండితులు కల్యాణం జరిపించారు. అనంతరం పూర్ణాహుతి, మహామంగళ హారతి కార్యక్రమాలను ఆలయ నిర్వాతలు భోజరాజేంద్రప్రసాద్, ఇందిర, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీరామ్‌కుమార్, ఎన్‌బీఎస్ శాస్త్రీ, టెలికాం రంగస్వామి దంపతులు ఆధ్వర్యంలో జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

'దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగదు'



అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఆస్పరి: నంద్యాల ఉప ఎన్నికల్లో మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని సీపీఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, ఆనందబాబు, హనుమంతు ధ్వజమెత్తారు. బుధవారం అంబేద్కర్ సర్కిల్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం తగదన్నారు. అలాగే మండలంలోని చిరుమాన్‌దొడ్డిలో దళితుల ఆలయ ప్రవేశం కోసం అడ్డుపడుతున్న అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాణిక్యప్ప, బాలకృష్ణ, రామాంజనేయులు, రంగస్వామి పాల్గొన్నారు.

ఆదోని(అగ్రికల్చర్)లో..

గౌరవప్రదమైన హోదాలో ఉంటూ ఎస్సీ, ఎస్టీలను కించపరిచే విధంగా మాట్లాడడం తగదని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మోపూరి సూర్య ఎరుకల అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీలు సరిగా చదువుకోరు, శుభ్రతగా ఉండరు అని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసం న్నారు. ఎస్సీ, ఎస్టీలకు లభిస్తున్న రిజర్వే షన్లను ఎత్తివేసేందుకే కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శివకాంత్, విజయ్‌కుమార్, ఈశ్వర్ పాల్గొన్నారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం'

ఆదోని(అగ్రికల్చర్): విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులంతా ఐక్యతతో ఉద్యమిద్దామని ఏబీవీపీ పట్టణ కార్యదర్శి నాగరాజు అన్నారు. బుధవారం స్థానిక టీజీపీ జూనియర్ కళాశాలలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను మూసివేస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర పన్నిందన్నారు. రెవెన్యూ డివిజన్ అయిన ఆదోనిలో నేటికీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో విద్యార్థి సంఘాలంతా ఐక్యతతో ఉద్యమిస్తే కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు.

అయితే పాలకులు ఏర్పాటు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా షేక్షావలి, కార్యదర్శిగా మహేష్, సభ్యులుగా మల్లికార్జున, మహబూబ్, శంకర్, ఈరన్న, శివకుమార్, షేక్షావలి, మల్లప్పలను ఎన్నుకున్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం


తహసీల్దార్ శ్రీనివాసరావును సన్మానిస్తున్న బ్రాహ్మణ, అర్చక పురోహిత సంఘం నాయకులు

ఆదోని: విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు సేవలు గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం రోజున కలెక్టర్ సత్యనారాయణ చేతులమీదుగా అవార్డు అందుకుం దన్నారు. బుధవారం స్థానిక బ్రాహ్మణ, అర్చక పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదన్‌శర్మ, బ్రాహ్మణ కులబాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌శర్మ మాట్లాడుతూ తహసీల్దార్ శ్రీనివాసరావు నియోజకవర్గ ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేవారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమం లో బ్రాహ్మణ సంఘం నాయకులు నకాతే శ్యాంప్రసాద్, దేశాయి రవి, సదేశా యిగిరి, పెద్దహరివాణం రాఘవేంద్రాచారి, శేషాచలం, మఠం రామచంద్ర పాల్గొన్నారు.

'19న సామూహిక వరలక్ష్మి వ్రతం'

ఆదోని(అగ్రికల్చర్): పట్టణ శివారులోని లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో 19వ తేదీన సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు కాపు, బలిజ సంక్షేమ సంఘం నాయకుడు రాయలవారి ఆదిశేషు తెలిపారు. శ్రావణ మాసం చివరి వారాన్ని ఘనంగా నిర్వహించాలని సంకల్పించామన్నారు. లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంగళ హారతి నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేపడుతున్నామన్నారు.

'20న జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక'

ఆదోని(అగ్రికల్చర్): కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో 20వ తేదీన జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక జరుగుతుందని ఆదోని డివిజన్ సెలెక్షన్ కమిటీ సభ్యుడు అమర్‌ప్రకాష్ తెలిపారు. 19 ఏళ్లలోపు విద్యార్థులు ఉదయం 9 గంటలలోపు ఔట్‌డోర్ స్టేడియంకు ఆధార్ కార్డుతో హాజరు కావాలని కోరారు. వివరాలు 9849141517కు సంప్రదించాలన్నారు.

'విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు'

ఆలూరు రూరల్: విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి, సర్పంచ్ షేక్షావలి, ఎంపీటీసీ సుమతి అన్నారు. బుధవారం మండలంలోని హుళేబీడు గ్రామంలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు 20 తులాల వెండిని గ్రామ పెద్దలు మంగయ్య, మారెప్ప అందజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేశన్న, బాలరాజు, వసకేరి, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుతథ్యం: మాజీ ఎమ్మెల్యే

20 వాహనాల్లో నంద్యాల ప్రచారానికి బయలుదేరిన నాయకులు

ఆదోని: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు తథ్యమని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. బుధవారం మీనాక్షినాయుడు స్వగృహం దగ్గర నుంచి 20 వాహనాల్లో 200 మంది నాయకులు బ్రహ్మానంద రెడ్డి గెలుపు కోసం నంద్యాలకు ప్రచా రానికి వెళ్లారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ మొన్నటి వరకు శిల్పా సోదరులు టీడీపీలో ఉంటూ తమదైన శైలిలో రాజకీయం చేశారని, అయితే టిక్కెట్టు రాకపోయేసరికి పార్టీ మారి సీఎం చంద్రబాబు నాయుడుపై దుష్ప్రచారం చేయడం వారికి తగదన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమైందని, మెజార్టీపైనే అందరి దృష్టి ఉందన్నారు. 19వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారానికి వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, నంద్యాల అభివృద్ధి భూమాను గెలుపుబాటలో నడిపిస్తాయన్నారు. శిల్పా సోదరులు ఓటర్లను ప్రలోబాలకు గురి చేస్తున్నారని, ఈ విషయంపై అధిష్ఠానానికి, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. నంద్యాల ప్రచారానికి వెళ్లిన వారిలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు, మాన్వి దేవేంద్రప్ప, కొలిమిరామన్న, గుడిసె శ్రీరాములు, మదిరె భాస్కర్‌రెడ్డి, బసాపురం రామస్వామి, రంగస్వామినాయుడు, ఎంపీటీసీ నర్సయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, స్వామిదాస్, మురళి, మాబాషా, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో ప్రచారానికి వెళ్తున్న నాయకులు

ఘనంగా కోట్ల జయంతి

ఆదోని టౌన్: కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 98వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కోట్ల కూడలిలో ఉన్న విజయభాస్కర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా జిల్లా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన కోట్ల తన హయాంలో రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దేవిశెట్టిప్రకాష్, రాచోటి సుబ్బయ్య, అబ్దుల్‌వాహబ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి అప్సర్‌బాషా, మురళీకుమార్ పాల్గొన్నారు.


కోట్ల విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

'సమస్యల పరిష్కారానికి పోరుబాట తప్పదు'

ఆదోని: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరుబాట తప్పదని, నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు ఏఐజీడీఎస్‌యూ యూనియన్ ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి వై.కృష్ణ పేర్కొన్నారు. బుధవారం తపాలా కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా సేవలు అందిస్తున్నా కేంద్ర ప్రభుత్వం తమను వెట్టిచాకిరీ చేయించుకుంటుందన్నారు. 2016లో ఇచ్చిన కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్ట్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని కల్పించి రెగ్యులరైజ్ చేసేంత వరకు సమ్మెనుంచి విరమించబోమని తెలిపారు. సమ్మెకు పీ3, పీ4 ఉద్యోగులు, డివిజనల్ బ్రాంచ్ సెక్రటరీ విజయలక్ష్మి, గంగాధర్, క్లబ్ సెక్రటరీ వలిబాషా సంపూర్ణ మద్దతును తెలిపారు.


ఆలూరులో పోస్టాఫీసు వద్ద ఆందోళన చేస్తున్న తపాలా ఉద్యోగులు

ఆలూరులో..

కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అముల చేయాలంటూ బుధవారం స్థానిక పోస్టల్ కార్యాలయం వద్ద పోస్టల్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డీపీఎంలు, ఈడీఎంసీలు రామూర్తి, శశిధర్, తిమ్మయ్య, మత్తయ్య మాట్లాడుతూ 2016 పే కమిషన్ అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు తెలిపారు.

సాగునీటి కోసం మేల్కొనండి: అట్లా సంఘం

ఆదోని(అగ్రికల్చర్): ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లాలో సాగు, తాగునీటికి ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికైనా మేల్కొనాలని అట్లా సంఘం అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, కోడుమూరు సాగు, హంద్రీ కమిటీ సభ్యుడు సుబ్రహ్మణ్యంరెడ్డి, రమణరెడ్డి, రామకృష్ణయ్య అన్నారు. బుధవారం ద్వారకా సమావేశపు భవనంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. అట్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా రైతులతో కలిసి హగరి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటుకు పరిశీలించేందుకు ఆదోని నుంచి రైతులతో కలిసి వెళ్లారు. అనంతరం ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ కర్ణాటకలో ఉన్న రైతన్నలు జలచౌర్యానికి పాల్పడి జిల్లాకు వచ్చే వాటా తగ్గుతుందని హెచ్చరించారు. గతంలో ఉన్న ఆయకట్టుకు సక్రమంగా సాగునీరు అందకపోవడంతో బీడు భూములుగా మారుతున్నాయన్నారు. ఏపీ ప్రభుత్వం ద్వారా జీతాలు తీసుకుంటున్న తుంగభద్ర దిగువ కెనాల్ ఉద్యోగులు ఏపీ రైతులకు అన్యాయం చేస్తూ, కన్నడిగులు జలచౌర్యానికి పాల్పడుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కర్నూలు జిల్లాకు రావాల్సిన వాటా పూర్తి స్థాయిలో అందించే దిశగా అధికారులు కసరత్తు ప్రారంభించాలన్నారు. హగరి ప్రాంతంలో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఎల్లెల్సీ ఆయకట్టుదారులకు నీరందించాలని కోరారు. జిల్లాలో 1.40లక్షల ఎకరాలకు ఎల్లెల్సీ నీరు రావాల్సి ఉన్నా కేవలం 36వేల ఎకరాలకు మాత్రమే అందుతుందన్నారు. దీంతో కర్నూలు జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులను చైతన్యం తెచ్చేందుకే ప్రాజెక్టులను సందర్శిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, మల్లికార్జున, ఆయకట్టు రైతులు శ్రీనివాసరెడ్డి, రవి చంద్ర, విరుపాక్షి పాల్గొన్నారు.



హగరి ఎత్తిపోతల పథకాన్ని సందర్శించేందుకు వెళ్తున్న రైతులు


హొళగుంద(ఆలూరు రూరల్)లో..

తుంగభద్ర డ్యాం నుంచి కర్నూలు జిల్లాకు రావాల్సిన తాగు, సాగునీటి వాటా కోసం రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని అట్ల సంఘం అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, మాజీ ఎల్లెల్సీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, హంద్రీనీవా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం హగరి వేదవతి, ఎల్లెల్సీ కాల్వను పరిశీలించారు. తుంగభద్ర డ్యాం ద్వారా ఎల్లెల్సీకి వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రకు రావాల్సిన నీటి వాటాను బోర్డు అధికారులు సక్రమంగా అందించాలని వారు కోరారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి సుబ్రహ్మణ్యం, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆదోనిలో భారీ వర్షం

ఆదోని: పట్టణంలో బుధవారం రాత్రి 7 గంటల నుంచి దాదాపు 2 గంటల పాటు భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ప్రధానంగా పట్టణంలో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారడంతో వర్షానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలైన కౌడల్‌పేట, ఆవుదూడ వంక, సూపర్ మార్కెట్ రోడ్డు, పెద్ద మార్కెట్, బ్రాహ్మణవీధి ప్రాంతాలు వర్షపునీటితో నిండిపోయాయి. పెద్దమార్కెట్‌లో వర్షపు నీరంతా చేరడంతో చిరువ్యాపారాలు ఇబ్బంది పడ్డారు. డ్రైనేజీ సక్రమంగా లేకపో వడంతో వర్షపునీరు నిల్వ లేక జలమయమ య్యాయి. కౌడల్ పేటలో డ్రైనేజీలు సక్రమం గా లేకపోవడంతో వర్షపునీరంతా చెరువులోకి చేరాయి. శ్రీనివాసభవన్, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.


పట్టణంలో కురుస్తున్న వర్షం

ఆలూరులో..

ఆలూరు మండలంలో బుధవారం రాత్రి వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. పంటలు వేసుకొని వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు కాస్త ఊరట లభించింది. మూడు రోజులుగా ఎండ వేడిమికి వర్షం ఉపశమనం కలిగించింది.

అవార్డు గ్రహీతకు సన్మానం

చిప్పగిరి: తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న వలిబాషా ఉత్తమ అవార్డును కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. దీంతో బుధవారం స్థానిక కార్యాలయంలో వలిబాషాకు సన్మాన సభను నిర్వహించి ఆయనకు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాలగణేశయ్య, ఎంపీడీవో చంద్రశేఖరయ్య, ఎస్సై మస్తాన్‌వలి మాట్లాడుతూ చిప్పగిరిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ వలిబాషాకు కలెక్టర్ కార్యాలయంలో అధికారులు గుర్తించి అవార్డును ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గాయత్రి, వీఆర్వోలు మల్లికార్జున, కిష్టప్ప, రామాంజనేయులు, మల్లికార్జునుడు, రంగన్న, మధుసూదన్, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ విజయలలిత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు: ఏవో

హాలహర్వి: మండలంలోని రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి షేక్షావలి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చింతకుంట, గూళ్యం గ్రామాల్లో రసాయనిక ఎరువుల దుకాణాలు ఉన్నాయని, అక్కడ రైతులకు ఎమ్మార్పీకే ఎరువులను అందజేయాలన్నారు. బిల్లులు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతులు ఫిర్యాదు చేస్తే వెంటనే వారి లైసెన్స్‌ను రద్దు చేస్తామన్నారు. అదే విధంగా అనుమతులు లేని మందులను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

చె(చి)త్త శుద్ధి ఏదీ?

- తొలగిస్తున్న కొద్ది పేరుకపోతున్న చెత్త
- తొలగని పూడిక, పారని మురుగు
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- మైక్రో ప్యాకెట్ టెండర్‌కు స్పందన కరువు


కాల్వలో పేరుకుపోయిన చెత్త

ఆదోని టౌన్: పట్టణంలో పేరుకపోతున్న చెత్తను తొలగించడంలో చిత్తశుద్ధి లోపించడంతో పారిశుధ్య పనులు కుంటుపడ్డాయి. ఏ వీధిలో చూసినా చెత్తకుప్పలు పేరుకపోతున్నాయి. మురుగు కాల్వల్లో పూడికను తొలగించే సిబ్బంది లేకపోవడంతో కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లపైకి మురుగునీరు చేరుకుంటుంది. అనేక ప్రాంతాల్లో కాల్వలు ధ్వంసం కావడంతో మురుగు సక్రమంగా పారే వీలు లేక పారిశుధ్య సమస్యలు పెరుగుతున్నాయి. దీంతో పట్టణంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్షేత్ర స్థాయిలో కమిషనర్ పర్యటన..

మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ పారిశుధ్య సిబ్బందిని వెంట పెట్టుకొని ప్రతి రోజు పట్టణంలో పర్యటిస్తున్నారు. అధికారులు పర్యటించిన ప్రాంతాలలో ఆరోజుకు మాత్రమే పారిశుధ్య పనులు జరుగుతున్నా తిరిగి చెత్త పేరుకుపోవడం, కాల్వలలో మురుగు నిండుకొని పోవడం జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

సిబ్బంది కొరత..

పారిశుధ్య విభాగంలో వంద మంది కార్మికుల కొరత ఉండడంతో పారిశుధ్య పనులకు ఆటంకంగా మారింది. ఒక కార్మికుడితో నాలుగైదు వీధులలో పనులు చేపట్టాల్సి రావడంతో చెత్త తొలగింపు జరుగుతున్నా మళ్లీ పేరుకపోవడంతో ఆయా ప్రాంతాల వాసులు అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది.


మైక్రో ప్యాకెట్ టెండర్‌కు స్పందన కరువు

పారిశుధ్య పనులను చేపట్టడానికి ఉద్దేశించిన మైక్రో ప్యాకెట్స్ టెండర్‌ను గత నెలలో పిలవగా ఒక టెండర్ కూడా దాఖలు కాకపోవడంతో పారిశుధ్య పనులు అటకెక్కాయి. ఈ విధానంతో అన్ని ప్రాంతాల్లో ప్రతి రోజు పారిశుధ్య పనులను సక్రమంగా చేయించాలనుకున్న అధికారుల ప్రయత్నం నీరుగారిపోయింది.

అంటు వ్యాధుల భయం

పారిశుధ్యం లోపించడంతో తమ పిల్లలకు వైరల్ జ్వరాలు ప్రబలుతాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల నిర్మూలన కోసం ప్రతి రోజు ఫాగింగ్‌ను జర పాలని ప్రజలు కోరుతున్నారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలి



అపరిశుభ్రత కారణంగా దోమలు ప్రబలి చిన్నపిల్లలకు అంటు వ్యాధులు త్వరగా సోకే ప్రమాదం ఉంది. చెత్తకుప్పలు, కాల్వలు శుభ్రం చేయడమే కాకుండా ప్రజలు తమ ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరం. ఇంట్లో ముఖ్యంగా నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త లు వహించాలి.

- డా.గోపినాథ్, చిన్నపిల్లల వైద్యులు

డెంగ్యూ సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం



పట్టణంలో డెంగ్యూ వాధి సోకిన దాఖలాలు లేవు. అనుమానితుల కేసులను కర్నూలుకు రెఫర్ చేసి పరీక్షలు చేయిస్తున్నాం. పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

- శ్రీదేవి, వైద్యాధికారి

మైక్రో ప్యాకెట్ టెండర్‌ను తిరిగి పిలుస్తాం



గత నెలలో పిలిచిన మైక్రో ప్యాకెట్స్ టెండర్‌కు ఎవరూ స్పందించలేదు. ఈ నెలలో మళ్లీ టెండర్లు పిలవడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ విధానం అమలులోకి వస్తే పారిశుధ్య పనులు వేగవంతంగా జరుగుతాయి. దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని ఇక నుంచి రెగ్యులర్‌గా చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం.

- రామలింగేశ్వర్, మున్సిపల్ కమిషనర్

'టీడీపీతో మిత్రధర్మాన్ని కొనసాగిస్తాం'

ఆదోని టౌన్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతో మిత్ర ధర్మాన్ని కొనసాగిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సందడి సుధాకర్ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయం లోటస్ పాండ్‌లో విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలలో బీజేపీ అధిష్టానం సూచన మేరకు తమ మిత్రపక్షమైన తెలుగుదేశం అభ్యర్థికి అక్కడి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ వర్గాలు ఆహ్వానిస్తే ఇతర ప్రాంతాల బీజేపీ నాయకులు కూడా టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ జాతీయ నాయకుడు అమిత్‌షా ఈ నెలాఖరిలో ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాలకు చెందిన బీజేపీ నాయకులు భూత్ కమిటీల ఏర్పాటులో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

అమిత్‌షా కర్నూలు జిల్లాలో కూడా పర్యటించే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాకరే రాఘవేంద్ర, నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు, కార్యదర్శి జిందేసాయికుమార్ పాల్గొన్నారు.

వైభవంగా అశ్వత్థనారాయణ కల్యాణోత్సవం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఆదోని టౌన్: ఆస్పరి రోడ్డులోని శమిపార్వతి దేవాలయంలో బుధవారం అశ్వత్థనారాయణ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం పుణ్యావాచనం, రక్షాబంధనం, కలశ స్థాపన, హోమం కార్యక్ర మాలను వేదంపండితులు నిర్వ హించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం అశ్వత్థనారాయణస్వామి (వేప, రావి) వృక్షాలకు పండితులు కల్యాణం జరిపించారు. అనంతరం పూర్ణాహుతి, మహా మంగళ హారతి కార్యక్రమాలను ఆలయ నిర్మాతలు భోజరాజేంద్రప్రసాద్, ఇందిర, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీరామ్‌కుమార్, ఎన్‌బీఎస్ శాస్త్రీ, టెలికాం రంగస్వామి దంపతులు ఆధ్వర్యంలో జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

'దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగదు'



అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఆస్పరి: నంద్యాల ఉప ఎన్నికల్లో మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని సీపీఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, ఆనందబాబు, హనుమంతు ధ్వజమెత్తారు. బుధవారం అంబేద్కర్ సర్కిల్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం తగదన్నారు. అలాగే మండలంలోని చిరుమాన్‌దొడ్డిలో దళితుల ఆలయ ప్రవేశం కోసం అడ్డుపడుతున్న అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాణిక్యప్ప, బాలకృష్ణ, రామాంజనేయులు, రంగస్వామి పాల్గొన్నారు.

ఆదోని(అగ్రికల్చర్)లో..

గౌరవప్రదమైన హోదాలో ఉంటూ ఎస్సీ, ఎస్టీలను కించపరిచే విధంగా మాట్లాడడం తగదని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మోపూరి సూర్య ఎరుకల అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీలు సరిగా చదువుకోరు, శుభ్రతగా ఉండరు అని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమ న్నారు. ఎస్సీ, ఎస్టీలకు లభిస్తున్న రిజర్వే షన్లను ఎత్తివేసేందుకే కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శివకాంత్, విజయ్‌కుమార్, ఈశ్వర్ పాల్గొన్నారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం'

ఆదోని(అగ్రికల్చర్): విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులంతా ఐక్యతతో ఉద్యమిద్దామని ఏబీవీపీ పట్టణ కార్యదర్శి నాగరాజు అన్నారు. బుధవారం స్థానిక టీజీపీ జూనియర్ కళాశాలలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను మూసివేస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర పన్నిందన్నారు. రెవెన్యూ డివిజన్ అయిన ఆదోనిలో నేటికీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో విద్యార్థి సంఘాలంతా ఐక్యతతో ఉద్యమిస్తే కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు.

అయితే పాలకులు ఏర్పాటు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా షేక్షావలి, కార్యదర్శిగా మమేష్, సభ్యులుగా మల్లికార్జున, మహబూబ్, శంకర్, ఈరన్న, శివకుమార్, షేక్షావలి, మల్లప్పలను ఎన్నుకున్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం


తహసీల్దార్ శ్రీనివాసరావును సన్మానిస్తున్న బ్రాహ్మణ, అర్చక పురోహిత సంఘం నాయకులు

ఆదోని: విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు సేవలు గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం రోజున కలెక్టర్ సత్యనారాయణ చేతులమీదుగా అవార్డు అందుకుం దన్నారు. బుధవారం స్థానిక బ్రాహ్మణ, అర్చక పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదన్‌శర్మ, బ్రాహ్మణ కులబాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌శర్మ మాట్లాడుతూ తహసీల్దార్ శ్రీనివాసరావు నియోజకవర్గ ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చేవారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమం లో బ్రాహ్మణ సంఘం నాయకులు నకాతే శ్యాంప్రసాద్, దేశాయి రవి, సర్దేశా యిగిరి, పెద్దహరివాణం రాఘవేంద్రాచారి, శేషాచలం, మఠం రామచంద్ర పాల్గొన్నారు.

'19న సామూహిక వరలక్ష్మి వ్రతం'

ఆదోని(అగ్రికల్చర్): పట్టణ శివారులోని లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో 19వ తేదీన సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు కాపు, బలిజ సంక్షేమ సంఘం నాయకుడు రాయలవారి ఆదిశేషు తెలిపారు. శ్రావణ మాసం చివరి వారాన్ని ఘనంగా నిర్వహించాలని సంకల్పించామన్నారు. లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంగళ హారతి నిర్వహించి మధ్యాహ్నాం భక్తులకు అన్నదానం చేపడుతున్నామన్నారు.

'20న జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక'

ఆదోని(అగ్రికల్చర్): కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో 20వ తేదీన జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక జరుగుతుందని ఆదోని డివిజన్ సెలెక్షన్ కమిటీ సభ్యుడు అమర్‌ప్రకాష్ తెలిపారు. 19 ఏళ్లలోపు విద్యార్థులు ఉదయం 9 గంటలలోపు ఔట్‌డోర్ స్టేడియంకు ఆధార్ కార్డుతో హాజరు కావాలని కోరారు. వివరాలు 9849141517కు సంప్రదించాలన్నారు.

ఆంధ్రజ్యోతి
4
శ్రీశైలం
కర్నూలు । గురువారం 17 ఆగస్టు 2017
శ్రీశైలం । శ్రీశైలంప్రాజెక్టు

శ్రీశైలంలో నేటి పూజలు

శ్రీశైలం: స్వామివారి ఆలయం: గురువారం ఉదయం 3.00గంటలకు మంగళవాయిద్యాలు, 3.15గంటలకు సుప్రభాతసేవ, 3.30గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహామంగళహారతి, 4.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

●**అమ్మవారి ఆలయం:** ఉదయం 4.40గంటలకు మహామంగళహారతి 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. సాయంత్రం 6.30గంటలకు సహస్రదీపార్చనసేవ, రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీ సేవ జరగుతుంది.

మంత్రి వ్యాఖ్యలు దారుణం



మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

శ్రీశైలంప్రాజెక్టు: దళితులు చదువుకోరు, శుభ్రంగా ఉండరని దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సబబు కాదని శ్రీశైలం ప్రాజెక్టు ఎస్సీవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టిముక్కుల ప్రకాష్ అన్నారు. బుధవారం ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దళితులను కించపర్చేలా వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. దళితులు శుభ్రంగా ఉంటారని దళితులు బాగా చదువుకొని ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులు, ఎమ్మెల్యే, మంత్రి అయినవారు ఉన్నారని మంత్రి తెలుసుకోవాలన్నారు. ఇకపై దళితులపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

పాములపాడు: దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను బుధవారం పాములపాడు బస్టాండ్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు స్వాములు, రాజు, షర్ఫుద్దీన్‌అలి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్ల దాటినా ఎస్సీ,ఎస్టీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధ్యతహితమైన పదవిలో వుండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, చెంచయ్య, దర్గానాయక్, జైపాల్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

వెలుగోడు: సెప్టెంబరు 1న తలపెట్టిన మిలీనియం మార్చ్ కార్యక్రమం వాల్‌పోస్టర్లను బుధవారం విడుదల చేసినట్లు సీపీఎస్ ఉద్యమ నాయకులు సురేష్, పార్థసారధి, రెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈవో బ్రహ్మానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డి మాండ్ చేశారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబరు 1న మిలీనియం మార్చ్‌లో బాధిత ఉద్యోగులందరు పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాసనాయక్, నాగార్జున, విజయ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

'మహాసభలను జయప్రదం చేయండి'

డోన్(రూరల్): డోన్‌లో 20న నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల సంఘం 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంకయ్య, ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిన్నరహిమాన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నా యకులు లక్ష్మీనారాయణ, చిన్నా, అబ్బాస్, దస్తగిరి, ఈశ్వర్ పాల్గొన్నారు.




పెరిగిన
సన్న బియ్యం ధరలు
ఇష్టానుసారంగా
అమ్ముతున్న వ్యాపారులు
ఆందోళన చెందుతున్న ప్రజలు
పట్టించుకోని అధికారులు



బియ్యం... భయం

తూకాల్లో మోసం



సన్న బియ్యం 25కేజీల బియ్యం బస్తాల్లో కేజీ బియ్యం తక్కువగా వస్తుంది. వ్యాపారులు ప్యాకేజీ వస్తుంది మేము ఏమి చేయాలని వ్యాపారులు అంటున్నారు. 25కేజీలు అంటే 25కేజీలే ఉండాలి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు మోసాలకు పాల్పడున్నారు.

- ప్రసాద్, స్థానికుడు

సన్నబియ్యం ధరలు పెరిగాయి. వ్యాపారులు నాసిరకంగా బియ్యాన్ని కూడా ఒకే ధరకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హంసబియ్యాన్ని సన్నగా పాలీస్ చేసి అమ్ముతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సున్నిపెంట జిల్లాకు చివరన ఉండడంతో రవాణా చార్జీల భారం కూడా వినియోగదారుడు మోయాల్సిందే. దుకాణాలను తనిఖీలు చేసి నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలి. అయితే ఎక్కడా కూడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. తూకాల్లో దగా జరుగోంది. ఏ బియ్యం కొనుగోలు చేయాలో తెలియక భయమేస్తోందని ప్రజలు ఆవదేన వ్యక్తం చేస్తున్నారు.

- శ్రీశైలంప్రాజెక్టు

శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల పరిధిలో సుమారు 32వేల మంది జనాభా నివసిస్తున్నారు. వీరిలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు కాగా మిగిలిన వారు పేద, మధ్య తరగతి, రోజువారీ కూలీలే. మండల పరిధిలో సన్న బియ్యం ధర ఒక్కో చోట ఒక్కో రకంగా విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో సోనామసూరి బియ్యం కేజీ.రూ.50 నుంచి రూ.55వరకు అమ్ముతున్నారు. ఒకే రకమైన ధాన్యం వివిధ రకాల బ్రాండ్ల పేరుతో పలు రకాలుగా విక్రయిస్తున్నారు. అది 50కేజీలు, 25కేజీల బస్తాలు కొంటేనే ఈ ధర. అదే చిల్లరగా కొంటే ధర మరింత అధికం. ఇతర ప్రాంతాలతో పోల్చితే మండలంలో కేజీకి రూ.3 అధికంగా విక్రయిస్తున్నారు. అంటే క్వింటాకు రూ.300 అధికం.

తూకం పేరుతో దగా..

బహిరంగ మార్కెట్లలో వ్యాపారులు తూకం పేరుతో మోసం చేస్తున్నారు. 25కేజీల బస్తా 24కేజీలే ఉంటుంది. 25కేజీల బియ్యం బస్తా కేజీ తగ్గదల ఉంటే క్వింటా బియ్యం కొనుగోలు చేస్తే నాలుగు కేజీల బియ్యం వినియోగదారుడు నష్టపోతున్నాడు. ఇంత దోపిడీ జరుగుతున్నా అది కారులు పట్టించుకున్న దాఖలాలు కరువయ్యాయి. ఇప్పటికైనా అధికారులు మండలంలో సన్నబియ్యం ధరలను కంట్రోల్‌లో ఉంచి అందరు వ్యాపారులు ఒక్క ధర ప్రకారం విక్రయించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

బియ్యం ధరలు తగ్గించాలి



పట్టణంలో వ్యాపారులు ఇష్టంవచ్చిన ధరలకు సన్నబియ్యాన్ని విక్రయిస్తున్నారు. బియ్యం ధరలకు కళ్లెం వేసి ప్రజలకు అందుబాటులో ధరలు ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. రక రకాల బ్రాండ్లను ఇష్టం వచ్చినట్లు విక్రయిస్తున్నారు.

- పి.పులిరాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు

'పవర్‌ప్లాంట్ సమస్య నా పరిధిలో లేదు'

పాములపాడు: వేంపెంట గ్రామం మధ్యలో నిప్పులవాగుపై నిర్మించతలపెట్టిన పవర్‌ప్లాంట్ నిర్మాణ సమస్య తన పరిధిలో లేదని కేసీ కెనాల్ ఈఈ మల్లికార్జున స్పష్టం చేశారు. బుధవారం నిప్పులవాగును పరిశీలించేందుకు వచ్చిన ఆయన్ని గ్రామస్థులు విస్తరణ పనులపై అభ్యంతరాలు తెలిపారు. దీంతో నిప్పులవాగు విస్తరణ పనుల పేరుతో పవర్‌ప్లాంట్ నిర్మాణ పనులు చేపడుతున్నారన్న ఆందోళన తమలో వుందని దానిని నివృత్తి చేయాలని గ్రామస్థులు ఏసురత్నం, బహదూర్, సామేలు, రామన్నగౌడ్, ఆనందరావులు ఈఈ దృష్టికి తీసుకొచ్చారు. తమ న్యాయం జరిగేదాకా రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ విషయంపై ఈఈ స్పందిస్తూ.. నిప్పులవాగులో 13800 క్యూసెక్కుల నీటిని తరలించేందుకు విస్తరణ పనులను చేపట్టామని వివరించారు. పవర్‌ప్లాంట్ నిర్మాణానికి, నిప్పులవాగు విస్తరణకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. కేసీ కెనాల్ అధికారులు 5.070 కిమీ వద్ద దిమ్మెను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న కేసీ కెనాల్ ఈఈ

'25లోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి'

కొత్తపల్లి: మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ఇంటింటి సర్వేను ఈ నెల 25లోగా పూర్తి చేయాలని మండల గ్రామ పంచాయతీల విస్తరణాధికారి విజయభాస్కర రావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో మండల ప్రగతిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇంటింటి సర్వేలో టీపీఎస్ ఎన్ని పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈవోఆర్డీ కొక్కెరంచ, ఎదురుపాడు, లింగాపురం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.



రెండు పాయింట్లు పెరిగిన శ్రీశైలం డ్యాం నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: నదీ పరివాహక ప్రాంతాలలో కురిసిన వర్షాలకు శ్రీశైలం డ్యాం నీటిమట్టం ఒకరోజు వ్యవధిలో రెండు పాయింట్లు పెరిగింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం 6గంటల సమయానికి డ్యాం నీటిమట్టం779.10అడుగులుగా జలాశయ నీటినిల్వలు 20.0486టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 32 డిగ్రీలు, కనిష్ఠంగా 24డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 30క్యూసెక్కుల నీరు ఆవిరైపోయింది. గడచిన 24గంటల వ్యవధిలో పట్టణంలో 15.40మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి'

ఆత్మకూరురూరల్: దళితుల పట్ల అనుచిత వ్యాక్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని మాలమహానాడు నాయకులు మల్లయ్య, డేవిడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం స్థానిక అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రమంత్రి బాధ్యతలు చేపట్టిన మంత్రి ఆదినారాయణరెడ్డి దళితుల పట్ల దురుసుగా మాట్లాడటం సరికాదని అన్నారు. మాలమహానాడు నాయకులు మల్లె ఎలీషా, దుద్యాల రమేష్, ప్రభుదాస్, ఏసన్న, విజయ్, సౌందరరాజు ఉన్నారు.

'కొత్తపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి'



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొత్తపల్లి: గత మూడేళ్లుగా కరువుతో అల్లాడుతున్న కొత్తపల్లి మండల రైతులను ఆదుకునేందుకు కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం నాయకులు స్వాములు, సంజీవరాయుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు తహసీల్దార్ రామకృష్ణుడుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వారు పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురియక వరి, మొక్కజొన్న, కంది, పత్తి, మినుము తదితర పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శేఖర్, జేమ్స్, మాబాషా ఉన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ఆత్మకూరు: పట్టణంలోని మనగ్రోమోర్ ఎరువుల దుకాణంలో మండల వ్యవసాయాధికారి హేమలత బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఆయా ఎరువుల నిల్వను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రత్యేకించి దుకాణంలో విక్రయిస్తున్న డీఏపీ, యూరియా, సింగిల్ సూపర్‌పాస్పేట్, కాంప్లెక్స్ ఎరువుల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు రెఫర్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎరువుల విక్రయాల్లో నకిలీలకు తావ్వులేకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. ఆయా ఎరువుల అమ్మకాల్లో క్షేత్రస్థాయిలో ఏరకమైన మెలకువలు పాటిస్తున్నారన్న అంశంపై ఎరువు నమూనాలను సేకరించి వాటిలో సమపాలలో పోషకాలు ఉన్నాయో లేదో అని నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. ప్రయోగశాలల నుంచి వచ్చే రిపోర్టుల ఆధారంగా ఎరువుల విక్రయాలపై అనుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

డిమాండ్ల సాధన కోసం పోస్టల్ సిబ్బంది నిరవధిక సమ్మె

ఆత్మకూరు: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోస్టాఫీసుల్లో పనిచేస్తున్న సిబ్బంది నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బంది స్థానిక పోస్టాఫీసు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆ సంఘం నాయకులు రాముడు, రామలింగారెడ్డి, విజయ్‌కుమార్, షేక్షావలి, విజయ్ మాట్లాడుతూ.. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పే కమిటీ రిపోర్టును వెంటనే అమలుచేయాలని అన్నారు. అలాగే జీడీఎస్‌లకు 8గంటల పని కల్పించి రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించే వరకు నిరవధిక నిరసనలు విరమించమని హెచ్చరించారు.

గ్రామపంచాయతీ నిధులపై ఆడిట్

పాములపాడు: మండలంలోని గ్రామ పంచాయతీ నిధులపై సీనియర్ ఆడిటర్లు జిలానీ, రహీంలు ఆడిట్ నిర్వహించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భానుముక్కల, వానాల గ్రామపంచాయతీలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలకు సంబంధించి నిధులు ఏ మేరకు మంజూరయ్యాయి, ఎంత ఖర్చు చేశారు అనే వాటిపై ఆరా తీశారు. 13వ, 14వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధుల వ్యయంపై అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఈవోఆర్డీ మునిస్వామి ఉన్నారు.



కరివేన చెరువులో మున్సిపాలిటీ చెత్తనిల్వలు

చెరువులో జరుగుతున్న పూడికతీత పనులు

చెరువులో చెత్త నిల్వలు!

- ఆత్మకూరు మున్సిపాలిటీ అధికారుల నిర్వాకం
- కరివేన చెరువులోనే పురపాలక వ్యర్థాల డంపింగ్
- పూడికతీత పనులు జరుగుతుండగానే
- చెత్తవేస్తున్న వైనం

ఆత్మకూరు: పట్టణంలో సేకరించిన చెత్తాచెదారాన్ని సమీపంలో ఉన్న కరివేన చెరువులో డంపింగ్ చేస్తున్నారు. దీని వల్ల చెరువులోని నీరు కలుషితం కావడంతో పాటు చెరువు పూడికకు గురై నీటి సామర్థ్యం తగ్గుతుంది. గ్రామపరిధిలో సుమారు 300ఎకరాలకు పైగా కరివేన చెరువు కింద ఆయకట్టు పంటలు సాగువుతున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురిస్తే.. చెరువు తూము గేట్ల నుంచి నీటివిడుదల చేసి వరి పంటలు పండిస్తారు. ఆత్మకూరు మున్సిపాలిటీ అధికారులు కనీసం గ్రామంలోని ప్రజాప్రతినిధులకు కూడా సమాచారం ఇవ్వకుండా చెరువులోనే చెత్తనిల్వలు చేయడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా ప్రస్తుతం చెరువులో రూ.10లక్షల నీరు-ప్రగతి నిధుల ద్వారా పూడికతీత పనులు చేపట్టి ఆ మట్టిని చెరువు కట్టబలోపేతం కోసం వినియోగిస్తున్నారు. ఓవైపు చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతుండగానే మరో వైపు మున్సిపాలిటీ సిబ్బంది చెరువులో మున్సిపాలిటీ వ్యర్థ్యాలను డంపింగ్ చేయడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు వేయడం వల్ల చెరువు నీరు కలుషితం కావడంతో పాడిపశువులకు ప్రమాదం పొంచి ఉంది. మున్సిపాలిటీ అధికారులు కరివేన చెరువులో చెత్తనిల్వ చేయకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నా రు.

చెరువులో చెత్తనిల్వలు చేయడం అనాలోచితం
- బోయినపల్లి రాణి, సర్పంచ్, కరివేన:



తమ గ్రామ పరిధిలోని చెరువులో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తాచెదారాన్ని నిల్వ చేయడం మున్సిపాలిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం. మున్సిపాలిటీ అధికారులు చెరువులో చెత్తనిల్వలు చేస్తే గ్రామస్థులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తాం.

రెవెన్యూశాఖ సూచన మేరకే చెత్తనిల్వలు చేశాం



ఆత్మకూరు మున్సిపాలిటీలో సేకరించిన చెత్తాచెదారాన్ని నిల్వ చేసేందుకు గానూ.. డంపింగ్ యార్డు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా చెత్తనిల్వలు కోసం స్థలాన్ని చూపించాలని రెవెన్యూశాఖకు కోరగా కరివేన చెరువు ప్రదేశాన్ని కేటాయించారు. వారి సూచన మేరకే చెరువు ప్రదేశంలో చెత్తనిల్వలు చేపడుతున్నాం.

- రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్, ఆత్మకూరు

'మెలకువలతోనే తెగుళ్ల నివారణ'

ఆత్మకూరు: పత్తిసాగులో మెలకువలు పాటించడం వల్ల తెగుళ్లను నివారించవచ్చునని మండల వ్యవసాయాధికారిణి హేమలత పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణ పరిసర పంటపొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి సాగుచేసిన రైతులకు పలు సూచనలు అందించారు. పొలంలో గులాబిరంగుకాయ తొలుచు పురుగు వల్ల 10 పత్తికాయల్లో రెండు కాయలు దెబ్బతిన్నట్లయితే నష్టపరిమితిస్థాయిలో ఉన్నట్లు నిర్ధారించుకోవచ్చునని తెలిపారు. వీటి నివారణకు పంటమార్పిడి పద్ధతులను రెండు, మూడేళ్లకోసారి పాటించాలన్నారు. తక్కువ కాలపరిమితి ఉన్న రకాలను ఎంపిక చేసి సకాలంలో విత్తుకోవడం ద్వారా గులాబిరంగు పురుగు ఉధ్రుతిని చాలావరకు తగ్గించవచ్చునని పేర్కొన్నారు. బీటీ పత్తిని విత్తేటప్పుడు ప్రతి ఐదు వరుసలకు ఒక నాన్‌బీటీ విత్తనాలను విత్తు వరుస వేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చునని తెలిపారు. పత్తిపంట విత్తన 45రోజుల నుంచి గులాబిరంగు పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4నుంచి8 లింగాకర్షణ బుట్టలను అమర్చితే పురుగులను తగ్గించవచ్చునని చెప్పారు. 20మిలీ క్వినాల్‌పాస్, 2.5మిలీ క్లోరిఫైరిపాస్, ప్రోఫినోపాస్ 2మిలీ, థయోడీకార్బ్ 1.5గ్రాముల చొప్పున లీటర్ నీటిలో కలిసి ఎకరానికి 200లీ టర్ల నీటితో ద్రావణాన్ని పిచికారి చేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మ బీటీఎం మహేష్, ఎంపీఈవో కళ్యాణి, సుప్రియ ఉన్నారు.

'అర్హులైన రైతులకు న్యాయం చేస్తాం'

పాములపాడు: నిప్పులవాగు విస్తరణలో భూములు కోల్పోయిన అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని కేసీ కెనాల్ ఈఈ మల్లికార్జున, తహసీల్దార్ నాగేంద్రరావులు అన్నారు. బుధవారం మండలంలోని వేంపెంట నిప్పులవాగు విస్తరణ పనులను పరిశీలించారు. విస్తరణ పనుల్లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందకపోవడంతో గత రెండురోజుల కిందట పనులను రైతులు నిలిపివేశారు. దీంతో క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కేసీ కెనాల్ ఈఈ, తహసీల్దార్‌లు నిప్పులవాగును పరిశీలించి రైతులతో మాట్లాడారు. పనులను ఆడ్డుకోవద్దని అర్హులైన రైతులందరికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాతబ్రిడ్జి కింది భాగం 5.070 కిమీ నుంచి నిప్పులవాగును 8.01 కిమీ వరకు విస్తరణ పనులు చేస్తున్నట్లు ఈఈ తెలిపారు. ఏడాది నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా.. తమకు న్యాయం జరుగలేదని కేసీ కెనాల్ ఈఈని గ్రామ రైతులు శిరన్న, జాన్, శ్రీనివాసులు నిలదీశారు. ఈయన వెంట ఏఈ బ్రహ్మారెడ్డి, వీఆర్వో సుగుణాకర్ ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్, కేసీ కెనాల్ ఈఈలు

'గిరిజనులకు 77ఆర్డీటీ గృహాలు మంజూరు'

కొత్తపల్లి: మండలంలోని ఎర్రమఠం చెంచు గూడెంలోని గిరిజనులకు రూరల్‌డెవలప్‌డెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) 77 గృహాలు మంజూరైనట్లు ఆర్డీటీ సెక్టార్ టీం లీడర్ ప్రతాపరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మాట్లాడుతూ.. ఎర్రమఠం చెంచుగూడేనికి 45, పాలెం చెరువు గూడేనికి 32 గృహాలు మంజూరైనట్లు వివరించారు. కొత్తపల్లి మండలంలో ఇప్పటికే పెద్దగుమ్మడాపురం, కొత్తపల్లి, చదరంపెంట చెంచుగూడేల్లో ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా చెంచులకు నాణ్యమైన గృహాలు నిర్మిస్తున్నామన్నారు. నంద్యాల ఉప ఎన్నికల కోడ్ అనంతరం నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ఒక్కో గృహానికి రూ.3లక్షల నిధులను వెచ్చిస్తున్నట్లు పేర్కొనానరు. అలాగే ఎర్రకుంట గూడేంలో కూడా 37 మంది చెంచులకు గృహాల మంజూరు కోసం స్థలసేకరణ కూడా చేయడం జరిగిందని అన్నారు. కాగా కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న 6, 7, 8 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు ఆర్డీటీ సంస్థ ద్వారా 50 సైకిళ్లు మంజూరైనట్లు సంస్థ సెక్టార్ టీం లీడర్ ప్రతాపరెడ్డి తెలిపారు. కొత్తపల్లి హైస్కూల్‌లో చదువుతున్న పరిసర గ్రామాల విద్యార్థినీ విద్యార్థులకు మాత్రమే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తామని వివరించారు. ఈయన వెంట కమ్యూనిటీ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్ ఉన్నారు.

తిమ్మనాయునిపేటలో ఉపాధి పనుల పరిశీలన

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని తిమ్మనాయుని పేట గ్రామంలో ఉపాధి పథకం ద్వారా చేపడుతున్న ఫారం పాండ్స్ పనులను ఎంపీడీవో శోభారాణి బుధవారం పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, అలాగే సీసీ రోడ్ల నిర్మాణాన్ని కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫారంపాండ్లను రైతులు అధికంగా తవ్వించుకోవాలన్నారు. వీటి వల్ల వర్షపు నీరు నిల్వ ఉండి పంటలకు నీటి బెట్ట వచ్చినప్పుడు ఈ కుంటల్లోని నీటి ద్వారా నీటి తడులు ఇచ్చుకొని పంటలు కాపాడుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఆమె వెంట ఉపాధి ఏపీవో గంగన్న పాల్గొన్నారు.

అసౌకర్యాల మధ్య అంగన్‌వాడీ కేంద్రాలు

- చీకటిలో మగ్గుతున్న బాల్యం
- అద్దె భవనాల్లో కేంద్రాల నిర్వహణ


అద్దె భవనంలో చదువుతున్న చిన్నారులు

సంజామల: అంగన్‌వాడీ కేంద్రాలు అసౌకర్యాల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. 3-5 సంవత్సరాల్లోపు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి బడి బాట పట్టించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఈ కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో ఉన్నా అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు, వంట గదులు నిర్మించలేదు.

మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 9 మజరా గ్రామాల్లో మొత్తం 39 అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. 22 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి. వీటిలో ఇటీవల వసంతాపురం, మిక్కినేని పల్లె, ఆకుమళ్ల, పేరుసోముల, రామిరెడ్డిపల్లె, నొస్సం కానాల గ్రామాల్లో ప్రభుత్వం ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి రూ.10లక్షలు వెచ్చించి సొంత భవనాలు నిర్మించింది. మండల వ్యాప్తంగా 17 అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవనాలు లేక అద్దెభవనాల్లో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన సంజామలలో 4 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 1వ కేంద్రానికి ప్రభుత్వం సొంత భవనం నిర్మించింది. ఈ కేంద్రంలో సౌకర్యాలు కరువయ్యాయి. భవనం శిథిలావస్థకు చేరుకుంది. మరుగుదొడ్డి ఉన్నా అది నిరుపయోగంగా మారింది. వంట గది లేక ఆరుబయటనే వంటావార్పు చేస్తున్నారు. కేంద్రాన్ని ఎస్సీ కాలనీలో చుట్టూ నివాస గృహాల మధ్య నిర్మించారు. దీంతో కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో గాలి, వెలుతురు తక్కువ కావడంతో విద్యార్థులు చీకట్లో మగ్గుతున్నారు. 2, 3, 4వ కేంద్రాలు అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. మండలంలోని 39 కేంద్రాల్లో 3-5 సంవత్సరాల్లోపు 1,230 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. 549 మంది గర్భిణులు, బాలింతలకు ఈ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అద్దె భవనాల్లోని కేంద్రాలు అసౌకర్యంగా మారాయి. ప్రభుత్వం అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


శిథిలావస్థకు చేరుకున్న సంజామల 1వ అంగన్‌వాడీ కేంద్రం

మరుగుదొడ్డి, వంట గదిని నిర్మించాలి



సంజామల 1వ అంగన్‌వాడీ కేంద్రంలో సౌకర్యాలు కరవయ్యాయి. ఎప్పుడో నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంది. చాలీ, చాలని ఇరుకు గదుల్లో అసౌకర్యాల మధ్య కేంద్రాన్ని నిర్వహస్తున్నాం. మరుగుదొడ్డి, వంట గదిని నిర్మించాలి.

- సుజాత, అంగన్‌వాడీ వర్కర్

అద్దె భవనంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాం



అద్దెభవనంలో అంగన్‌వాడీ సెంటర్ నిర్వహిస్తున్నాం. సంజామలలోని 4వ కేంద్రంలో వర్కర్‌గా పని చేస్తున్నాం. 2, 3, 4 కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నాం. 3, 4 కేంద్రాలను ఒకే భవనంలో నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి.

- సువర్ణ, అంగన్‌వాడీ వర్కర్

'డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె'



బనగానపల్లెలో ధర్నా చేస్తున్న పోస్టల్ సిబ్బంది

బనగానపల్లె: ఆల్ ఇండియా డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో బనగానపల్లె పోస్టాఫీసు ఎదుట సిబ్బంది తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరవదిక సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా తొలి రోజు బుధవారం యూనియన్ నాయకులు జయన్న, జగదీష్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలని ప్రభుత్వానికి నివేదించినా స్పందించకపోవడంతో సమ్మెకు పూనుకున్నట్లు వారు తెలిపారు. జీడీఎస్‌లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కామ్రేడ్స్ వెంకటరామిరెడ్డి, దాదాబాషా, రిజ్వాన్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సంజామల: ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు గురువారం నిరవధిక సమ్మె నిర్వహించారు. మండలంలోని పేరుసోముల తపాలా కార్యాలయం ఎదుట సమ్మెలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తపాలా ఉద్యోగులపై చిన్నచూపు చూస్తోందని వారు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తలాపా ఉద్యోగులు దస్తగిరి, కృష్ణమూర్తి, జోసెఫ్, శ్రీనివాసులు, కమాల్ బాషా, లక్ష్మీభాయి, హుస్సేని, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

బనగానపల్లె: మండలంలోని నందవరం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన యాదవ విద్యార్థులకు సంఘం అధ్యక్షుడు ఘన మద్దిలేటి యాదవ్ బుధవారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. విద్యార్థులు మోహన్‌బాబుకు, తేజేశ్వరీకి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున అందించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నాగశేషుడు, సంజీవులు, మోహన్, తిమ్మరాజు పాల్గొన్నారు.


బహుమతి ఇస్తున్న మద్దిలేటి యాదవ్

గొర్రెలకు గాలికుంటు వ్యాక్సిన్


వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ బ్రహ్మానందారెడ్డి

బనగానపల్లె: మండలంలోని నందవరం గ్రామంలో గొర్రెలు, మేకలకు నందవరం పశువైద్యాధికారి డాక్టర్ బ్రహ్మానందారెడ్డి ఆధ్వర్యంలో యూటీ, గాలి కుంటు నివారణ వ్యాక్సిన్ బుధవారం వేశారు. గ్రామానికి చెందిన 950 గొర్రెలు,మేకలకు గాలి కుంటు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గాలికుంటు, ఇతర వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్ వేయించాలని ఆయన సూచించారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి

కోవెలకుంట్ల: శ్రీకృష్ణ జయంతి వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి గుడిలో సోమవారం శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి బుధవారం వరకు ప్రత్యేక పూజలు, దీప ప్రవచనం నిర్వహించారు. బుధవారం సాయంత్రం అయ్యప్ప గుడి స్వామి వద్ద నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్, స్టేట్ బ్యాంకు రోడ్డు, పాండురంగస్వామి వీధితో పాటు పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు జెండాలు చేత పట్టుకొని భజనలు చేసుకుంటూ వెళ్లారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

గోరుమానుకొండ తండాలో వైద్యశిబిరం

బేతంచెర్ల: బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ తండాలో కర్నూలు మైక్యూర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం డీజీఎం శ్రీకాంత్ సమక్షంలో నిర్వహించారు. ఈ శిబిరంలో టీబీ, బీపీ, షుగర్ రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ వివిధ రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నాయన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు రూ. 5వేలు విలువ చేసే వైద్యసేవలను రూ. 1947కే అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో కో-ఆర్డినేటర్లు రఫీ, రఘు పాల్గొన్నారు.

పైపులైన్ మరమ్మతు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలోని తాగునీటి పథకం పైపులైన్‌కు బుధవారం మరమ్మతు పనులు చేపట్టారు. రెండు రోజుల క్రితం పైపులైన్‌కు రంధ్రం పడి నీరు వృథాగా పారుతుంటే 'తాగునీటి పథకం పైప్‌లైన్ లీకేజీ'పై ఆంధ్రజ్యోతి కథనాన్ని ప్రచురించింది. స్పందించిన సిబ్బంది పైపులైన్ మరమ్మతు చేపట్టారు.

'ఎస్సీలను కించపర్చడం తగదు'

అవుకు: ఎస్సీలను కించ పరుస్తూ మాట్లాడడం ప్రజాప్రతినిధులకు తగదని నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ కార్యదర్శి సత్యం ఖండించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణ రెడ్డి ఎస్సీలను ఉద్దేశించి మాట్లాడిన తీరు బాధాకరమన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 21న కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

ఇండియన్ డిజిటల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కోవెలకుంట్ల: జిల్లా స్థాయి యంగ్‌ముడో పోటీలు ఈ నెల 13వ తేదీన నందికొట్కూరులోని రవీంద్ర భారతి పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొనగా కోవెలకుంట్లలోని ఇండియన్ డిజిటల్ స్కూల్ విద్యార్థిని సుహాని వెండి పతకం, విద్యార్థి కౌసిక్ కాంస్య పతకం సాధించారని యంగ్‌ముడో మాస్టర్ ఓబులేసు బుధవారం తెలిపారు.

వీరిని పాఠశాల కరస్పాండెంట్ కృష్ణప్రియ, ఓబులేసు, రవికుమార్ అబినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ కృష్ణప్రియ

'మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు గుడ్లు'

కొలిమిగుండ్ల: మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వారంలో మూడుసార్లు కోడిగుడ్డు తప్పకుండా ఇవ్వాలని ఎంఈవో శ్రీధర్‌రావు బుధవారం తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన భోజనం పథకంలో మెనూ ప్రకారంగా ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో విద్యార్థులకు కోడిగుడ్డు ఇవ్వాలన్నారు. కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేస్తోందని, ఇప్పటికీ రెండు వారాలకు సంబంధించిన కోడిగుడ్లు, ఆయా పాఠశాలలకు అందచేశామన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లలకు కోడిగుడ్లు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని సూచించారు.

సుబ్బారెడ్డి కాలనీలో సమస్యల తిష్ఠ

● పట్టించుకోని అధికారులు, పాలకులు ● ఇబ్బందుల్లో కాలనీ ప్రజలు


సీసీ రోడ్డు లేక కంపచెట్ల మధ్య


తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజలు

బేతంచెర్ల: బేతంచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని బనగానపల్లె రహదారిలోని సుబ్బారెడ్డి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. తమ కాలనీల్లో తాగునీటి సమస్య, సీసీ రోడ్లు, వీధి దీపాలు లేక అంధకారంలో మగ్గుతూ తీవ్ర ఇబ్బంది పడుతున్నా పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలనీలో అంతర్గత రోడ్లు లేకపోవడంతో వీధుల్లో కంపచెట్ల మధ్యనే జీవనం సాగిస్తున్నామన్నారు. గత రెండు వారాల క్రితం ఈ కాలనీకి చెందిన మాబు, రహీం అనే తండ్రి కొడుకులు అనారోగ్యంతో మృత్యువాత పడ్డారన్నారు. వీధి దీపాలు లేకపోవడంతో బయటికి రావాలంటే విష పురుగుల భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రావాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మూడు రోజులకోసారి నీటిని పంచాయతీ అధికారులు వదలడంతో తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా తమ కాలనీలో మౌలిక వసతులతో పాటు వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులకు, సంబంధితాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు లేక ఇబ్బంది

తమ కాలనీలో రోడ్డు లేకపోవడంతో కంపచెట్ల మధ్య తిరగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కాలనీలో రోడ్డు సౌకర్యం కల్పించాలి.

- కిట్టి, సుబ్బారెడ్డి కాలనీ



వీధి దీపాలు లేక అంధకారంలోనే...

తమ కాలనీలో వీది దీపాలు లేక రాత్రి వేళల్లో అంధకారంలో మగ్గుతున్నాం. సుబ్బారెడ్డి కాలనీలో పంచాయతీ అధికారులు వీధి దీపాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

- రామ కేశవులు, సుబ్బారెడ్డి కాలనీ



'బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా..'


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగరాజు నాయుడు

బేతంచెర్ల: బేతంచెర్ల మండల పరిధిలోని గ్రామాలన్నింటిని బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో నాగరాజునాయుడు సూచించారు. బుధవారం తన కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజు నాయుడు పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆర్. కొత్తపల్లె, గోర్లగుట్ట, బుగ్గానిపల్లె, హెచ్ కొట్టాల గ్రామ పంచాయతీలు మినహా 16 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలను డిసెంబర్ ఆఖరు నాటికి వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనేలా ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. సిమెంట్‌నగర్, కనుమకిందికొట్టాల, సంకలాపురం గ్రామాల్లో పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేలా చూడాలన్నారు. అక్టోబరు 2వ తేదీలోగా ఎం.పెండేకల్, తవిశికొండ, ముద్దవరం గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయని వారిని గుర్తించి వారి జాబితాను మూడు రోజుల్లో తయారు చేయాలన్నారు. సమావేశంలో ఈవోఆర్డీ నాగేంద్రుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'టీడీపీ విజయం తథ్యం'

కోవెలకుంట్ల: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందారెడ్డి విజయం తథ్యమని కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాలలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటనలో కోవెలకుంట్ల టీడీపీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, ఓటర్లు టీడీపీకే మద్దతు పలుకుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మురళి, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిలేటి పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

బేతంచెర్ల: బేతంచెర్ల-కర్నూలు రహదారిలోని షిరిడీ సాయిబాబ దేవాలయం సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.16,500 స్వాధీనం చేసుకున్నట్లు బేతంచెర్ల ఎస్‌ఐ తిరుపాలు బుధవారం తెలిపారు. పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు బేతంచెర్ల తన సిబ్బందితో దాడి చేసి మధుకుమార్, మరో నలుగురిని అరెస్టు చేసినట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తిరుపాలు తెలిపారు. వీరిని గురువారం డోన్ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు.

'సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డు'

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలోని అధికారులకు సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున కర్నూలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టరు సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండలంలో తహసీల్దారు రామచంద్రా రెడ్డి, సీడీపీవో విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ రామసుబ్బన్న, కోవెలకుంట్ల సీఐ శ్రీనివాస రెడ్డి, 108 అంబులెన్స్ సిబ్బంది షబ్బీర్ హుస్సేన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల సిబ్బంది అవార్డు అందుకున్న అధికారులను పూలమాలలు, శాలువలను బుధవారం సత్కరించారు.

పేదల వివాహాలకు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న డాక్టర్ రామిరెడ్డి

కోవెలకుంట్ల: జిల్లా వైద్యుల సంఘం అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ రామిరెడ్డి బుధవారం పట్టణంలోని మూడు పేద కుటుంబాల్లో జరిగే వివాహాలకు రూ. 15వేలు ఆర్థికసాయం చేశారు. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన దివంగత దూదేకుల మాబుసా, హుస్సేనమ్మ కుమార్తె వివాహానికి, స్వామినగర్‌కు చెందిన దివంగత బాలస్వామి, వరాలు కుమార్తె సుబ్బమ్మ వివాహానికి, సంతపేటకు చెందిన ముల్లా మాబు కుమార్తె వివాహానికి ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలు ప్రకారం అందించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస నాయక్, పాండురంగ స్వామి ఆలయ కమిటీ మెంబర్ కంభం నాగేష్, టీడీపీ నాయకులు బాలరాజు, నాగవర్ధన్, రఘు, వలి, సరోజ, సుబ్రహ్మణ్యం, సంజన్న, మాజీ వార్డుసభ్యుడు బాలరాజు పాల్గొన్నారు.

'గులాబీ పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి'


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రీకృష్ణ

అవుకు: బీటీ ప్రత్తి పంట సాగుచేసిన రైతులు గులాబీ రంగు పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి శ్రీకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు, జూనుంతల, కొండమనాయునిపల్లె, కునుకుంట్ల గ్రామాల్లోని రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తి పంట 45 రోజుల్లో పూత దశకు చేరుకునే తరుణంలో ఈ పురుగు ఆశిస్తుందన్నారు. పెద్ద పురుగులో మొగ్గలపై గుడ్లు పెట్టడం వల్ల చిన్న పురుగులు పూత, కాయ లోపలి భాగాల్లోకి చొచ్చుకెళ్లి తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయన్నారు. నివారణ కోసం ట్రైకోగ్రామ పరాన్న జీవులను ఎకరాకు 60వేల సంఖ్యలో విడుదల చేయాలన్నారు. అలాగే 5 ఎంఎల్ వేప కషాయాన్ని లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు సావిత్రి, అమృత, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బస్సులు ఆపకపోవడంతో ఎమ్మార్పీఎస్ నిరసన


ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బేతంచెర్ల: బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె, బుక్కాపురం గ్రామాలకు చెందిన విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లేందుకు డోన్ ఆర్టీసీ బస్సులు నిలుపకపోవడంతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. రంగాపురం ఉన్నత పాఠశాలకు వెళ్తేందుకు కొత్తపల్లె, బుక్కాపురంకు చెందిన విద్యార్థులకు డోన్ ఆర్టీసీ బస్సులు నిలుపక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బేతంచెర్లలో నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని బేతంచెర్ల సీఐ కంబగిరి రాముడు దృష్టికి ఎమ్మార్పీఎస్ నాయకులు, విద్యార్థులు తీసుకొని వెళ్లగా ఆర్టీసీ బస్సు డ్రైవర్లను స్టేషన్‌కు పిలిపించి డోన్ ఆర్టీసీ డీఎంతో సీఐ కంబగిరి రాముడు మాట్లాడి విద్యార్థుల కోసం బస్సులు నిలపాలన్నారు. అందుకు డీఎం బస్సులు నిలుపుతామని చెప్పడంతో సమస్య పరిష్కారం అయింది.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి పోలీసులకు అప్పగింత

బేతంచెర్ల: బేతంచెర్ల పట్టణంలో పాఠశాలలు, కళాశాలకు వెళ్లే బాలికలు, యువతులపై అసభ్యంగా ప్రవర్తిరించిన ఓ వ్యక్తిని బుధవారం స్థానికులు పోలీసులకు అప్పగించారు. కూరగాయల మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న హనుమంతరెడ్డి అనే వ్యక్తి తమ వీధిలో వెళ్లే బాలికలు, యువతులపై అసభ్యంగా మాట్లాడుతూ వారిపై అశ్లీల చేష్టలు చేస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో వారి తల్లిదండ్రులు ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు హనుమంతరెడ్డికి దేహశుద్ధి చేశారు.

మంత్రిని బర్తరఫ్ చేయాలి

డోన్(రూరల్): ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాగులరాముడు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎరుకల హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం బాధాకరమన్నారు. రామయ్య, మద్దిలేటి, సుంకన్న, బొజ్జన్న పాల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: లై
శ్రీనివాస : మాయామాల్

రోడ్లనూ వదల్లేదు..!

రోడ్లపైనే ఇండ్ల నిర్మాణం ● ఇరుకుగా మారిపోతున్న వీధులు ● పట్టని మున్సిపల్ అధికారులు



స్వీపర్స్ కాలనీలో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్న దృశ్యం



శ్రీరామథియేటర్ ఎదురుగా ఇరుకుగా మారిన వీధి

డోన్: పట్టణంలో రోడ్లను కూడా ఆక్రమించేస్తున్నారు. అడుగడుగునా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. ఇష్టారాజ్యంగా రహదారుల రస్తాలను ఆక్రమణ చేస్తున్నారు. దీంతో వీధులు ఇరుకుగా మారిపోతున్నాయి. అయినా మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. డోన్ మున్సిపాలిటీకి గ్రేడ్-2 హోదా లభించింది. అదే స్థాయిలోనే పట్టణ జనాభా కూడా పెరుగుతోంది. దీంతో భవన సముదాయ, గృహ నిర్మాణాలు ఊపందుకున్నాయి. కాలనీల్లో ర హదారుల కోసం స్థలాలను వదులుతున్నారు. అయితే ఈ రోడ్ల స్థలాలను కూడా వదలకుండా యథేచ్ఛగా ఆక్రమణలు చేస్తున్నారు.

జోరుగా రోడ్ల స్థలాల ఆక్రమణ:
పట్టణంలో రోడ్ల స్థలాల ఆక్రమణ మితిమీరిపోయింది. రహదారుల కోసం వదిలిన స్థలాల్లో అక్రమ నిర్మాణాల జోరుకు అడ్డే లేకుండా పోయింది. వాస్తవానికి మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం రహదారుల కోసం వదిలిన స్థలాలకు లో బడి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే నిర్మాణాలు చేపట్టే యజమాను లు నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు. రోడ్ల స్థలాలను ఆక్రమించి విచ్చలవిడి గా నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టణంలోని ఏ కాలనీలో చూసినా ఇదే పరిస్థి తి కనిపిస్తోంది. దీంతో కాలనీల్లోని రోడ్లు కుచించుకపోతున్నాయి. వీధులు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి.

చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు:
పట్టణంలో రోడ్ల స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా.. మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి. పట్టణంలోని కాలనీల్లో చే పట్టే నిర్మాణాలు నిబంధనలకు లోబడి ఉన్నాయా లేదా అన్నది మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంది. అయితే రోడ్ల స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. రహదారుల స్థలాల్లో నిర్మాణాల వల్ల వీధులు ఇరుకుగా మారుతున్నా తమకేమీ పట్టనట్లు సంబంధితాధికారులు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా పట్టణంలో ఇలాంటి నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధం: సీపీఐ

డోన్(రూరల్): డోన్ మండలం ఎద్దుపెంట పంచాయతీలోని బి.రామదుర్గం గ్రామంలో పంట నష్టపరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు, పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ అన్నారు. బుధవారం పంట నష్టపరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలను అరికట్టాలని మండల వ్యవసాయాధికారి బాలవర్ధిరాజుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సుంకయ్య, మోటారాముడు, రైతులు పాల్గొన్నారు.

'మహాసభలను జయప్రదం చేయండి'

డోన్(రూరల్): డోన్‌లో 20న నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల సంఘం 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంకయ్య, ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిన్నరహిమాన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నా యకులు లక్ష్మీనారాయణ, చిన్నా, అబ్బాస్, దస్తగిరి, ఈశ్వర్ పాల్గొన్నారు.

డోన్ ఎస్‌బీఐకు అవార్డులు



అవార్డు అందుకుంటున్న మేనేజర్

డోన్: డోన్ ఎస్‌బీఐ మేనేజర్ యశోధకృష్ణారావుకు పలు అవార్డులు దక్కాయి. గత ఏడాది ఆలిండియా లెవల్‌లో వ్యవసాయ రుణాల రికవరీలో డోన్ ఎస్‌బీఐ మొదటి స్థానంలో నిలిచింది. దీంతో మేనేజర్‌కు బెస్ట్ పర్‌ఫామెన్స్ అవార్డు దక్కింది. అదే విధంగా ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్‌కు సంబంధించి ఎక్కువ సంఖ్యలో మెంబర్‌షిప్ చేయించినందుకు బ్రాంచ్ మేనేజర్‌కు ఎక్సలెన్స్ అవార్డు లభించింది. 71 స్వతంత్య వేడుకల సందర్భంగా కర్నూలులో కలెక్టర్ అవార్డులను అందజేశారు.

చెరువులకు వరద నీరు



డోన్: ఎన్నో ఏళ్ల తర్వాత చెరువులకు జలకళ వచ్చేసింది. డోన్ మండలంలోని చెరువులకు నీళ్లొచ్చాయ్. మంగళవారం రాత్రి డోన్ మండలంలో భారీ వర్షం కురిసింది. ఈ ఖరీఫ్‌లో మొదటిసారిగా 37.2ఎంఎం వర్షపాతం నమోదైంది. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఒట్టిపోయిన చెరువులకు నీళ్లు వచ్చాయి. ఐదేళ్ల తర్వాత అబ్బిరెడ్డిపల్లె చెరువుకు మూడడుగుల నీళ్లు చేరాయి. దీంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. అదే విధంగా యాపదిన్నె చెరువుకు నాలుగు అడుగుల నీళ్లు వచ్చాయి.

వినాయక నిమజ్జనానికి తప్పిన నీటి కష్టాలు:
వినాయక విగ్రహాల నిమజ్జనానికి నీటి కష్టాలు తప్పాయి. ఈ నెల 25వతేదీన వినాయక చవితి వేడుకలు జరుగనున్నాయి. 27న వినాయక విగ్రహా నిమజ్జనం కార్యక్రమం ఉంది. అబ్బిరెడ్డిపల్లె చెరువులో నీళ్లు లేకపోవడంతో విగ్రహాల నిమజ్జనానికి ఇతర చెరువులకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అబ్బిరెడ్డిపల్లె చెరువుకు మూడు అడుగుల నీరు రావడంతో విగ్రహాల నిమజ్జనానికి నీటి కష్టాలు తప్పాయి.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

డోన్: ప్రభుత్వం సీపీఎస్(కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానాన్ని రద్దు చేయాలని ఏపీజేఏసీ జనరల్ సెక్రటరీ, ఏపీసీపీఎస్ఈఏ జిల్లా ఉపాధ్యక్షుడు రామానాయుడు డిమాండ్ చేశారు. వచ్చే నెల 1న విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని సంబంధించిన వాల్‌పోస్టర్లను బుధవారం పట్టణంలోని సబ్‌ట్రెజరీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ డోన్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, కార్యదర్శి నాగన్న, కోశాధికారి గిరిధర్, సభ్యులు సుమన్, శేఖర్, మాదయ్య, అయ్యసామి, రామాంజనేయులు, మధుశేఖర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఏడీ రాఘవరెడ్డికి గాయాలు

వెల్దుర్తి: వెల్దుర్తిలోని తిక్కతాత గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో డోన్ వ్యవసాయ ఏడీ నవీన్‌బాబు కు గాయాలయ్యాయి. బుధవారం విధుల నిమిత్తం కా రులో కర్నూలు నుంచి డోన్‌కు వస్తుండగా వెల్దుర్తి సమీపంలోని తిక్కతాత గుడి వద్ద రాంగ్‌రూట్‌లో ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టారు. కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో తీవ్ర ప్రమాదం తప్పి కాలుకు గాయాలయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. తహసీల్దార్ రామాంజనేయులునాయక్ ప్రమాద విషయాన్ని తెలుసుకొని ఆయనను పరామర్శించారు.

'విద్యాభివృద్ధికి చేయూతనిస్తాం'

డోన్: విద్యాభివృద్ధికి చేయూతనిస్తుందని డోన్ ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీకాలనీలోని ప్రాథమిక పాఠశాలకు ధారా మాధవరెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫ్యాన్, డస్ట్‌బిన్, టేబుల్, విద్యార్థులకు పలకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కావునా తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రజిని, సభ్యులు ఆలా క్రిష్ణవేణమ్మ, సూర్యకుమారి, సౌజన్య, అనంతలక్ష్మి, శైలజా, జకీరాబేగం, సువర్ణమ్మ, మల్లిక పాల్గొన్నారు.

'పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్ విరాళం'

ప్యాపిలి: ప్యాపిలి పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌కు పారిశ్రామికవేత్త ఎస్.ఎల్.మధుసూధన్‌మూర్తి రూ.లక్ష విలువ చేసే డిజిటల్ ప్రొజెక్టర్, ఎక్విప్‌మెంట్‌స విరాళంగా అందజేశారు. బుధవారం పట్టణంలోని సరస్వతి శిశుమందిరంలో సైన్స్‌ఫెయిర్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఎల్.మధుసూధన్‌మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు రాముడు, రామాంజనేయులు, రంగనాథ్, ప్రధానాచార్యులు విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

'రైతులను విస్మరిస్తే సహించం'

డోన్(రూరల్): రైతులను విస్మరిస్తే సహించమని, వారి సమస్యలపై ఉద్యమిస్తామని సీఐటీయూ, అనుబంధ సంఘాల నాయకులు ఎల్లయ్య, సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, రామాంజనేయులు హెచ్చరించారు. బుధవారం రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తిగా రుణమాఫీని అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ నిధులను వేరే పథకాలకు మళ్లించి ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే ఉద్యమిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆ యా సంఘాల నాయకులు కొండయ్య, ఘనమద్దిలేటి, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, రహంతుల్లా, భాస్కర్‌రెడ్డి, ఆనందరావు, నాగన్న, బాలు, రమణారెడ్డి పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోండి

● విద్యార్థినులకు ఎంపీ బుట్టా రేణుక సూచన

కర్నూలు(న్యూసిటీ): విద్యార్థినులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎంపీ బుట్టా రేణుక అన్నారు. ఇటీవల బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వక్తృత్వ పోటీల్లో విజేతలకు బుధవారం ఆమె కార్యాలయంలో జ్ఞాపికలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకి బుట్టా ఫౌండేషన్ ద్వారా ఎల్ఎల్ఎల్ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని, ఆంగ్లం, గణితం మెళకువలు నేర్పిస్తామని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ రాజేష్, రాయలసీమ ఎయిడెడ్ పాఠశాల హచ్ఎం సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న ఎంపీ



జాఫ్రీన్‌ను అభినందిస్తున్న ఎంపీ బుట్టా

జాఫ్రీన్‌కు అభినందనలు..

డెఫ్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన కర్నూలు క్రీడాకారిణి షేక్ జాఫ్రీన్‌ను ఎంపీ బుట్టా రేణుక బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. గత రెండు సంవత్సరాల నుంచి జాఫ్రీన్ ఆట గురించి వివిధ మంత్రిత్వ శాఖలు, శాప్ వద్ద ప్రస్తావించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని, అందుకు తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

అభినందనలు

కర్నూలు(న్యూసిటీ): స్వాతంత్ర్య దినోత్సవాలలో కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారం అవార్డు అందుకున్న కర్నూలో డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావుకు పోస్టల్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. ప్రధాన తపాలా కార్యాలయంలో బుధవారం సుబ్బారావుకు బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్‌లు నాగానాయక్, నాగమధురిమ, ఎంఎస్‌కే గుప్త, సిబ్బంది లలిత, రాణి, శోభారాణి, ప్రసాద్, తిప్లానాయక్, సత్యం, సాయి, శ్రీధర్, తులసి పాల్గొన్నారు.



పోస్టల్ సూపరింటెండెంట్‌కు ఉద్యోగుల అభినందనలు

ట్రాన్స్‌కో ఉద్యోగులకు బహుమతులు

కర్నూలు(రాజ్‌విహార్): ట్రాన్స్‌కో కార్యాలయంలో ఉద్యోగులకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్ఈలు గౌరీశంకర్, కోటేశ్వరరావు బహుమతులు అందజేశారు.



బహుమతులు అందజేస్తున్న ప్రదానం

‘దళితులపై వివక్ష దారుణం’

కర్నూలు(సీ.క్యాంప్): చిరుమాన్‌దొడ్డి గ్రామంలో దళితులను ఆలయంలోనికి ప్రవేశించకుండా అడ్డుకున్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని కేవీపీఎస్, డీవైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు నాగేశ్వరరావు రామన్న, రామక్రిష్ణుడు మాట్లాడుతూ ఆస్పరి మండలం చిరుమాన్ దొడ్డి గ్రామంలో దళితులను స్థానిక దేవాలయంలోకి రాకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కులవివక్షత చూపడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు ప్రతాప్, బాలన్న, ఉరుకుందు, రంగస్వామి, చంద్రుడు, యల్లప్ప, టీపీ శీలన్న పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద కేవీపీఎస్, డీవైఎఫ్ఐ ధర్నా

సీ.క్యాంప్ రైతు బజార్

బుధవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	40
వంకాయ	30-34
బెండ	14
పచ్చిమిర్చి	28-34
కాకర	18
బీర	14
క్యాలీఫ్లవర్	40
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	12
ఆలు	20
ఉల్లి	20-24
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	40
ముల్లంగి	20
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)



అడుగడుగునా ఇలాంటి గుంతలే..

ప్రమాద బస్తీ

● వరదల సమయంలో గుంతలు పడిన రోడ్లు
● ఏడేళ్లుగా మరమ్మతు చేయని అధికారులు
● పాతబస్తీలో ఇబ్బందిపడుతున్న ప్రజలు



దెబ్బతిన్న రోడ్డు

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని పాతబస్తీలో రోడ్లు గుంతలమయంగా మారాయి. 2009 నాటి వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లను ఇప్పటికీ మరమ్మతు చేయలేదు. దీంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా వన్‌టౌన్ నుంచి నాలుగు రస్తాల కూడలి, కుమ్మరివీధి, మేడం వారి సత్రం, పెద్దపడకనా, పూలబజార్ తదితర ప్రాంతాల్లో రోడ్లు ప్రమాదకరంగా మారాయి. రాత్రి పూట పడి గాయపడుతున్నారు. పలు వీధుల్లో కొళాయి పైపులైన్ కోసం సీసీ రోడ్డు తవ్వి వదిలేశారు. శుభకార్యాల సమయంలో షామియానాలు వేసుకొనేందుకు రోడ్డుపై గుంతలు తవ్వి మళ్లీ పూడ్చడం లేదు. కొద్దిపాటి వర్షం కురిసినా కాలువల్లోని మురుగునీరు రోడ్లపై పొంగి పొరుతోంది. గుంతల్లో నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. రోడ్లపై అపరిశుభ్రత కారణంగా ఈగలు, దోమలు ప్రబలుతున్నాయి. పందుల సంచారం అధికమైంది. పాతబస్తీ ప్రాంతం వ్యాపార, వాణిజ్య లావాదేవీలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈప్రాంతంలో శిధిలావస్థలో ఉన్న రోడ్లు మరమ్మతుచేయని కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారులు స్పందించి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


ఇబ్బంది పడుతున్నాం



2009 వరదల సమయంలో పాత బస్తీ రోడ్లు గుంతలు పడి దెబ్బతిన్నాయి. అప్పటి నుంచి నేటి వరకు రోడ్లు మరమ్మతు చేయలేదు. దీనికి తోడు కొళాయి పైపుల కోసం రోడ్లు తవ్వి అలాగే వదిలేస్తున్నారు. దీంతో రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఇబ్బంది పడుతున్నాం.

- రెహమాన్, స్థానికుడు

గాయపడుతున్నారు..



సైకిల్‌పై పాఠశాలకు వెళ్లివచ్చే విద్యార్థులు గుంతల్లో పడి గాయపడుతున్నారు. రాత్రిపూట గుంతలు కనబడక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నాయి. రోడ్లపై కనీసం ప్యాచ్‌వర్క్ చేయించాలని అధికారులకు విన్నవించినా స్పందించడం లేదు. ఇప్పటికైనా రోడ్లు మరమ్మతులకు చర్యలు చేపట్టాలి.

- మల్లిఖార్జున, టీచర్

‘మరుగుదొడ్లు ప్రారంభించాలి’

కర్నూలు(కార్పొరేషన్): శరీన్‌నగర్‌లో మహిళల సామూహిక మరుగుదొడ్లు వెంటనే ప్రారంభించాలని సీపీఎం నాయకులు డిప్యూటీ కమిషనర్ పాండు రంగారావుకు వినతి పత్రం సమర్పించారు. పార్టీ నాయకులు సుధాకరప్ప, ఏసు, సుశీలమ్మ ఆధ్వర్యంలో కాలనీ మహిళలు బుధవారం ఆయనను కలిశారు. శరీన్ నగర్ పరిధిలోని స్వామినగర్‌లో మహిళల మరుగుదొడ్లు ఏడాది క్రితం పునర్నిర్మించారని, నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశామని, త్వరలో ప్రారంభిస్తామని చెప్పి ఇంతవరకూ చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిచాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ మహిళలు గోవర్ధనమ్మ, ఎస్తేరమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	102	30	244	173
బెంగళూరు	30	33	197	192
చెన్నై	0	32	66	30
విజయవాడ	0	0	256	151

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

కేవీ విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న కేవీ సుబ్బారెడ్డి

కర్నూలు(ఎడ్యుకేషన్): హైదరాబాద్ గోదావరి పాలిమర్స్ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం జరిగింది. చైర్మన్ సుబ్బారెడ్డితో పాటు 56 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది, డీలర్ కుసుమ హరనాథ్, గోదావరి పాలిమర్స్ కుమార్, రవి, నరసింహ, నాగేశ్వర రావు, రత్నప్రసాద్, శేషఫణి, బీటెక్, బీ ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

కేవీఆర్ కళాశాలలో ఐజీ

కర్నూలు(ఎడ్యుకేషన్): కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పనులను రాయలసీమ జోన్ ఐజీ ఇక్బాల్ బుధవారం పరిశీలించారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో వారం నుంచి కళాశాలలో చెత్తచెదారం కంపచెట్లను తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. కళాశాలను దత్తతగా తీసుకొని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు పోలీసు అధికారులు కృషి చేస్తున్నారు. ఐజీ ఇక్బాల్ వెంట ఎస్పీ గోపీనాథ్ జెట్టి, డీఎస్పీ రమణమూర్తి సీఐ డేగల ప్రభాకర్, ఎస్ఐ పవన్, ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖాదర్, అధ్యాపకులు ఉన్నారు.

నిజాయితీకి మారుపేరు కోట్ల



కోట్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న రెడ్డి యువజన సంఘం నాయకులు

● రెడ్డి యువజన సంఘం ఘన నివాళి

కర్నూలు (కల్చరల్): మాజీ ముఖ్యమంత్రి, పెద్దాయనగా ఖ్యాతిగాంచిన కోట్ల విజయభాస్కర రెడ్డి నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిపోతారని జిల్లా రెడ్డి యువజన సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. బుధవారం విజయ భాస్కర రెడ్డి జయంతి సందర్భంగా స్థానిక కిసాన్ ఘాట్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోట్ల సమాధి వద్ద పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ కోట్ల విజయ భాస్కర రెడ్డి నీతికి, నిజాయితీకి నిలువెత్తు రూపంగా కోట్లాది ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని శ్లాఘించారు. ఇప్పటి రాజకీయ నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మనోహర్ రెడ్డి, సంపతి లక్ష్మీకాంత్ రెడ్డి, హనుమంతరెడ్డి, సర్వేశ్వర రెడ్డి, జై భరత్ రెడ్డి, లోకేశ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, టి. ప్రతాప్‌రెడ్డి, వై. రాంభూపాల్ రెడ్డి, పల్లె శశిధర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి: ఎంపీ టీజీ

కర్నూలు(కార్పొరేషన్): మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ సూచించారు. బిర్లా కాంపౌండ్‌లోని కృష్ణకాంత్ ప్లాజాలో డీలా గార్మెంట్ శిక్షణ, ఉపాధి కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనింగ్‌పై శిక్షణనిచ్చి వారికి ఉపాధి కల్పించే విధంగా సంస్థను ప్రారంభించడం అభినందించదగ్గ విషయమన్నారు. మహిళలు స్వశక్తితో జీవించే విధంగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత సంస్థ నిర్వాహకులపై ఉందన్నారు. ఇందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీలా గార్మెంట్స్ నిర్వాహకురాలు నీరజ, ఫాస్టర్ వరప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ టీజీ వెంకటేశ్

మెగా అభిమానుల రక్తదానం

కర్నూలు(హాస్పిటల్): ఈ నెల 22న మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా సాయిధరమ్‌తేజ్ ఫ్యాన్స్ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కర్నూలు సిటీ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.భరత్ నేతృత్వంలో రక్తదానం చేశారు. ప్రతి ఏటా రక్తదానం చేస్తున్నామని తెలిపారు.



రక్తదానం చేసిన అభిమానికి శీతల పానీయం..

వీపూరికి భాగవత రత్న పురస్కారం



పురస్కారం అందుకుంటున్న వీపూరి వెంకటేశ్వర్లు

కర్నూలు(కల్చరల్): హైదరాబాద్‌లోని తెలుగు భాగవత ప్రచార సమితి కర్నూలుకు చెందిన డాక్టర్ వీపూరి వెంకటేశ్వర్లుకు భాగవత రత్న పురస్కారాన్ని అందజేసింది. రవీంద్రభారతిలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగవతంపై ప్రముఖ సాహితీవేత్తలు కణాథ, అమరవాది సుబ్రహ్మణ్యం శర్మ, పుచ్చామల్లిక్, బండి శ్రీనివాసశర్మ తదితరులు ప్రసంగించారు. తెలుగు భాగవత ప్రచార సమితి నిర్వాహకుడు ఊలపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లుకు భాగవత రత్న పురస్కారం, కంప్యూటర్ టాబ్లెట్ బహుమతిగా అందజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.



నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో బైఠాయించిన మహిళలు

జల పోరాటం

● 12 రోజులగా తాగునీరు రాలేదు
● కార్పొరేషన్ వద్ద ఖాళీ బిందెలతో ధర్నా

కర్నూలు(కార్పొరేషన్): 49వ వార్డు సాయిబాబా సంజీవయ్య నగర్‌లో తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు మహేంద్ర, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 రోజులుగా కాలనీకి నీళ్ల సరఫరా చేయడం లేదని అన్నారు. నగర పాలక అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల వసూళ్లలో చూపే శ్రద్ధ ప్రజాసమస్యల పరిష్కారంలో చూపడం లేదని విమర్శించారు. పన్నులు కట్టకపోతే ఇంటికి తాళం వేస్తామని అధికారులు బెదిరిస్తున్నారని, తాగునీరు ఇవ్వకపోతే ప్రజలు కార్పొరేషన్ కార్యాలయానికి తాళం వేస్తారని హెచ్చరించారు. సమస్యలు విన్నవించేందుకు ప్రజలు వస్తే కమిషనర్ అందుబాటులో ఉండడం లేదన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కమిషనర్ ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని కాలనీ మహిళలు హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులిజాకబ్, శాలు, బాబు, మహిళలు పాల్గొన్నారు.

బదిలీ ఆపాలని ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్థులు, విద్యార్థులు

కర్నూలు(ఎడ్యుకేషన్): కోసిగి మండలం వందగల్లు ఎంపీయుపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధనరాజును బదిలీని నిలిపివేయాలని గ్రామస్థులు, విద్యార్థులు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట వారు బుధవారం ఆందోళన చేశారు. ప్రధానోపాధ్యాయుడు ధనరాజు తమ పాఠశాలను అనేక విధాలుగా అభివృద్ధి చేశారని, గుణాత్మక విద్య, మౌళిక వసతులు, వనరుల సమీకరణలో చొరవ చూపి పాఠశాలను అభివృద్ధి చేశారని వారు తెలిపారు. ఆయన కృషివల్ల తమ పాఠశాల ఉన్నత పాఠశాలకు అప్‌గ్రేడ్ అయిందని వారు తెలిపారు. ఉన్నత పాఠశాల ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణ కూడా పూర్తి అయిందని అన్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా ధనరాజును తమ పాఠశాల నుంచి కంబలదిన్నె పాఠశాలకు బదిలీ చేశారని, బదిలీని రద్దు చేసి తమ గ్రామంలోనే కొనసాగించాలని విద్యార్థులు, గ్రామస్థులు విద్యాశాఖ అధికారికి విన్నవించారు. అనంతరం డీఈఓ ఏడీ అనూరాధకు వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేశవరెడ్డి విద్యార్థులు



బేస్‌బాల్ క్రీడాకారులతో కేశవరెడ్డి హెచ్ఎస్ ప్రిన్సిపాల్

కర్నూలు(స్పోర్ట్స్): కడప జిల్లా జమ్మలమడుగులో ఈనెల 18 నుంచి జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు శ్రీలక్ష్మినగర్ కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పూర్ణచంద్ర, హేమంత్, అయానుద్దీన్, శ్రీభగత్, అఖిల్, ఎస్ఎం హాది, కే.సాయిరాం, ఎస్ఎండీ రజీ, అమానుద్దీన్ ఎంపికైనవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా బుధవారం విద్యాసంస్థల డైరెక్టర్ భరత్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ మల్లికార్జుననాయుడు క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అజీజ్, పీఈటీ ఈశ్వర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం నిధులపై ఆడిట్

కర్నూలు(హాస్పిటల్): జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లెక్కలపై వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆడిట్‌ను నిర్వహించారు. 2016-17కు సంబంధించి సుప్రిత్, సూర్య తేజతో కూడిన నేషనల్ హెల్త్ మిషన్ ఆడిట్ బృందం ఆడిట్ వివరాలను సేకరించింది. 2016-17లో జరిగిన అభివృద్ధి పనుల లెక్కల వివరాలను సేకరించారు.

మంత్రి పదవి నుండి తొలగించాలి: మాల మహానాడు



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు నాయకులు

కర్నూలు(సీ.క్యాంప్): ఎస్సీ, ఎస్టీలను చులకన చేసి మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల మహానాడు అధ్యక్షుడు సుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ మంత్రిగా ఉంటూ దళితుల గురించి హీనంగా మాట్లాడటం తగదని అన్నారు. మంత్రి మాటలనుబట్టి చూస్తుంటే ఎస్సీలు, ఎస్టీలపై ప్రభుత్వాలకు, పార్టీలకు ఎంత గౌరవం ఉందో అర్థమవుతోందని అన్నారు. అవమానకరంగా మాట్లాడిన మంత్రి తక్షణమే దళితులకు క్షమాపణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ఓబులేష్, కైలాష్‌నాయక్, బాలసుంధరం, శ్రీనివాసులు, మునయ్య, రాజు, రవిప్రతాప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీకి వినతి పత్రం అందజేస్తున్న సాధన కమిటీ నాయకులు

హామీ కాదు.. ఉత్తర్వు కావాలి

● నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రాలను కర్నూలులో ఏర్పాటు చేయాలి

● ఎంపీ బుట్టా రేణుకకు సాధన కమిటీ వినతి

కర్నూలు (కల్చరల్): నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రాలను కర్నూలులో ఏర్పాటు చేసేందుకు హామీ కాకుండా ఉత్తర్వులు వచ్చేలా కృషి చేయాలని నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రాల సాధన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మనోరాజు, జి.నరసింహ కర్నూలు ఎంపీ బుట్టా రేణుకకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సాధన కమిటీ గౌరవ సలహాదారు డాక్టర్ కె.చెన్నయ్య, ముఖ్య సలహాదారులు పి. లింగేశ్వర రెడ్డి, గడిగ ప్రసాద్, ఉపాధ్యక్షులు ప్రసాద శర్మ, ఎల్లా గువేరా, చేనేత కార్మిక సంఘం నాయకుడు జేఏస్ శేషన్న బృందం ఎంపీ బుట్టా రేణుకని ఆమె నివాస గృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కర్నూలు నగరం వైద్య విద్యకు పెట్టింది పేరని, నీట్ పరీక్ష కేంద్రం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన తీరు శాస్త్రీయంగా లేదని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు కేవలం 6 కేంద్రాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్‌కు 8, మహారాష్ట్రకు 11, కర్నాటకకు 8, తమిళనాడుకు 8 కేంద్రాలు ఉన్నాయని, వీటితో పోలిస్తే పరీక్షలు రాసే విద్యార్థులతోపాటు జనాభా, పరీక్ష కేంద్రాల దూరం మనకే ఎక్కువని తెలిపారు. ఈ పరిస్థితుల్లో నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. కర్నూలులో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తే రాయలసీమ నాలుగు జిల్లాలతోపాటు బళ్లారి, రాయచూరు, గద్వాల, వనపర్తి జిల్లాల వారికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల ఏర్పాటుపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గత రెండేళ్లుగా హామీ ఇస్తున్నా, ఒక్కడుగు ముందుకు పడటం లేదని వారు విమర్శించారు. తమకు కావాల్సింది హామీలు కావని, ఉత్తర్వులు ఇప్పించాలని ఎంపికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అందుకే.. మమ్మల్ని పిలవలేదు

● మేం ప్రచారం చేస్తే ముస్లింలు ఓట్లు వేయరట: బీజేపీ

కర్నూలు(ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో ముస్లిం వర్గాల ఓట్లు పడవనే భయంతోనే తెలుగుదేశం పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులను ప్రచారానికి పిలవలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కపిలేశ్వరయ్య అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాలలో ముస్లిం ఓటర్లు అధికంగా ఉన్నారని, బీజేపీ నాయకులను ప్రచారానికి పిలిస్తే వారు ఓట్లు వేయరనే భయంతోనే టీడీపీ నాయకులు తమను పిలవడం లేదని భావిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ, టీడీపీ మధ్య పొత్తు ఉన్నా బీజేపీ నాయకులను ఉప ఎన్నికలకు పిలవడం లేదని తెలిపారు. గతంలో రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో బీజేపీ శ్రేణులు తెలుగుదేశం పార్టీతో కలిసి ప్రచారం చేశాయని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికల్లో బీజేపీని పక్కన పెట్టారని ప్రచారం జరుగుతోందని, ఉప ఎన్నిక ప్రచారానికి ఆహ్వానిస్తే ఇప్పటికైనా అక్కడికి వెళ్లి మద్దతును ఇస్తామని తెలిపారు. బీజేపీ, టీడీపీ మధ్య పొత్తు ఉందని, ఎలాంటి అనుమానాలకు తావులేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రమేష్, డీవీ సుబ్బారెడ్డి, మీడియా ఇన్‌చార్జి నరసింహ వర్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో

ఏడీఈకి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

కర్నూలు(రాజ్‌విహార్)

విద్యుత్ శాఖ జోన్ డివిజన్‌లో ఏడీఈ నవీన్‌బాబు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కర్నూలు నుంచి విధి నిర్వహణ నిమిత్తం కారులో డోన్‌కు వెళుతుండగా వెల్దుర్తి సమీపంలో హైవేలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కారు కల్వర్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. నవీన్ బాబు కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. అయితే కారులో ఉన్న బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకున్నారు. స్థానికులు ఆయనను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఆయనను తరలించారు. ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న విద్యుత్ ఎస్ఈ భార్గవరాముడు, డీఈలు ఉమాపతి, తిరుపతిరావు, ఏడీఈలు ప్రసాద్, రంగస్వామి, పార్థసారధి, దివాకర్‌రెడ్డి, ఏఈలు ఆయనను పరామర్శించారు.

బావమరిదిని కొట్టినందుకు జైలు

కర్నూలు(లీగల్): తన భార్యను పంపడానికి నిరాకరించిన బావమరిదిని కొట్టి గాయపరిచిన ఘటనలో ఓ వ్యక్తికి 3 సంవత్సరాల జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ స్థానిక స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ ఎం.బాబు బుధవారం తీర్పు చెప్పారు. గూడూరు గ్రామానికి చెందిన షేక్ హరున్ రషీద్‌కు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఉండే షేక్ కమ్రున్నిసాతో 2011లో వివాహం జరిగింది. వీరికి నాలుగు నెలల పాప ఉంది. ఆ తర్వాత భర్తతో గొడవపడి పుట్టింటికి వచ్చింది. 2015 సెప్టెంబరు 8న తన వెంట రమ్మని తన భార్యను రషీద్ కోరాడు. తల్లిదండ్రులు ఇంట్లో లేరని, వారు వచ్చిన తర్వాత తీసుకెళ్లమని నిందితుడి బావ మరిది అహమ్మద్‌బాషా కోరాడు. దీంతో కోపోద్రిక్తుడైన రషీద్ అక్కడే ఉన్న ఇనుప రాడ్డును తీసుకొని తన బావ మరిది అహమ్మద్ బాషాపై దాడి చేశాడు. దీంతో బాధితుడు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కోర్టులో నిందితునిపై నేరం రుజువు కావడంతో మూడు సంవత్సరాల జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపీ కృష్ణారెడ్డి వాదించారు.

'పద్య రచనలను ఆదరించండి'



పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో సాహితీవేత్తలు

కర్నూలు (కల్చరల్): తెలుగు సాహిత్యంలో పద్య రచనలు తక్కువగా వస్తున్నాయని, ఈ తరుణంలో పద్య కవులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రముఖ పద్యకవి రాదాశ్రీ అన్నారు. బిర్లా కాంపౌండ్‌లోని ముద్రిక కార్యాలయంలో ముద్రిక కళాస్రవంతి, శ్వేత రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమ శంకరయ్య రచించిన 'భగవన్నామ గేయమాలిక' పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. పుస్తక రచయిత, శ్వేత సొసైటీ అధ్యక్షుడు సోమ శంకరయ్యను లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పాండురంగా రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు టి.గిరిరాజులు, మారేడు రాముడు, పరిమళానంద, కల్లూరు హరినాథ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు యర్రంశెట్టి నారాయణరెడ్డి, ముద్రిక బాస్కర్, రఘునాథ రెడ్డి, మాదవరావు, విజయకుమార్ పాల్గొన్నారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో

ఆటో డ్రైవర్లకు ఎల్ఎల్ఆర్ మేళా

కర్నూలు: రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆ శాఖ కార్యాలయాల్లో బుధవారం ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. నంద్యాల, ఆదోని, ఆత్మకూరు, కర్నూలు, డోన్ కార్యాలయాల్లో ఆటోడ్రైవర్లు ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ మేళాకు హాజరయ్యారు. నాన్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్‌తో ఆటో నడుపుతున్న ప్రతి డ్రైవర్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆర్టీఓ. జగదీశ్వరరావు సూచించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600 మంది ఆటోడ్రైవర్లు ఈ మేళాకు హాజరు కాగా, 225 మంది ఆటోడ్రైవర్లకు ఎల్ఎల్ఆర్‌లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ వరప్రసాద్, ఏఎంవీఐ నతిలానాజ్, ఆంజనేయప్రసాద్, శ్రీనివాసులు, నంద్యాల ఆర్టీఓ నాగేశ్వరరావు, ఎంవీఐ రమణ, శివశంకర్, ఆదోనిలో ఎంవీఐలు కుసుమ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



డ్రైవర్లకు ఎల్ఎల్ఆర్ అందిస్తున్న ఆర్టీఓ, ఎంవీఐలు



బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గాయిత్రీదేవి

చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ

కర్నూలు (కల్చరల్): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీ క్యాంపులోని ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్న అనాథ పిల్లలకు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కేసీ గాయిత్రిదేవి బుధవారం బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలనుద్దేశించి న్యాయమూర్తి మట్లాడారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మైనర్లకు ఉచితంగా న్యాయ సాయం అందిస్తామని తెలిపారు. మహిళలకు, మానసిక వికలాంగులకు, విపత్తులకు గురైన వారికి ఉచితంగా న్యాయ సాయం అందిస్తామని తెలిపారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమతలేని వారికి న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకుడు వెంకటశివుడు పాల్గొన్నారు.

యాప్ పై ప్రచారం

కర్నూలు: దొంగతనాలను నివారించేందుకు పోలీసులు ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ యాప్‌పై పోలీసులు విస్తృత ప్రచారం చేపట్టారు. మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ శ్రీనివాస రావు, ఎస్సైలు మల్లికార్జున, నాగేంద్ర గాయత్రి ఎస్టేట్ నారాయణ జూనియర్ కళాశాలలో ఈ యాప్ గురించి అవగాహన కల్పించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ డీఎస్పీ రామచంద్ర, సీఐ దేగల ప్రభాకర్ సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఈ యాప్ గురించి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ యాప్ ద్వారా దొంగతనాలను ఎలా నివారించవచ్చో, దొంగలను ఎలా పట్టుకోవచ్చో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సి.బెళగల్: మండలంలోని కంబదాహాల్ గ్రామానికి చెందిన జానకిరాముడు (45) గత కొంత కాలం నుంచి కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. బుధవారం కడుపు నొప్పి తీవ్రం కావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడ్ని ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య దానమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నంద్యాల ఉప ఎన్నిక
అభివృద్ధికి, అవినీతికి జరుగుతున్న పోరు

సినీ హీరో నందమూరి బాలకృష్ణ

ఓర్వకల్లు: నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నిక అభివృద్ధికి, అవినీతికి జరుగుతున్న పోరని సినీ హీరో, హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. బుధవారం నంద్యాల ఉప ఎన్నిక ప్రచారానికి కర్నూలు నుంచి నంద్యాలకు వెళ్తూ ఓర్వకల్లు గ్రామ సమీపాన గల రాక్‌గార్డెన్, పున్నమీ హోటల్‌లో అల్పాహారం తీసుకునేందుకు అర్ధగంట పాటు గడిపారు. రాక్‌గార్డెన్‌లో ఆహ్లాదమైన, అందమైన రాతివనాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతం సినీరంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమాబ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని జోస్యం చెప్పారు. చంద్రబాబు కృషితో పరిశ్రమలు పరుగులు తీస్తున్నాయని, సాగునీటి ప్రాజెక్టులు శరవేగంగా పూర్తిచేస్తున్నారన్నారు.


రాక్‌గార్డెన్‌లోకి వస్తున్న బాలకృష్ణ

అభివృద్ధి చేస్తున్న వైసీపీ నేతలు వాటిపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఓర్వకల్లు ప్రాంతం ఇండస్ట్రీయల్ హబ్‌గా తీర్చుదిద్దుతున్నామన్నారు. ఓర్వకల్లు ప్రాంతంలో విమానాశ్రయం, డీఆర్‌డీవో, ఉక్కు పరిశ్రమ, శకునాల సోలార్ తదితర పనులు జరుగుతున్నాయన్నారు. వైఎస్ జగన్ మూడు సంవత్సరాల్లో జిల్లాలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన వెంట జడ్పీచైర్మన్ రాజశేఖర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

'మచ్చలేని మహానేత కోట్ల విజయభాస్కర్‌రెడ్డి'



కోడుమూరులో కోట్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, గూడూరులో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

గూడూరు: మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మచ్చలేని మహానాయకుడని మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్.సుధాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయరాఘవరెడ్డి అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 98వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తులసీకృష్ణ, ఆకె పోగు బతుకన్న, కేవీ కృష్ణారెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

కోడుమూరు (రూరల్)లో.. మాజీ ముఖ్యమంత్రి దివంగత కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 98వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని యూత్ రిక్రియేషన్ క్లబ్‌లో కోట్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లి కోట్ల కూడలిలో కాంస్య విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ సీబీ లత, ఎంపీటీసీలు రఘునాథ్‌రెడ్డి, సాజిద్ ఆలీ, ఉప సర్పంచ్ ప్రవీణ్, గోరంట్ల సర్పంచ్ పరమేశ్వరనాయుడు, కాంగ్రెస్ నాయకులు ఎస్‌జీ శంకర్‌బాబు, లింగన్న, తేజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆదిశేషులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

గూడూరు: మండలంలోని పెంచికలపాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో షేక్ అమానుల్లా బుధవారం తనిఖీ చేశారు. అనంతరం ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని సూచించారు.

మండలానికి చేరిన యూనిఫాం

కోడుమూరు(రూరల్): మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు యూనిఫాం వచ్చినట్లు ఎంఈవో అనంతయ్య తెలిపారు. బాలురు, బాలికలకు కలిపి ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున 13,122 దుస్తులు అందాయని, వీటిని త్వరలోనే పాఠశాలలకు పంపిణీ చేపడుతామని ఆయన తెలిపారు.

కౌలు రైతులకు
బ్యాంక్ రుణాలివ్వాలని ధర్నా

కల్లూరు: కౌలు రైతులకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని రైతు సంఘం పాణ్యం డివిజన్ కార్యదర్శి బి.సోమన్న డిమాండ్ చేశారు. బుధవారం కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.కృష్ణ ఆధ్వర్యంలో ఉల్లిందకొండలోని విజయ బ్యాంక్ ముందు కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమన్న, వెంకటరాముడు మాట్లాడుతూ 2011 భూ లైసెన్స్ చట్టం ప్రకారం కౌలు రైతులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు పంట రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం విజయబ్యాంక్ మేనేజర్ సురేంద్రనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పుసులూరు గిడ్డయ్య, పెద్ద అయ్యస్వామి, గొల్ల చిన్న అయ్యన్న, మౌలాలి, రాజేంద్రప్రసాద్, సుక్కరాజు, రామస్వామి, దస్తగిరి, సుంకన్న పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుడి కల్యాణం

సి.బెళగల్: మండలంలోని గొల్లలదొడ్డి, పొలకల్ గ్రామాల్లో బుధవారం శ్రీకృష్ణుడి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. శ్రీకృష్ణుడి చిత్ర పటాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. అనంతరం శ్రీకృష్ణుడి ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించారు.

'జగన్‌కు ఓటమి తప్పదు'

ఓర్వకల్లు: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి తప్పదని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ పాణ్యం డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారన్నారు. వైసీపీ నాయకులు ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసినా ఓటర్లు టీడీపీకే పట్టం కడుతారన్నారు. కార్యక్రమంలో సురేష్, వినోద్, ప్రేమ్, శ్యామ్, రవి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

వినాయక చవితి వేడుకలను
ప్రశాంతంగా జరుపుకోవాలి : డీఎస్పీ

కోడుమూరు(రూరల్): వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ రమణమూర్తి వినాయక కమిటీ నిర్వాహకులకు సూచించారు. స్థానిక సీఐ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలు, వినాయక కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇతర వర్గాల మనోభావాలు దెబ్బతినకుండా కమిటీ సభ్యులు వ్యవహరించాలన్నారు. నిమజ్జనం రోజు డీజే పర్మిషన్ లేదని సీఐ శ్రీనివాసులు తెలిపారు. వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు ఎద్దుల మహేశ్వరరెడ్డి, నాగేశ్వరరావు, పరమేశ్వరరెడ్డి, సర్పంచ్ సీబీ లత, ముస్లిం మతపెద్దలు జబ్బార్, ఎక్బాల్, ఖాజా మొహినుద్దీన్, లాల్ టోపి పాల్గొన్నారు.

'గులాబి రంగు పురుగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

కోడుమూరు(రూరల్): పత్తిపంటకు ఆశించే గులాబి రంగు పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో అక్బర్‌బాషా సూచించారు. మండలంలో చిల్లబండ, పులకుర్తి గ్రామాల్లో రైతులు లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేశ్వర్లుకు చెందిన పత్తి పొలాల్లో గులాబిరంగు పురుగుపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. గులాబిరంగు ఆనవాళ్లు కనపడితే వాటి ఆకులను తుంచివేయాలన్నారు. ఎకరాకు నాలుగు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, పినాల్‌పాస్ 2.5 ఎంఎల్ లీటరు నీటికి వేపనూనె 5 ఎంఎల్ వినియోగించి పిచికారి చేసుకోవాలని సూచించారు.

వర్షం కోసం పూజలు

గూడూరు: మండలంలోని కె.నాగలాపురం సుంకులాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వర్షం కురవాలని వరుణయాగం నిర్వహించారు. బుధవారం ఆలయ నిర్మాణ దాత రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వరుణయాగం నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ఈ ప్రాంత రైతాంగం అభివృద్ధి చెందాలని, ఇందుకు అమ్మవారి కృప కోసం వరుణయాగం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఆలయ ఆవరణలో కొత్తగా నిర్మించిన సుంకులమ్మ నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్, ఎండోమెంట్ సిబ్బంది శ్రీనివాసులు, కేశవులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి: ఎంఈవో

సి.బెళగల్: మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని పలుకుదొడ్డి, సి.బెళగల్ స్పెషల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో విద్యనందించేందుకు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హేమాంబరరెడ్డి, కిష్టన్న ఉన్నారు.

సమ్మెలో తపాలా ఉద్యోగులు

కౌతాళం: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తపాళ ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించటంతో సేవలు నిలిచిపోయాయి. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవకుల యూనియన్ పిలుపు మేరకు జీడీఎస్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లారు. యూనియన్ నాయకులు గోవిందప్ప, కిష్టప్ప, కాశీం మాట్లాడుతూ ఉద్యోగులకు 8గంటల పని కల్పిస్తూ రెగ్యులర్ చేయాలని, పించన్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్ ఉద్యోగులపై బలవంతం చేయడం, వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 25వేలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌతాళం, హాల్వి పోస్టాఫీసు పరిధిలోని జీడీఎస్ ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- పారిశుధ్య పనులు చేయని అధికారులు
- దోమలతో రోగాలు పడుతున్న ప్రజలు
- నిద్రమత్తులో అధికారులు, పాలకులు
- మినీ ట్యాంకుల వద్దా అదే స్థితి..

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి దర్శనార్థం నిత్యం జిల్లా నలుమూలలు, ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం వేలాది మంది భక్తులు వస్తుంటారు. అలాంటి పుణ్యక్షేత్రం స్వచ్ఛతకు మారుపేరుగా ఉండాలి. కానీ ఇక్కడ అంతా అపరిశుభ్రమే తాండవిస్తోంది. ఎక్కడ చూసినా చెత్తా, చెదారం, ప్రధాన రహదారుల్లో పందుల స్వైరవిహారం, రోడ్లపైనే మురుగు నీరు ప్రవహిస్తూ ఆ దారిలో నడవాలంటే ముక్కు మూసుకోవలసిన పరిస్థితులు దాపురించాయి.



అపరిశుభ్ర వాతావరణంలోనే నీరు తాగుతున్న విద్యార్థులు

కాలనీల్లో దుర్గంధం..

కాలనీల్లో ఎక్కడ చూసినా దుర్గంధం రాజ్యమేలుతోంది. ముఖ్యంగా రామచంద్రనగర్‌లో నెల రోజులు కావస్తున్నా పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే ఉంది, అలాగే మురుగు కాలువలను శుభ్రం చేయకపోవటంతో దుర్గంధం రాజ్యమేలుతోంది. పాఠశాలల వద్ద ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంకుల దగ్గర ఆపరిశుభ్రత నెలకొంది. ట్యాంకులను ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు వాటిని శుభ్రం చేసిన దాఖలాలు లేవన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న నీటిని తాగి విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. పారిశుధ్య లోపంతో విచ్చలవిడిగా దోమలు సంచరిస్తున్నా అధికారులు దోమల నివారణ కోసం ఫాగింగ్ చేసిన దాఖలాలు కూడా లేవు.

నిధులొస్తున్నా ప్రయోజనం సున్నా..

పంచాయతీకి రూ.లక్షల్లో నిధులు వస్తున్నప్పటికీ పారిశుధ్య పనులు చేయటం లేదని సమాచారం. దీంతో నిధులు దుర్వినియోగం అవు తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవటంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు నిద్ర మత్తు వదిలి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్య పనులు చేపడతాం

మంత్రాలయంలో పారిశుధ్య పనులు చేపడతాం. ప్రస్తుతం ఆరాధనోత్సవాల్లో ప్రధాన రహదారుల్లోను, మఠం పరిసరాల్లో పారిశుధ్యం పనుల్లో నిమగ్నమైనందువల్ల కాలనీల్లో సక్రమంగా చేపట్ట లేదు. నేటి నుంచి కాలనీల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేస్తాం **- కుపేంద్ర రెడ్డి, ఈవో**

'మా హెచ్‌ఎం బదిలీని రద్దు చేయాలి'



డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్తులు, విద్యార్థులు

కర్నూలు(ఎడ్యుకేషన్): కోసిగి మండలం వందగల్లులోని ఎంపీయూపీ పాఠశాలలో హెచ్‌ఎం వై.ధనరాజ్ బదిలీని నిలిపివేయాలని గ్రామస్థులు, విద్యార్థులు బుధవారం డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం వద్ద వందగల్లు గ్రామస్థులు, విద్యార్థులు ఆందోళన చేశారు. హెచ్‌ఎం ధనరాజ్ తమ పాఠశాలను అన్ని విధాలుగా చేశారన్నారు. గుణాత్మక విద్య, మౌలిక వసతులు కల్పించటం, వనరుల సమీకరణ చేశారన్నారు. హెచ్‌ఎం వల్లే ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిందన్నారు. పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ కూడా పూర్తి అయిందన్నారు. ఇటీవల ఉపాధ్యాయ బదిలీల్లో కంబలదిన్నె పాఠశాలకు బదిలీ చేశారని వెంటనే బదిలీ రద్దు చేసి తమ గ్రామానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీ అనురాధకు వినతిపత్రం అందజేశారు.

'వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి'

కోసిగి: మండలంలో నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో వరలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, సెప్టెంబర్ ఆఖరులోగా లక్ష్యాన్ని నేరవేర్చాలన్నారు. గ్రామాల్లో ఉపాధి కల్పించి వలసలు నివారించాలని కోకారు. ఉపాధి సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

'బైండోవర్ కేసు నమోదు'

కోసిగి: జంపాపురం గ్రామానికి చెందిన చూడి లక్ష్మీరెడ్డి వర్గీయులు ఐదు మందిపై , అనంత సేనా రెడ్డి వర్గీయులు నలుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆశోక్‌రెడ్డి బుధవారం విలేఖర్లకు తెలిపారు. పాఠశాల స్థలం విషయమై ఇరువర్గాల మధ్య వివాదం ఉందని బైండోవర్ కేసు నమోదు చేశామన్నారు. నిందితులను డీటీ రజినీకాంత్ వద్ద హాజరు పరచగా సొంత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసినట్లు తెలిపారు.

'లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి'

పెద్దకడుబూరు: పత్తి రైతులు తమ పొలాల్లో గులాబీ రంగు పురుగు నివారణకై రైతులు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని ఏవో హేమలత సూచించారు. బుధవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో రైతులకు పత్తి పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పత్తి పొలంలో ఎకరానికి నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని, దీంతో ప్రాథమిక దశలోనే గులాబీ రంగు పురుగుల నివారించడమే గాక అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రస్తుత వర్షభావ పరిస్థితులు వల్ల పంటలు దెబ్బతింటున్నాయని, పంటను బెట్ట నుంచి కాపాడేందుకు యూరియా ద్రావణాన్ని రైతులు తమ పంటలకు పిచికారి చేయాలన్నారు. ఎంపీఈవోలు మధుబాబు, మధుసుధన్‌గౌడు, రైతులు పాల్గొన్నారు.

'సంపూర్ణ అక్షరాస్యత సాధిద్దాం'



బహుమతులిస్తున్న ఉలిగయ్య

కౌతాళం: మండలంలో సంపూర్ణ అక్షరాసత్య సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య అన్నారు. బుధవారం గోతులదొడ్డి గ్రామంలో ఆటల పోటీలు, వ్యాసరచన, వకృత్త్వ పోటీలల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. విద్యతోనే సమాజం అభివృద్ధిని సాధిస్తుందన్నారు. సర్పంచ్ మాంతేష్, టీచర్లు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక




ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కోసిగి రూరల్: వందగల్లు ప్రాథమికోన్నత పాఠశాల నాలుగో తరగతి విద్యార్థులు చాకలి రవి, తుంబిగనూరు నాగరాజు కడపలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం ధనరాజ్ తెలిపారు. బుధవారం విలేఖర్లలతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూలులో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందిస్తారని, పీఈటీ. ధర్మారాజు విద్యార్థులకు శిక్షణ ఇప్పించడం వల్ల ప్రతిభ కనబరిచారని వారు తెలిపారు. విద్యార్థులు ఎంపిక కావటం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రమీళ, బేగం, ఓబులేష్, స్వామి, శివ, ప్రవీణ్, సూర్యనారాయణలు పాల్గొన్నారు. వందగల్లు పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎం ధనరాజ్ బదిలీని నిలిపివేసి, ఇక్కడే కొనసాగేలా చూడాలని వందగల్లు సర్పంచ్ ఈరమ్మ, ఎంపీటీసీ లక్ష్మయ్య, ఎస్‌సీసీ కమిటీ చైర్మన్ నరసయ్యలు డీఈవోను కలిసి వినతిపత్రం అందజేశారు.

కోసిగి తహసీల్దార్‌కు అస్వస్థత

కోసిగి: తహసీల్దార్ లక్ష్మీదేవి అస్వస్థతకు గురయ్యారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగా ఆకస్మాత్తుగా కళ్లు తిరిగి కిందపడి పోయారు. గమనించిన రెవెన్యూ సిబ్బంది వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది.



చికిత్స పొందుతున్న దృశ్యం

'గులాబీ పురుగును నివారించండి'



రైతులతో మాట్లాడుతున్న ఏవో

కోసిగి రూరల్: మండలంలోని అగసనూరు, సాతనూరు గ్రామాల్లో పత్తిలో గులాబీ రంగు పురుగుల నివారణకై వ్యవసాయాధికారి గోపాల్ రైతులకు అవగాహన కల్పించారు. పత్తిలో చీడ పురుగుల నివారణకు ఒక లీటరు నీటికి 5మి.లీ వేప నూనె కలిపి పత్తి పంటపై పిచికారి చేయాలన్నారు. ఒకసారి పిచికారి చేస్తే పురుగులు తగ్గుముఖం పడతాయన్నారు. వ్యవసాయాధికారుల సూచనలు తీసుకోని పత్తి పంట మంచి దిగుబడి వచ్చేలా చూసుకోవాలన్నారు. ఎంపీఈవో రోహిణి పాల్గొన్నారు.

'విద్యార్థులకు యూనిఫాం మంజూరు'

పెద్దకడుబూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం మంజూరైనట్లు ఎంఈవో మైనుద్దీన్ బుధవారం విలేకర్లకు తెలిపారు. మొత్తం 6,740మంది విద్యార్థులకు గాను 13,480జతల యూనిఫాం దుస్తులు మంజూరయ్యాయన్నారు. విద్యార్థికి రెండు జతలు అందజేస్తామన్నారు.

కర్ణాటకలో మాధవరం పోలీసుల హల్‌చల్..!

- ఓ ఇంట్లో సోదాలు చేసినట్లు ఆరోపణ
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్న బాధితులు

మంత్రాలయం: మాధవరం పోలీసులు కర్ణాటక రాష్ట్రంలో హల్‌చల్ చేసిన్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల వివరాల మేరకు.. రెండు రోజుల కింద మాధవరం పోలీసులు గ్రామ శివార్లలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. కర్ణాటకలోని గిల్లెసూగూరు నుంచి మాధవరంలో చిన్న వ్యాపారం చేసుకుంటున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామానికి చెందిన బీమేష్, కర్ణాటకలోని గిల్లె సూగూరుకు చెందిన మల్లప్ప గుట్కా ప్యాకెట్లతో పట్టుబడ్డారు. ఇందులో మల్లప్ప పరారయ్యాడని, భీమేష్‌ను అరెస్టు చేశామని స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే బాధితులు తెలిపిన వివరాలు మేరకు.. ఆ రోజు రాత్రి మాధవరం పోలీసులు కర్ణాటకలోని గిల్లె సూగూరు గ్రామానికి వెళ్లి మల్లప్ప దుకాణం, ఇంటి వద్ద దాడులు నిర్వహించి హల్‌చల్ సృష్టించారని, వస్తువులను చెల్లచెదురుగా పడవేసి ఇంట్లో వున్న గుట్కా ప్యాకెట్లను తీసికెళ్లారని ఆరోపించారు. తమ ఇంట్లో, దుకాణంలో ఉన్న గుట్కా ప్యాకెట్లను తీసుకెళ్లి కేసులు నమోదు చేయడం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రాత్రి సమయంలో అనుమతి లేకుండా దుకాణంలోకి, ఇంట్లోకి చొరబడి సోదా చేయడం దారుణమన్నారు. పోలీసుల దాడులతో చుట్టూ పక్కల వున్న వారందరూ భయాభ్రాంతులకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్రంలోకి ఆంధ్ర పోలీసులు వచ్చి దాడులు నిర్వహించే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలనే పద్ధతి పాటించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. మల్లప్పపై కేసు నమోదు చేయడమే గాక పారిపోయినట్లు పోలీసులు పత్రికల్లో పేర్కొనడం సరైంది కాదన్నారు. మల్లప్ప ఎక్కడికీ వెళ్లలేదని, ఇంటి దగ్గరే ఉన్నాడని అతని బంధువులు పేర్కొన్నారు. మాధవరం పోలీసులు వ్యవహరించిన తీరుపై రాయచూరు ఎస్పీ, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ విషయంలో న్యాయం చేయకపోతే గిల్లె సూగూరులోని దుకాణదారులంతా ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు.

గుట్కా ప్యాకెట్లపై విచారణ కోసం వెళ్లాం

గుట్కా ప్యాకెట్లు పట్టుకున్న విషయంలో విచారణ కోసం కర్ణాటకలోని గిల్లె సూగూరుకు వెళ్లాం. అంతకుమించి మేము ఎటువంటి చర్యలు తీసుకోలేదు. **- రాము, సీఐ, మంత్రాలయం**

'ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగించాలి'

పగిడ్యాల: దళితుల పట్ల బాధ్యతాయుతంగా మాట్లాడి అవమాన పరిచిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగించాలని మాలమహానాడు తాలుకా అధ్యక్షుడు పేరుమళ్ల నాని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ ప్రాంతాల్లో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, గిరిజనులను అవమానించిన మంత్రిని తక్షణమే తొలగించి సీఎం చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు మునిస్వామి, దిబ్బన్న, ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

పొంచి ఉన్న తాగునీటి ముప్పు

అడుగంటిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు - గ్రామాలకు నిలిచిన నీటి సరఫరా

జూపాడుబంగ్లా: నందికొట్కూరు డివిజన్‌లోని మిడుతూరు, నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల్లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు పూర్తిగా అడుగంటిపోయాయి. దీంతో గ్రామాలకు తాగునీటి ముప్పు పొంచి ఉంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల సుంకేసుల జలాశయంలో నీరు లేకపోవడంతో కేసీ కాలువ ఒట్టిపోయింది. గతేడాది కేసీ కాలువ ద్వారా ఎస్ఎస్ ట్యాంకుల్లో నింపిన నీటిని వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాలకు సరఫరా చేస్తూ వచ్చారు. ప్రస్తుతం వర్షాలు పడకపోవడం, ఎండ తీవ్రత ఉండడంతో ట్యాంకుల్లో ఉన్న కొద్దిపాటి నీరుకూడా ఇంకిపోయి సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులు ఎండిపోతున్నాయి. మిడుతూరు మండలంలో బైరాపురం, రోళ్లపాడు, తిమ్మాపురం, చింతలపల్లి, సుంకేసుల, చెరకుచెర్ల, ఖాజీపేట, దేవనూరు గ్రామాల్లో తాగునీటి బోర్లు అడుగంటి ఎండిపోయాయి. మిడుతూరు ఎస్ఎస్ ట్యాంకులో 17శాతం మేర మీరు ఉంది. మండలంలో 10 గ్రామాలకు నీరందించాల్సి ఉండగా 9గ్రామాలకు అందిస్తున్నారు. దేవనూరు, ఖాజీపేట గ్రామాలకు ఎస్ఎస్ ట్యాంకు నీరు అందే పరిస్థితి లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారు. ట్యాంకులో నీరు తగ్గిపోవడంతో రోజు విడిచి రోజు నీటిని వదులుతామని అధికారులు చెబుతున్నారు. మరో 20రోజుల్లో మిడుతూరు ట్యాంకులో నీరు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. పగిడ్యాల మండలంలోని 11 గ్రామాలు, జూపాడుబంగ్లా మండలంలోని 9 గ్రామాలకు ఎస్ఎస్ ట్యాంకుల ద్వారా నీరు అందించాల్సి ఉంది. ట్యాంకుల్లో నీరు అడుగంటిపోవడంతో ఎస్ఎస్ ట్యాంకు పక్కన ఉన్న బోరు ద్వారా లక్ష్మాపురం, మండ్లెం గ్రామాలకు మాత్రమే నీటిని అందిస్తున్నారు. రెండు మండలాల్లో 19 గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా గ్రామాల పరిధిలో ఉండే తాగునీటి పథకాల ద్వారా సర్పంచులు, అధికారులు నీటి అందిస్తున్నారు. నందికొట్కూరు ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నందికొట్కూరు పట్టణంతో పాటు, మరో ఐదు గ్రామా లకు నీరు అందించాల్సి ఉంది. ట్యాంకులో నీరు పూర్తిగా అడుగం టిపోవడంతో గ్రామాలకు నీటి సరఫరాను నిలిపి వేశారు. దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైంది. జూన్ నెలలో కురిసిన మోస్తరు వర్షాలు తప్ప భారీ వర్షాలు కురవక పోవడంతో, చెరువులు, కుంటలు, వాగుల్లో నీరు చేరలేదు. గ్రామాలకు నీటిని అందించే బోర్లు, బావుల్లో భూగర్భజలం అడుగంటిపోతోంది. దీంతో గ్రామాలకు తాగునీటి ముప్పు పొంచి ఉంది. నెలాఖరులోగా వర్షాలు కురిసి నీరు చేరకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య అధికమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటి వరకు వేసవి కాలంలో తాగునీటి సమస్యలు వచ్చేవి. ఈ ఏడాది వర్షాకాలంలో కూడా నీటి సమస్య తీవ్రమవుతోంది. అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాల్సి అవసరం ఉంది.



అడుగంటిన పగిడ్యాల ఎస్ఎస్ ట్యాంకు



ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

ఎస్ఎస్ ట్యాంకు నుంచి నీరు రావడం లేదు



సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి గ్రామాలకు నీరు రావడం లేదు. గ్రామంలో నీటి సమస్య అధికమవుతోంది. నీటిని సమస్య పరిష్కరించేందుకు బోరుకు 24గంటల విద్యుత్ ఇవ్వాలని అధికారులను కోరాం. రూ.2లక్షలు డీడీ తీసి విద్యుత్ శాఖకు పంపాం. వర్షం పడకపోతే బోర్లు కూడా ఎండిపోయే ప్రమాదం ఉంది.

- విజయ్‌కుమార్, సర్పంచు, పారుమంచాల గ్రామం

'ప్రాజెక్టుల పేరుతో రైతులను మభ్య పెడుతున్న ప్రభుత్వం'

పగిడ్యాల: టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టుల పేరుతో రైతలను మభ్యపెడుతూ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం రూ.కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెడుతుందని వైసీపీ రైతు విభాగపు రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి ఆరోపించారు. మండలంలోని ముచ్చుమర్రి వద్ద జరుగుతున్న ఎత్తిపోతల పథకం పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాయలసీమకు కృష్ణా జలాలను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జనవరి 2న ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ప్రారంభించారని, ప్రస్తుతం హెచ్ఎన్ఎస్ పంప్‌హౌస్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని అన్నారు. అలాగే పురుషోత్తమ పట్నం ఎత్తిపోతల పథకానికి మల్యాల నుంచి పంపులను ఎలా తీసుకుని వెళతారని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రైతులను మభ్య పెట్టడం తప్ప వర్షం లేక పంటలు ఎండిపోతున్నా రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలు తప్ప వ్యవసాయ శాఖ మంత్రికి ఎండిన రైతుల పంటలు కనపడడం లేదా అని ఆయన ప్రశ్నించారు. రాయలసీమలో నెలకొన్న కరువు పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కేసీ కెనాల్ కింద పంటలు పండాలంటే గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్‌రెడ్డి, కర్నూలు రైతు విభాగం అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ముచ్చుమర్రి ఎత్తిపోతల పనులు పరిశీలిస్తున్న వైసీపీ రైతు విభాగం నాయకులు

'కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులు అమలు చేయాలి'

నందికొట్కూరు రూరల్: కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం ప్రధాన పోస్టాఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తపాల ఉద్యోగుల డివిజన్ అధ్యక్షుడు గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ తపాల శాఖలో పని చేస్తున్న 2.70 లక్షల మంది జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేపట్టారని తెలిపారు. జీడీఎస్ ఉద్యోగులను తక్కువ వేతనాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు హనుమంతప్ప, శ్రీనివాసులు, నాగచంద్రుడు, మురహరిరావు, అభిషేకం పాల్గొన్నారు.



పోస్టాఫీసు వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

'రైతుల సమస్యలు పరిష్కరించాలి'

పగిడ్యాల: రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రైతు సంఘం డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాజు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురవక పోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయి దిగుబడి చేతికి వచ్చే పరిస్థితి లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని ఆరోపించారు. రైతులు పండించిన పంటలు అమ్ముకునేందుకు గిట్టుబాటు ధర కల్పించి ప్రత్యేక మార్కెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రుణ మాఫీ చేస్తామని ప్రకటించి నేటికి కూడ రుణాలు సక్రమంగా మాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, కరువు మండలంగా ప్రకటించాలని, 2015-16వ సంవత్సరం పంట నష్టపరిహారాన్ని అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కుమారస్వామికి అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఈశ్వరమ్మ, హుసేనమ్మ, శివారెడ్డి, బీరమ్మ, రంగస్వామి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

చంద్రన్న రైతు క్షేత్రాలు ఏర్పాటు: ఏడీఏ

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో 25 చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేసినట్లు ఏడీఏ వీరారెడ్డి తెలిపారు. నందికొట్కూరు మండలంలో అల్లూరు, నందికొట్కూరు, కోనేటమ్మపల్లి, బిజినవేముల, మల్యాల, మిడుతూరు మండలంలోని చెరుకుచెర్ల, దేవనూరు, అలగనూరు, వీపనగండ్ల, జలకనూరు, పగిడ్యాల మండలంలోని ప్రాతకోట, పగిడ్యాల, లక్ష్మాపురం, ముచ్చుమర్రి, మూర్వకొండ, జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు, తూడిచెర్ల, 80బన్నూరు, తంగడంచ, మండ్లెం, ఓర్వకల్లు మండలంలో కేతవరం, బ్రాహ్మణపల్లి, లొద్దిపల్లి, హుసేనాపురం, మీదివేముల గ్రామాల్లో చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న, కంది, పత్తి, మినుము, వేరుశనగ పంటలను సాగు చేసినట్లు తెలిపారు. అలాగే రైతులకు సబ్సిడీపై మందులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

హాస్టల్‌కు వంట సామగ్రి మంజూరు

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లా ఆదర్శ పాఠశాల హాస్టల్‌కు వంట సామగ్రి మంజూరైంది. గ్యాస్‌స్టౌ, వంట పాత్రలు, బిందెలు, జగ్గులు, గ్రైండర్, గిన్నెలు, బకెట్లు, నీటిడ్రమ్ములు, ఇడ్లీపాత్రలు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ హుసేన్‌వలి తెలిపారు. రూ.53,600 విలువ చేసే 17రకాల వంట సామగ్రిని ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతపురానికి చెందిన పునీత్ ఎంటర్‌ప్రైజెస్ వారు ఆదర్శ పాఠశాలలకు వంట సామగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు.



మంజూరైన వంట సామగ్రి

ఎస్ఎస్ ట్యాంకు నుంచి నిలిచిన నీటి విడుదల

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నుంచి నీటి విడుదల నిలిచిపోయిందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఇజ్రాయిల్ తెలిపారు. వర్షాభావం, కేసీ కాలువలో నీటిసరఫరా లేకపోవడంతో ట్యాంకులో నీరు అడుగంటి పోయింది. దీంతో నందికొట్కూరు పట్టణంతోపాటు బొల్లవరం, దామగట్ల, వడ్డెమాను, కొనేటమ్మపల్లి, అల్లూరు గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉన్న నీటిని ఇప్పటి వరకు పట్టణానికి తాగునీటి కోసం అందించామని తెలిపారు.

టీడీపీకి ఆర్యవైశ్యుల మద్దతు

నంద్యాల(ఎడ్యుకేషన్): పట్టణంలోని 34వ వార్డుకు చెందిన ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారు. బుధవారం ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బింగుమళ్ల శ్యాంసుందర్‌గుప్తా, 34వ వార్డు ఇన్‌చార్జి మహబూబ్‌వలి ఆధ్వర్యంలో 70 ఆర్యవైశ్య కుటుంబాలు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు, అభివృద్ధికి ఆకర్షితులమై టీడీపీ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని భూమా బ్రహ్మానందరెడ్డి ఆర్యవైశ్యులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నాగరాజు, శివశంకర్, రవిప్రకాష్, సుబ్బారావు, మహేంద్ర, సుధాకర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి

టీడీపీతోనే సాధ్యం: సినీ హీరో బాలకృష్ణ

గోస్పాడు/గడివేముల: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. బుధవారం ఆయన నంద్యాల నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే ఎస్‌సీ కాలనీలు అభివృద్ధి చెందాయన్నారు. ఎస్‌సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు, వీధుల్లో ఎల్‌ఈడీ బల్బులు చంద్రబాబు హాయంలో వేశారన్నారు. జిల్లెల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

బాలయ్యకు ఘన స్వాగతం

నంద్యాల రూరల్: ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నంద్యాలకు వచ్చిన సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు వెంకటేశ్వరపురం వద్ద పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఉదయం 9.00 గంటలకు నంద్యాల మండలంలోని వెంకటేశ్వరపురం వద్ద మంత్రి అఖిలప్రియ, భూమా నాగమౌనిక, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఎస్వీఎస్ వర్మలు పూల గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదరించేందుకు తన తండ్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించాడన్నారు. తానకు భూమా కుటుంబానికి మంచి అనుబంధం ఉందన్నారు. తాను ఎప్పుడు ఆళ్ళగడ్డకు వచ్చినా భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి తమ ఇంటిని ఖాళీ చేసి తనకు ఇచ్చేవారని తెలిపారు. ఉప ఎన్నిక న్యాయానికి, అన్యాయానికి మధ్య జరుగుతున్నదన్నారు. శిల్పా చక్రపాణిరెడ్డికి రెండోసారి ఎమ్మెల్సీ ఇచ్చి ఎంత గౌరవమించినా వారు ఆ గౌరవాన్ని నిలుపుకోలేదన్నారు. నంద్యాల అభివృద్ధి జరగాలంటే టీడీపీ గుర్తు సైకిల్‌కు వేసి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, అవతల పార్టీకి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని కోరారు. నంద్యాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఉప ఎన్నికలో టీడీపీని గెలిపించి భూమా కుటుంబాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం ఆటోనగర్, బొమ్మల సత్రం, గాంధీనగర్, కోవెలకుంట్ల జంక్షన్, రైతునగర్, కానాల మీదుగా రోడ్‌షో నిర్వహిస్తూ గోస్పాడు మండలానికి వెళ్ళారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, వరద సూరి, భూమా జగత్ విఖ్యాతరెడ్డి, సర్పంచ్ కొండారెడ్డి, నాయకులు తిరుమలేశ్వర్లు, నరేంద్రకుమార్‌రెడ్డి, పుసులూరు సతీష్, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బాలకృష్ణ

అహోబిలం పూజారి దీవెనలు

నంద్యాలకు వచ్చిన సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు అహోబిలం మఠం నరసింహస్వామి పూజారి శర్మ దీవెనలు అందించారు. అలాగే లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని, నరసింహస్వామి ప్రసాదం అందించారు.

బాలయ్యకు బ్రహ్మరథం

గోస్పాడు/గడివేముల: నంద్యాల నియోజకవర్గంలో హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బాలయ్యను చూసేందుకు ప్రజలు మిద్దెలు, చెట్లపైకి ఎక్కారు. గ్రామ గ్రామానా మహిళలు బాలయ్యకు హారతులు పట్టారు. ప్రసంగాల మధ్యలో బాలయ్య విసిరిన పంచ్‌లు, డైలాగ్‌లతో ప్రజలు ఉర్రుతలూగారు. అన్ని కులాలను కలిపి చెప్పిన డైలాగ్‌కు, బొబ్బిలి సింహం, శాతకర్ణి సినిమాల్లోని డైలాగ్‌లు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. గోస్పాడు మండలంలోని జిల్లెల్ల గ్రామంలో బాలయ్య అభిమానులతో కిటకిటలాడింది. ప్రజలు బాలయ్యపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణమని, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమ ప్రాణాలు లెక్క చేయకుండా తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, అమంచి కృష్ణమోహన్, బీసీ జనార్దన్‌రెడ్డి, అల్లపాటి రాజేంద్రప్రసాద్, సిని హాస్యనటుడు వేణుమాధవ్, భూమా నాగమౌనిక, శీలం భాస్కర్‌రెడ్డి, వీరేంద్రసింహారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సదాశివారెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జయసింహారెడ్డి, భూమా ఉసేని పాల్గొన్నారు.

దెబ్బ కొడితే.. మైండ్ బ్లాక్ కావాలి

నంద్యాల రోడ్ షోలో జగన్‌పై మంత్రి ఆదినారాయణరెడ్డి ధ్వజం

గడివేముల: నంద్యాల నియోజకవర్గ ఓటర్లు దెబ్బకొడితే జగన్‌మోహన్‌రెడ్డి మైండ్ బ్లాక్ కావాలని రాష్ట్ర మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నంద్యాలలో నిర్వహించిన రోడ్‌షో మంత్రి ఆదినారాయణ రెడ్డి జగన్‌పై ధ్వజమెత్తారు. జగన్‌కు కళ్లు మూసుకుపోయి అబివృద్ధి కనబడటం లేదన్నారు. గ్రామాలలో ఎల్‌ఈడీ బల్బులు, సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చంద్రబాబు నాయుడు పాలనలోనే జరిగాయన్నారు. వికలాంగులకు, వృద్ధులకు పింఛన్‌లను పెంచి వారికి అసరగా చంద్రబాబు ఉన్నాడన్నారు. నంద్యాలలో రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే సీఎం చంద్రబాబు నాయుడుతో మరో రూ.1300 కోట్ల నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదేనని తెలిపారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

'దళితుల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం'

గోస్పాడు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితుల అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తున్నారని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి గోస్పాడు ఎస్‌సీ కాలనీలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రి మారెప్పలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జమ్ములమడుగు నియోజకవర్గంలో ఎస్‌సీలను తన సొంత బంధువులతో సమానంగా గౌరవిస్తానని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం చాలా నిధులు ఖర్చు పెట్టానన్నారు. తాను దళితులను దూషించినట్లు ప్రతిపక్షపార్టీ పత్రిక, చానల్ దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. ఎవరి స్వభావం ఎలాంటిదో ప్రజలందరికీ తెలుసునన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

జగన్ మాటలు నమ్మితే భవిష్యత్తు ఉండదు: జూపూడి

నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అధ్యక్షుడు జగన్ చెబుతున్న మాయమాటలు నమ్మితే దళితులమైన మనకు భవిష్యత్తు ఉండదని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ అన్నారు. నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా కార్లు, మోటార్ వాహనాలు అందిస్తున్నది సీఎం చంద్రబాబేనని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టీడీపీని గెలిపించండి

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి

నంద్యాల రూరల్: నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలో దళితులందరూ ఒకటై తెలుగుదేశం పార్టీని గెలిపించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కానాల, చాపిరేవులు, గుంతనాల గ్రామాల్లోని ఎస్‌సీ కాలనీల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో మాలమహానాడు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వెంకటస్వామి

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి

నంద్యాల(ఎడ్యుకేషన్): పేదల సంక్షేమం కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కిల్లి కృపారాణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కిల్లి కృపారాణి మాట్లాడుతూ రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీ నాయకులు పదవుల వ్యామోహంతో పార్టీలు మారుతూ నీచ రాజకీయాలకు తెర లేపారని విమర్శించారు. నంద్యాలలో మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు హయాంలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగిందని, ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి కనబడటం లేదని అన్నారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మచ్చలేని నాయకుడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి

నంద్యాల(ఎడ్యుకేషన్): రాష్ట్ర రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఖ్యాతి గడించారని మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. బుధవారం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 98వ జయంతిని నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కోట్ల చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్, స్థానిక నాయకులు మగ్బుల్ ఉశేన్, సుబ్బ గురుమూర్తి, మోహన్‌రావు, వాసు, పర్వేజ్, చింతలయ్య, ఓబులేసు, సిద్ధయ్య పాల్గొన్నారు.


కోట్లకు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

టీడీపీకి పాస్టర్ల సంఘం సంపూర్ణ మద్దతు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి నంద్యాల ఫాస్టర్ల సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటించినట్లు ప్రకాశం జిల్లా ఎమ్మెల్యే డేవిడ్ రాజ్ తెలిపారు. బుధవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో ఫాస్టర్ల సంఘం టీడీపీకి మద్దతు ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డేవిడ్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలతో పాటు క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అనంతరం ఫాస్టర్ల సంఘం అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫాస్టర్ల సంఘం ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మాతృభూమికి కళార్చన పోటీల్లో గురురాజ విద్యార్థుల ప్రతిభ

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృభూమికి కళార్చన పోటీల్లో నంద్యాల గురురాజ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారని గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి తెలిపారు. వివిధ సాంస్కృతిక పోటీల్లో పాఠశాల విద్యార్థులు పా ల్గొని అత్యధికంగా 145 బహుమతులను సాధించారన్నారు. ఈసందర్భంగా పతకాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కో-డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి అభినందించారు.

నేడు సీపీఐ కరువు బృందం రాక

దేవనకొండ: వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంట లను పరిశీలించేందుకు సీపీఐ కరువు బృందం గురువారం మండలానికి రానున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి నర్సారావు బుధవారం విలేఖర్లకు తెలిపారు. సభ్యులు ఎమ్మెల్సీ డీజె చంద్రశేఖర్ రావు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం రానున్నట్లు వారు తెలిపారు.

శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలి

● విపక్ష, రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ పుల్లయ్యకు వినతి పత్రం

పత్తికొండటౌన్: నియోజకవర్గాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుదాసు, వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీరంగడు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రంగారెడ్డి, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఆనందాచారి డిమాండ్ చేశారు. బుధవారం విపక్ష, రైతు సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ పుల్లయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా అరకొర వర్షాలకు పంటలు సాగు చేసి వర్షాభావ పరిస్థితులతో ఆర్థికంగా రైతులు దివాలా తీసి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు, పంట వేయని రైతులకు రూ.10వేలు నష్ట పరిహారంతో పాటు రైతులకు ఉచితంగా అన్ని విత్తనాలు, ఎరువులను ఇవ్వాలని కోరారు. పశుగ్రాసం, కరువు పెన్షన్ కింద నెలకు రూ.6వేలతో పాటు ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని ఉచితంగా అందించి ఆదుకోవాలని కోరారు. హంద్రీ నీవా ద్వారా పంటకాలువలు పూర్తి చేయాలని, నియోజకవర్గంలో చెరువుల న్నింటికి హంద్రీ నీవా జలాలను నింపాలని కోరారు. కరువు పరిస్థితులతో నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పెద్దవీరన్న, తిమ్మయ్య, వెంకటేశ్వర్లు, కారన్న, కారుమంచి, బజారప్ప, యువస్పందన యూత్ సభ్యులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ.. హోమం


హోమం నిర్వహిస్తున్న గ్రామస్థులు

పత్తికొండ: చక్రాళ్ళ మజరా గ్రామమైన మద్రిమాన్‌తండాలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ మహరాజ్, మారెమ్మవ్వ దేవాలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి మంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్ఠించారు. అలాగే హోమం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు రంగానాయక్, నారాయణనాయక్, లోక్యానాయక్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఆలయాలను నిర్మించామన్నారు.

మంత్రిపై చర్యలు తీసుకోవాలి

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బంజర్ల హక్కుల సాధన సమితి

తుగ్గలి: మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీల గురించి అనుచితవ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే వారిపై కేసు నమోదు చేయాలని బంజర్ల హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు భీమానాయక్ ఆధ్వర్యంలో తుగ్గలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఎస్‌ఐ కేశవ్‌యాదవ్‌కు మంత్రిపై కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల మనోభావాలు దెబ్బతీసేలా మంత్రి వ్యాఖ్యానించడం తగదన్నారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, స్వామినాయక్, అశోక్ కృష్ణ, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ఉత్తమ అధికారులకు సన్మానం

మద్దికెర: తహసీల్దార్ నరసింహులుకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడంతో సీపీఐ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నాగరాజుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల మాజీ కార్యదర్శి కోదండరాముడు, సీపీఐ నాయకులు రామాంజనేయులు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోకు సన్మానం: ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రాజుకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడంతో పంచాయతీ కార్యదర్శులు నాగభూషణం, సంజప్ప, రామాంజనేయులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి బొఖారియా, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుగ్గలిలో..

ఉప్పర్లపల్లె ఫీల్డ్‌అసిస్టెంట్ పెద్దరాజునాయక్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏపీవో మాధవశంకర్, ఉపాధి సిబ్బంది పెద్దరాజునాయక్‌కు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆరు సార్లు ఉత్తమ అవార్డు, రెండుసార్లు జాతీయ అవార్డులు అందుకున్నారని తెలిపారు.

'పారిశుధ్య పనులకు నిధుల మంజూరు'

పత్తికొండటౌన్: గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులకు, మంచినీటి సరఫరాకు 2016-2017 గాను 14వ ఆర్థిక సంఘం కింద జిల్లాకు రూ.105 కోట్లు మంజూరైనట్లు డీఎల్‌పీవో వీరభద్రప్ప తెలిపారు. బుధవారం పత్తికొండకు వచ్చిన పట్టణంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బాగా పనిచేసే గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. గ్రామపంచాయితీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తిచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవో కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'వేతన కమిటీ సిఫారసులు అమలు చేయాలి'

పత్తికొండటౌన్: తపాలాశాఖలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగులకు వేతన కమిటీ సిఫారసులు అమలు చేయాలని బుధవారం ఆ శాఖ ఉద్యోగులు పట్టణంలో నిరవధిక సమ్మెకు దిగారు. స్థానిక పోస్టాఫీస్ ఎదుట మెయిన్ గేట్‌కు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీడీఎస్ ఉద్యోగ సంఘం నాయకులు అంజినయ్య, ఎల్ఎల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం, తపాలాశాఖ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిరవధిక సమ్మెకు దిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీడీఎస్ ఉద్యోగులు వెంకటేశ్వర్లు, శివశంకర్, బేబీరాణి, రాజ్యలక్ష్మి, బషీర్, నరసింహులు, జయన్న పాల్గొన్నారు.


దేవనకొండలో పోస్టాఫీసు ఎదుట ఆందోళన

దేవనకొండలో..

పోస్టల్ శాఖలో పనిచేస్తున్న జీడీఎస్ సిబ్బంది దిని టార్గెట్ల పేరుతో వేధింపులకు గురి చేయడం తగదని ఆల్ ఇండియా జీడీఎస్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతం, రఘురాం అన్నారు. దేశవ్యాప్త, నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక పోస్టాఫీస్ ఎదుట సిబ్బంది కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పోస్టల్ సిబ్బంది కాశిం సాహెబ్, మాబుసాహెబ్, జయరాముడు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


పత్తికొండలో..

'పంటల వివరాలు నమోదు చేయాలి'

మద్దికెర: మండలంలో రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తహసీల్దార్ నరసింహులు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రైతులు ఏఏ పంటలు సాగు చేశారో పక్కాగా పొలాల్లోకి వెళ్లి అక్కడే జియోట్యాగింగ్ చేసి ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని ఎంతవరకు పూర్తి చేశారో దరఖాస్తులు పరిశీలించి నివేదికలు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో వీఆర్వోలు గోవిందప్ప, రామాంజనేయులు, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యడవలిలో దరఖాస్తులపై విచారణ

మద్దికెర: మండలంలోని యడవలి గ్రామంలో మీ ఇంటికి మీభూమి దరఖాస్తులపై ఆర్ఐ రామకృష్ణారావు విచారణ చేపట్టారు. బుధవారం గ్రామంలోని బస్టాండ్ వద్ద గ్రామ సభ ఏర్పాటు చేశారు. మీ ఇంటికి మీ భూమి దరఖాస్తులు చేసుకున్న రైతులను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై దరఖాస్తులన్నింటిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. చుక్కల భూములపై జిల్లా అధికారులు ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో రామలింగప్ప, సర్పంచ్ నెట్టికంఠమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి


బజారప్ప (ఫైల్)

పత్తికొండటౌన్: టీడీపీ సీనియర్ నాయకుడు ఎరుకలచెరువు బజారప్ప(83) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. క్రిష్ణగిరి మండలంలో కరణంగా పనిచేసిన ఆయన టీడీపీ ఆవిర్భావం తరువాత పార్టీలో చేరారు. బజారప్ప మృతి చెందిన వార్త తెలుసుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహచౌదరి, సీనియర్ నాయకులు అంజినయ్యగౌడ్, సర్పంచ్‌లు లోక్‌నాథ్, తిప్పన్న, వాకిటిసీను, చందోలి రంగప్ప, నాగేష్, ఈశ్వరప్పలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

'పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం'

దేవనకొండ: ఇంటి పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని తెర్నేకల్లు గ్రామ సర్పంచ్ రాజన్న, పంచాయతీ కార్యదర్శి రాముడు అన్నారు. పంచాయతీ కార్మికులతో బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రధాన రహదారుల్లో, పలు కాలనీల్లో నెలకొన్న అపరిశుభ్రతను, మురికి కాలువల్లో పూడికతీత పనులను చేయించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. మంచి పథకాల వద్ద క్లోరినేషన్ చేయించి అపరిశుభ్రతను తొలగించారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు.

'రైతులకు అందుబాటులో ఉండండి'

దేవనకొండ: విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండి వారి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ పుల్లయ్య ఆదేశించారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ-పాసు పుస్తకాల మంజూరు, ఆన్‌లైన్ అడంగల్ నమోదు తదితర పనులను త్వరితగతిన చేసి రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలన్నారు. చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రంగన్న, ఆర్ఐ హాజీ మాలంగ్‌బాబా, సీనియర్ అసిస్టెంట్ వీరేష్, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ కరువు బృందం రాక

దేవనకొండ: వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు సీపీఐ కరువు బృందం గురువారం మండలానికి రానున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి నర్సారావు బుధవారం విలేఖర్లకు తెలిపారు. సభ్యులు ఎమ్మెల్సీ డీజె చంద్రశేఖర్ రావు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం రానున్నట్లు వారు తెలిపారు.

శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలి

● విపక్ష, రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ పుల్లయ్యకు వినతి పత్రం

పత్తికొండటౌన్: నియోజకవర్గాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుదాసు, వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీరంగడు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రంగారెడ్డి, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఆనందాచారి డిమాండ్ చేశారు. బుధవారం విపక్ష, రైతు సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ పుల్లయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా అరకొర వర్షాలకు పంటలు సాగు చేసి వర్షాభావ పరిస్థితులతో ఆర్థికంగా రైతులు దివాలా తీసి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు, పంట వేయని రైతులకు రూ.10వేలు నష్ట పరిహారంతో పాటు రైతులకు ఉచితంగా అన్ని విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని కోరారు. పశుగ్రాసం, కరువు పెన్షన్ల కింద నెలకు రూ.6వేలతో పాటు ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని ఉచితంగా అందించి ఆదుకోవాలని కోరారు. హంద్రీ నీవా ద్వారా పంటకాలువలు పూర్తి చేయాలని, నియోజకవర్గంలో చెరువులన్నింటికి హంద్రీ నీవా జలాలను నింపాలని కోరారు. కరువు పరిస్థితులతో నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పెద్దవీరన్న, తిమ్మయ్య, వెంకటేశ్వర్లు, కారన్న, కారుమంచి, బజారప్ప, యువస్పందన యూత్ సభ్యులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మంత్రిపై చర్యలు తీసుకోవాలి

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బంజార్ల హక్కుల సాధన సమితి

తుగ్గలి: మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్టీ, ఎస్సీల గురించి అనుచితవ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే వారిపై కేసు నమోదు చేయాలని బంజార్ల హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు భీమానాయక్ ఆధ్వర్యంలో తుగ్గలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఎస్ఐ కేశవ్‌యాదవ్‌కు మంత్రిపై కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎస్టీ, ఎస్సీల మనోభావాలు దెబ్బతీసేలా మంత్రి వ్యాఖ్యానించడం తగదన్నారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, స్వామినాయక్, అశోక్ కృష్ణ, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ఉత్తమ అధికారులకు సన్మానం

మద్దికెర: తహసీల్దార్ నరసింహులుకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడంతో సీపీఐ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నాగరాజుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల మాజీ కార్యదర్శి కోదండరాముడు, సీపీఐ నాయకులు రామాంజనేయులు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోకు సన్మానం:

ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రాజుకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడంతో పంచాయతీ కార్యదర్శులు నాగభూషణం, సంజప్ప, రామాంజనేయులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి బొఖారియా, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుగ్గలిలో..

ఉప్పర్లపల్లె ఫీల్డ్‌అసిస్టెంట్ పెద్దరాజునాయక్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏపీవో మాధవశంకర్, ఉపాధి సిబ్బంది పెద్దరాజునాయక్‌కు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆరు సార్లు ఉత్తమ అవార్డు, రెండుసార్లు జాతీయ అవార్డులు అందుకున్నారని తెలిపారు.

టీడీపీ నాయకుడి మృతి


బజారప్ప (ఫైల్)

పత్తికొండటౌన్: టీడీపీ సీనియర్ నాయకుడు ఎరుకలచెరువు బజారప్ప(83) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. క్రిష్ణగిరి మండలంలో కరణంగా పనిచేసిన ఆయన టీడీపీ ఆవిర్భావం తరువాత పార్టీలో చేరారు. బజారప్ప మృతి చెందిన వార్త తెలుసుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహాచౌదరి, సీనియర్ నాయకులు అంజినయ్యగౌడ్, సర్పంచ్‌లు లోక్‌నాథ్, తిప్పన్న, వాకిటిశీను, చందోలి రంగప్ప, నాగేష్, ఈశ్వరప్పలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

'పంటల వివరాలు నమోదు చేయాలి'

మద్దికెర: మండలంలో రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తహసీల్దార్ నరసింహులు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రైతులు ఏఏ పంటలు సాగు చేశారో పక్కాగా పొలాల్లోకి వెళ్లి అక్కడే జియోట్యాగింగ్ చేసి ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని ఎంతవరకు పూర్తి చేశారో దరఖాస్తులు పరిశీలించి నివేదికలు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో వీఆర్వోలు గోవిందప్ప, రామాంజనేయులు, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యడవలిలో దరఖాస్తులపై విచారణ

మద్దికెర: మండలంలోని యడవలి గ్రామంలో మీ ఇంటికి మీభూమి దరఖాస్తులపై ఆర్ఐ రామకృష్ణారావు విచారణ చేపట్టారు. బుధవారం గ్రామంలోని బస్టాండ్ వద్ద గ్రామ సభ ఏర్పాటు చేశారు. మీ ఇంటికి మీ భూమి దరఖాస్తులు చేసుకున్న రైతులను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై దరఖాస్తులన్నింటిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. చుక్కల భూములపై జిల్లా అధికారులు ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామలింగప్ప, సర్పంచ్ నెట్టికంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం'

దేవనకొండ: ఇంటి పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని తెర్నేకల్లు గ్రామ సర్పంచ్ రాజన్న, పంచాయతీ కార్యదర్శి రాముడు అన్నారు. పంచాయతీ కార్మికులతో బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రధాన రహదారుల్లో, పలు కాలనీల్లో నెలకొన్న అపరిశుభ్రతను, మురికి కాలువల్లో పూడికతీత పనులను చేయించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. మంచి పథకాల వద్ద క్లోరినేషన్ చేయించి అపరిశుభ్రతను తొలగించారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ.. హోమం


హోమం నిర్వహిస్తున్న గ్రామస్థులు

పత్తికొండ: చక్రాళ్ళ మజరా గ్రామమైన మద్రిమాన్‌తండాలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ మహరాజ్, మారెమ్మవ్వ దేవాలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠించారు. అలాగే హోమం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు రంగానాయక్, నారాయణనాయక్, లోక్యానాయక్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఆలయాలను నిర్మించామన్నారు.

'పారిశుధ్య పనులకు నిధుల మంజూరు'

పత్తికొండటౌన్: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులకు, మంచినీటి సరఫరాకు 2016-2017 గాను 14వ ఆర్థిక సంఘం కింద జిల్లాకు రూ.105 కోట్లు మంజూరైనట్లు డీఎల్‌పీవో వీరభద్రప్ప తెలిపారు. బుధవారం పత్తికొండకు వచ్చిన పట్టణంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బాగా పనిచేసే గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. గ్రామపంచాయితీ, ఎన్ఆర్ఈజీఎస్ కింద సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తిచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవో కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'వేతన కమిటీ సిఫారసులు అమలు చేయాలి'

పత్తికొండటౌన్: తపాలాశాఖలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగులకు వేతన కమిటీ సిఫారసులు అమలు చేయాలని బుధవారం ఆ శాఖ ఉద్యోగులు పట్టణంలో నిరవధిక సమ్మెకు దిగారు. స్థానిక పోస్టాఫీస్ ఎదుట మెయిన్ గేట్‌కు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీడీఎస్ ఉద్యోగ సంఘం నాయకులు అంజినయ్య, ఎల్ఎల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం, తపాలాశాఖ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిరవధిక సమ్మెకు దిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీడీఎస్ ఉద్యోగులు వెంకటేశ్వర్లు, శివశంకర్, బేబీరాణి, రాజ్యలక్ష్మి, బషీర్, నరసింహులు, జయన్న పాల్గొన్నారు.


దేవనకొండలో పోస్టాఫీసు ఎదుట ఆందోళన

దేవనకొండలో..

పోస్టల్ శాఖలో పనిచేస్తున్న జీడీఎస్ సిబ్బందిని టార్గెట్ల పేరుతో వేధింపులకు గురిచేయడం తగదని ఆల్ ఇండియా జీడీఎస్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతం, రఘురాం అన్నారు. దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక పోస్టాఫీస్ ఎదుట సిబ్బంది కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పోస్టల్ సిబ్బంది కాశీం సాహెబ్, మాబుసాహెబ్, జయరాముడు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


పత్తికొండలో..

'రైతులకు అందుబాటులో ఉండండి'

దేవనకొండ: విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండి వారి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ పుల్లయ్య ఆదేశించారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ-పాసు పుస్తకాల మంజూరు, ఆన్‌లైన్ అడంగల్ నమోదు తదితర పనులను త్వరితగతిన చేసి రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలన్నారు. చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రంగన్న, ఆర్ఐ హాజీ మాలంగ్‌బాబా, సీనియర్ అసిస్టెంట్ వీరేష్, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

'దళిత కాలనీలో రోడ్డు వేయండి'

ఎమ్మిగనూరు: పట్టణంలోని దళిత కాలనీలో ప్రధాన రహదారికి రోడ్డు వేసి ఇబ్బందులను తొలగించాలని ఆ కాలనీ వాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాంతంలో రహదారిని సగంమేర వేసి వదిలేశారని దీంతో అసంపూర్తి రహదారితో ఇబ్బందులు పడుతున్నామన్నారు. రోడ్డు వేయాల్సిన ప్రాంతంలోనే కొందరు గుడిసెలు వేసుకోవడంతో రోడ్డు నిలిచిపోయిందన్నారు. రాకపోకలు సాగించాలంటేఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు స్పందించిన కమిషనర్ తానే నేరుగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

వెదురు బొంగులే స్తంభాలు

- ప్రమాదకరంగా వ్యవసాయ కనెక్షన్లు
- స్తంభాలు ఏర్పాటు చేయని అధికారులు
- రైతులకు పొంచి ఉన్న ప్రమాదం

వ్యవసాయ కనెక్షన్ కోసం రైతులు డబ్బులు చెల్లించినా, విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్లు ఏర్పాటు చేయటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో వెదురు బొంగులపై తీగలను అమర్చి రైతులు బోర్లకు కనెక్షన్ ఇచ్చుకుంటున్నారు. ప్రమాదం సంభవిస్తే రైతులకు ప్రాణాపాయం తప్పదు.



కంపాడు సమీపంలో వెదురు బొంగు నుంచి చెట్టు మీదుగా విద్యుత్ తీగను లాగిన దృశ్యం

ఎమ్మిగనూరు: పంట పొలాలలకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ తీగలకు స్తంభాలు ఏర్పాటు చేయకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదమని తెలిసినా బొంగులను ఏర్పాటు చేసుకుని తీగలను వాటికి తగిలిస్తున్నారు. విద్యుత్ తీగలు ఏమాత్రం కిందపడ్డా రైతులకు ప్రాణాపాయం పొంచి ఉంది. ప్రమాదమని తెలిసిన తప్పని పరిస్థితులలోనే ఇలా చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

పొలాల్లో సాగునీటి కోసం తవ్వుకున్న బోర్లకు ఏర్పాటు చేసుకున్న మోటార్లకు విద్యుత్ సరఫరా చేసుకునేందుకు అధికారులు అనుమతులు ఇస్తున్నారు. అయితే ఆ మేరకు రైతులకు అవసరమైన మేర విద్యుత్ స్తంభాలు, సర్వీస్ తీగలను అందించడంలో విఫలమవుతున్నారు. దీంతో రైతులు తప్పని పరిస్థితుల్లో ఎక్కడో సుదూర ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్‌ను తమ పొలంలో ఉన్న మోటారుకు అమర్చుకునేం దుకు వెదురు బొంగులు, కర్రలను ఉపయోగించు కుంటున్నారు.

ఇవీ నిబంధనలు

విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలోనే అధికారులు నిబంధనల ప్రకారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, తీగలను అమర్చాలి మోటారుకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసినప్పుడే ఎస్టిమేషన్ ప్రకారం అవసర మైనన్ని స్తంభాలు, సర్వీస్ వైర్ రైతులకు అందజే యాలి. అయితే ఆ ప్రకారంగా అందజేయక పోవ డంతో రైతులు వెదురు బొంగులను ఉపయోగిస్తు న్నారు. వర్షాలు, గాలులు వీస్తే వెదురు బొంగులు, కర్రలు కిందపడిపోవడం, విద్యుత్ సరఫరా ఉండ టంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయం అధికారులకు తెలిసి నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గ్రామాల పరిధిలో ఎక్కడ చూసిన వెదురు బొంగుల పైనా విద్యుత్ సర్వీస్ వైర్లు దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా స్పందించి రైతులకు అవసర మైనన్ని విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్లు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభాలను అందించాలి



రైతులకు అవసరమైనన్ని విద్యుత్ స్తంభాలు అందజేస్తే రైతులు కట్టెలు, బొంగుల పైన సర్వీస్ వైరు లాగేది మానుకుంటారు. ఇది ప్రమాదమే అయినా తప్పని పరిస్థితుల్లో చేయాల్సివస్తోంది.

- సుకూరు, రైతు

'అనుమతి లేకుండా బోర్లు వేస్తే చర్యలు'


తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఎమ్మిగనూరు రూరల్: మండలంలో రైతులు అనుమతి లేకుండా బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం విలేఖర్లతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో ఆయా గ్రామాల్లోని రైతులు ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. బోర్లను వేసి నీరు పడకపోతే వాటిని పూడ్చకుండా అలాగే వదిలేస్తునారని తెలిపారు. దీంతో చిన్నారులు అందులో పడే ప్రమాదముందని అన్నారు. బోర్లు వేసేందుకు రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు.

'కర్నూలుకు జీడీపీ నీరు విడుదల'


జీడీపీ ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేసిన దృశ్యం

గోనెగండ : గాజులదిన్నె ప్రాజెక్టు (జీడీపీ) నుంచి తాగునీటి అవసరాల కోసం కర్నూలుకు రోజుకు 50క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రెండు రోజులుగా రోజుకు 50క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జీడీపీలో 0.084 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇరవై రోజుల క్రితం తుంగ భద్ర దిగువ కాలువ నీటిని గోనెగండ్ల ఎస్కేప్ ఛానల్ ద్వారా రోజుకు 97క్యూసెక్కుల ప్రకారం పది రోజులు జీడీపీలో నిల్వ చేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో రెండు రోజులుగా అడపా దడపా కురుస్తున్న వర్షాలతో వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 0.084టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ నీటిని పది రోజులు కర్నూలు నగరానికి మళ్లించనున్నట్లు అధికారులు తెలిపారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



నవగ్రహ విగ్రహాలు.. విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

నందవరం: మండలంలోని మిట్టసోమాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. బుధవారం నవగ్రహా విగ్రహాలను ప్రత్యేక పూజ కార్యక్రమం చేసి ప్రతిష్ఠిచారు. అలాగే వరుణ దేవుడి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు చంద్రశేఖర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా గరుసు తరలింపు


ట్రాక్టర్‌లో తరలిస్తున్న గరుసు

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని సిరాలదొడ్డి గ్రామ చెరువు సమీపం నుంచి అక్రమార్కులు గరుసును తరలిస్తున్నారు. రోజుకు మూడు ట్రాక్టర్లలో దాదాపు 10 నుంచి 15వ ట్రిప్పుల వరకు తరలిస్తున్నారు. గ్రామంలోట్రాక్టర్లను అతివేగంతో నడపడంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఈ విషయంపై అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపిస్తున్నారు. అసలే రహదారి సరిగా లేక ఇబ్బందులు పడుతుంటే ఈ ట్రాక్టర్లు దాన్ని కూడా పాడు చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా గరుసును తరలిస్తున్న ట్రాక్టర్ల యాజమానులపై చర్యలు తీసుకోవాలి గ్రామస్థులు కోరుతున్నారు.

గాజులదిన్నెలో పశు వైద్య శిబిరం


పశువైద్య శిబిరంలో అధికారులు

గోనెగండ్ల: మండలంలోని గాజులదిన్నె గ్రామంలో బుధవారం మహాత్మాగాంధీ అనిమల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పశు సంవర్ధన శాఖ సహాకారంతో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 22 ఎద్దులకు, 11 ఆవులకు, 5గేదెలకు, 50గొర్రెలు, మేకలకు చికిత్సలు నిర్వహించారు. 3ఆవులు, 10గేదెలకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మూగజీవాలకు వ్యాధులు సోకుతున్నాయని, యజమా నులు జాగ్రత్త వహించాలని సూచించారు. ట్రస్టు ఛైర్మన్ సురేష్‌బాబు, పశువైద్య అధికారులు శ్రీకాంత్‌రెడ్డి, అనీల, సర్పంచ్ సంజన్న, పెద్ద పాల్గొన్నారు.

ఖాతా ఒకరిది.. కొనుగోళ్లు మరొకరివి..

- రూ.21వేల నగదు కొనుగోలు చేసిన మాయగాళ్లు..
- బాధితుడు ఎమ్మిగనూరుకు చెందిన మల్లేష్


స్టేట్‌మెంట్‌తో బాధితుడు మల్లేష్

ఎమ్మిగనూరు: పట్టణానికి చెందిన ఓ ఖాతాదారుని అకౌంట్‌లో నుంచి అతనికి తెలియకుండా నగదు కొల్లగొట్టగొట్టిన ఆన్‌లైన్ మోసం బుధవారం చోటు చేసుకొంది. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు.. పట్టణంలోని ఎస్ఎంటీ కాలనీకి చెందిన మల్లేష్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. ఆయనకు స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో 11164889852 నెంబర్ ఖాతా ఉంది. ఆ ఖాతాలో ఈనెల 14వ తేదీ వరకు రూ. 21,077.17 నగదు ఉంది. అయితే తన ఖాతా నుంచి ఈ నెల 14న రూ. 2వేలు డ్రా చేసుకునేందుకు ఏటీఎంకు వెళ్లాడు. అదే సమయంలో ఇరువురు యువకులు తన వెంట ఏటీఎంలోకి వచ్చారు. అయితే డబ్బు రాకపోవడంతో మల్లేష్ బయటికి వచ్చాడు. తిరిగి 16వ తేది బుధవారం బ్యాంకుకు వెళ్లి తన ఖాతా నుంచి మరొకరి ఖాతాలోకి నగదును బదిలీ చేసేందుకు వెళ్లాడు. బ్యాంకు సిబ్బంది తన ఖాతాలో నగదు లేదని చెప్పడంతో అవాక్కు అయ్యాడు. ఈ రెండు రోజుల్లో తాను ఎటు వంటి లావాదేవీలు జరపలేదని నగదు ఎక్కడిపోతుందని బ్యాంకు అధికారులను ప్రశ్నించి మినీ స్టేట్ మెంట్ ఇవ్వాలని కోరారు. సిబ్బంది స్టేట్‌మెంట్ తీసి ఇవ్వటంతో విషయం వెలుగులోకి వచ్చింది. బెంగుళూరు సిటీలో గుర్తు తెలియని వ్యక్తులు తన ఖాతా నుంచి ఆన్‌లైన్ ద్వారా 14సార్లు షాపింగ్ చేసి వివిధ రకాల వస్తువులను కొనుగోళ్లు చేసినట్లు బయటపడింది. ఖాతాలో ఉన్న రూ. 21, 077.17లలో దాదాపు రూ. 21.075లను ఆన్‌లైన్ కొనుగోలుకు ఉపయోగించినట్లు తెలిసింది. దీంతో చేసేదేమి లేక బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేసి తన అకౌంట్‌ను నిలిపి వేయించాడు. మోసపోయిన ఈ విషయంపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బాలయ్యను కలిసిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు


బాలయ్యతో విక్రమ్‌గౌడ్

ఎమ్మిగనూరు: నంద్యాల ఉప ఎన్నికల ప్రచార నిమిత్తం నంద్యాలకు వచ్చిన ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను బుధవారం టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్ ఎన్టీఆర్, ఎన్‌బీకె ఫ్యాన్స్ సభ్యులు కలిశారు. అనంతరం బాలయ్యతో పాటు ప్రచారంలో పాల్గొన్నారు.

'దళిత కాలనీలో రోడ్డు వేయండి'

ఎమ్మిగనూరు: పట్టణంలోని దళిత కాలనీలో ప్రధాన రహదారికి రోడ్డు వేసి ఇబ్బందులను తొలగించాలని ఆ కాలనీ వాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాంతంలో రహదారిని సగంమేర వేసి వదిలేశారని దీంతో అసంపూర్తి రహదారితో ఇబ్బందులు పడుతున్నామన్నారు. రోడ్డు వేయాల్సిన ప్రాంతంలోనే కొందరు గుడిసెలు వేసుకోవడంతో రోడ్డు నిలిచిపోయిందన్నారు. రాకపోకలు సాగించాలంటేఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు స్పందించిన కమిషనర్ తానే నేరుగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

వెదురు బొంగులే స్తంభాలు

- ప్రమాదకరంగా వ్యవసాయ కనెక్షన్లు
- స్తంభాలు ఏర్పాటు చేయని అధికారులు
- రైతులకు పొంచి ఉన్న ప్రమాదం

వ్యవసాయ కనెక్షన్ కోసం రైతులు డబ్బులు చెల్లించినా, విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్లు ఏర్పాటు చేయటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో వెదురు బొంగులపై తీగలను అమర్చి రైతులు బోర్లకు కనెక్షన్ ఇచ్చుకుంటున్నారు. ప్రమాదం సంభవిస్తే రైతులకు ప్రాణాపాయం తప్పదు.



కంపాడు సమీపంలో వెదురు బొంగు నుంచి చెట్టు మీదుగా విద్యుత్ తీగను లాగిన దృశ్యం

ఎమ్మిగనూరు: పంట పొలాలలకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ తీగలకు స్తంభాలు ఏర్పాటు చేయకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదమని తెలిసినా బొంగులను ఏర్పాటు చేసుకుని తీగలను వాటికి తగిలిస్తున్నారు. విద్యుత్ తీగలు ఏమాత్రం కిందపడ్డా రైతులకు ప్రాణాపాయం పొంచి ఉంది. ప్రమాదమని తెలిసిన తప్పని పరిస్థితులలోనే ఇలా చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

పొలాల్లో సాగునీటి కోసం తవ్వుకున్న బోర్లకు ఏర్పాటు చేసుకున్న మోటార్లకు విద్యుత్ సరఫరా చేసుకునేందుకు అధికారులు అనుమతులు ఇస్తున్నారు. అయితే ఆ మేరకు రైతులకు అవసరమైన మేర విద్యుత్ స్తంభాలు, సర్వీస్ తీగలను అందించడంలో విఫలమవుతున్నారు. దీంతో రైతులు తప్పని పరిస్థితుల్లో ఎక్కడో సుదూర ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్‌ను తమ పొలంలో ఉన్న మోటారుకు అమర్చుకునేం దుకు వెదురు బొంగులు, కర్రలను ఉపయోగించు కుంటున్నారు.

ఇవీ నిబంధనలు

విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలోనే అధికారులు నిబంధనల ప్రకారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, తీగలను అమర్చాలి మోటారుకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసినప్పుడే ఎస్టిమేషన్ ప్రకారం అవసర మైనన్ని స్తంభాలు, సర్వీస్ వైర్ రైతులకు అందజే యాలి. అయితే ఆ ప్రకారంగా అందజేయకపోవ డంతో రైతులు వెదురు బొంగులను ఉపయోగిస్తు న్నారు. వర్షాలు, గాలులు వీస్తే వెదురు బొంగులు, కర్రలు కిందపడిపోవడం, విద్యుత్ సరఫరా ఉండ టంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయం అధికారులకు తెలిసి నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గ్రామాల పరిధిలో ఎక్కడ చూసిన వెదురు బొంగుల పైనా విద్యుత్ సర్వీస్ వైర్లు దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా స్పందించి రైతులకు అవసర మైనన్ని విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్లు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభాలను అందించాలి



రైతులకు అవసరమైనన్ని విద్యుత్ స్తంభాలు అందజేస్తే రైతులు కట్టెలు, బొంగుల పైన సర్వీస్ వైరు లాగేది మానుకుంటారు. ఇది ప్రమాదమే అయినా తప్పని పరిస్థితుల్లో చేయాల్సివస్తోంది.

- సుకూరు, రైతు

'అనుమతి లేకుండా బోర్లు వేస్తే చర్యలు'


తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఎమ్మిగనూరు రూరల్: మండలంలో రైతులు అనుమతి లేకుండా బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం విలేఖర్లతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో ఆయా గ్రామాల్లోని రైతులు ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. బోర్లను వేసి నీరు పడకపోతే వాటిని పూడ్చకుండా అలాగే వదిలేస్తున్నారని తెలిపారు. దీంతో చిన్నారులు అందులో పడే ప్రమాదముందని అన్నారు. బోర్లు వేసేందుకు రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు.

'కర్నూలుకు జీడీపీ నీరు విడుదల'


జీడీపీ ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేసిన దృశ్యం

గోనెగండ : గాజులదిన్నె ప్రాజెక్టు (జీడీపీ) నుంచి తాగునీటి అవసరాల కోసం కర్నూలుకు రోజుకు 50క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రెండు రోజులుగా రోజుకు 50క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జీడీపీలో 0.084 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇరవై రోజుల క్రితం తుంగభద్ర దిగువ కాలువ నీటిని గోనెగండ్ల ఎస్కేప్ ఛానల్ ద్వారా రోజుకు 97క్యూసెక్కుల ప్రకారం పది రోజులు జీడీపీలో నిల్వ చేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో రెండు రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 0.084టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ నీటిని పది రోజులు కర్నూలు నగరానికి మళ్లించనున్నట్లు అధికారులు తెలిపారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



నవగ్రహ విగ్రహాలు.. విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

నందవరం: మండలంలోని మిట్టసోమాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. బుధవారం నవగ్రహ విగ్రహాలను ప్రత్యేక పూజ కార్యక్రమం చేసి ప్రతిష్ఠిచారు. అలాగే వరుణ దేవుడి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు చంద్రశేఖర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా గరుసు తరలింపు


ట్రాక్టర్‌లో తరలిస్తున్న గరుసు

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని సిరాలదొడ్డి గ్రామ చెరువు సమీపం నుంచి అక్రమార్కులు గరుసును తరలిస్తున్నారు. రోజుకు మూడు ట్రాక్టర్లలో దాదాపు 10 నుంచి 15వ ట్రిప్పుల వరకు తరలిస్తున్నారు. గ్రామంలో ట్రాక్టర్లను అతివేగంతో నడపడంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఈ విషయంపై అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపిస్తున్నారు. అసలే రహదారి సరిగా లేక ఇబ్బందులు పడుతుంటే ఈ ట్రాక్టర్లు దాన్ని కూడా పాడు చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా గరుసును తరలిస్తున్న ట్రాక్టర్ల యాజమానులపై చర్యలు తీసుకోవాలి గ్రామస్థులు కోరుతున్నారు.

గాజులదిన్నెలో పశు వైద్య శిబిరం


పశువైద్య శిబిరంలో అధికారులు

గోనెగండ్ల: మండలంలోని గాజులదిన్నె గ్రామంలో బుధవారం మహాత్మాగాంధీ అనిమల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పశు సంవర్దన శాఖ సహాకారంతో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 22 ఎద్దులకు, 11 ఆవులకు, 5గేదెలకు, 50గొర్రెలు, మేకలకు చికిత్సలు నిర్వహించారు. 3ఆవులు, 10గేదెలకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మూగజీవాలకు వ్యాధులు సోకుతున్నాయని, యజమానులు జాగ్రత్త వహించాలని సూచించారు. ట్రస్టు చైర్మన్ సురేష్‌బాబు, పశువైద్య అధికారులు శ్రీకాంత్‌రెడ్డి, అనీల, సర్పంచ్ సంజన్న, పెద్ద పాల్గొన్నారు.

ఖాతా ఒకరిది.. కొనుగోళ్లు మరొకరివి..

- రూ.21వేల నగదు కొనుగోలు చేసిన మాయగాళ్లు..
- బాధితుడు ఎమ్మిగనూరుకు చెందిన మల్లేష్


స్టేట్‌మెంట్‌తో బాధితుడు మల్లేష్

ఎమ్మిగనూరు: పట్టణానికి చెందిన ఓ ఖాతాదారుని అకౌంట్‌లో నుంచి అతనికి తెలియకుండా నగదు కొల్లగొట్టగొట్టిన ఆన్‌లైన్ మోసం బుధవారం చోటు చేసుకొంది. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు.. పట్టణంలోని ఎస్ఎంటీ కాలనీకి చెందిన మల్లేష్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. ఆయనకు స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో 11164889852 నెంబర్ ఖాతా ఉంది. ఆ ఖాతాలో ఈనెల 14వ తేదీ వరకు రూ. 21,077.17 నగదు ఉంది. అయితే తన ఖాతా నుంచి ఈ నెల 14న రూ. 2వేలు డ్రా చేసుకునేందుకు ఏటీఎంకు వెళ్లాడు. అదే సమయంలో ఇరువురు యువకులు తన వెంట ఏటీఎంలోకి వచ్చారు. అయితే డబ్బు రాకపోవడంతో మల్లేష్ బయటికి వచ్చాడు. తిరిగి 16వ తేది బుధవారం బ్యాంకుకు వెళ్లి తన ఖాతా నుంచి మరొకరి ఖాతాలోకి నగదును బదిలీ చేసేందుకు వెళ్లాడు. బ్యాంకు సిబ్బంది తన ఖాతాలో నగదు లేదని చెప్పడంతో అవాక్కు అయ్యాడు. ఈ రెండు రోజుల్లో తాను ఎటువంటి లావాదేవీలు జరపలేదని నగదు ఎక్కడిపోతుందని బ్యాంకు అధికారులను ప్రశ్నించి మినీ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. సిబ్బంది స్టేట్‌మెంట్ తీసి ఇవ్వటంతో విషయం వెలుగులోకి వచ్చింది. బెంగుళూరు సిటీలో గుర్తు తెలియని వ్యక్తులు తన ఖాతా నుంచి ఆన్‌లైన్ ద్వారా 14సార్లు షాపింగ్ చేసి వివిధ రకాల వస్తువులను కొనుగోళ్లు చేసినట్లు బయటపడింది. ఖాతాలో ఉన్న రూ. 21, 077.17లలో దాదాపు రూ. 21.075లను ఆన్‌లైన్ కొనుగోలుకు ఉపయోగించినట్లు తెలిసింది. దీంతో చేసేదేమి లేక బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేసి తన అకౌంట్‌ను నిలిపి వేయించాడు. మోసపోయిన ఈ విషయంపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బాలయ్యను కలిసిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు


బాలయ్యతో విక్రమ్‌గౌడ్

ఎమ్మిగనూరు: నంద్యాల ఉప ఎన్నికల ప్రచార నిమిత్తం నంద్యాలకు వచ్చిన ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను బుధవారం టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్ ఎన్టీఆర్, ఎన్‌బీకె ఫ్యాన్స్ సభ్యులు కలిశారు. అనంతరం బాలయ్యతో పాటు ప్రచారంలో పాల్గొన్నారు.